Postel No. MBN/08/2016-2018




పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు,పక్షవాతములతోపాటు అన్ని రకాల రోగాలకు వనమూలికలతో వైద్యమేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరామాలయము
నారాయణపేట రోడు,ఊట్కూర్‌మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895



# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar సంపుటి :25 సంచిక :67 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు శుక్రవారం 17 జూలై 2026 పేజీలు :12 వెల రూ5 /-





## పోలవరం బనకచర్ల ప్రాజెక్టు...
# సుప్రీం నోటీసులు జారీ

**న్యూఢిల్లీ, జూలై 16:**పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుల విషయంలో తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ వివాదంలో ప్రతివాదులుగా ఉన్న ఆంధ్రప్రదేశ్, కర్ణాటక సహా పలు రాష్ట్ర ప్రభుత్వాలకు అత్యున్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ప్రతివాదులందరూ 28 రోజుల్లోగా కోర్టు రిజిస్ట్రార్ ముందు హాజరుకావాలని సుప్రీంకోర్టు ఆదేశించిందిఈ కేసులో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలతో సహా మొత్తం 13 మందిని ప్రతివాదులుగా చేర్చారు. గోదావరి నదిపై నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు, దానికి అనుసంధానంగా ప్రతిపాదించిన బనకచర్ల (నల్లమలసాగర్) లింక్ ప్రాజెక్టుల వల్ల తమ రాష్ట్రానికి కేటాయించిన నీటి వాటాపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలంగాణ ప్రభుత్వం తన పిటిషన్‌లో ఆందోళన వ్యక్తం చేసింది.అయితే, తెలంగాణ వాదనలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తోసిపుచ్చింది. కేవలం - మిగతా3లో

## గోల్కొండలో ఘనంగా
# ఆషాఢ బోనాలు..

**ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు**

**అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ**

**ఉత్సవాల్లో పాల్గొన్న పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు**

**భక్తిశ్రద్ధలతో తరలివచ్చిన వేలాదిమంది భక్తులు**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ బోనాల జాతర హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలో గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ లంగర్ హౌస్ చౌరస్తా వద్ద శ్రీ జగదాంబ మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ఉత్సవాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ వేడుకతో రాష్ట్రవ్యాప్తంగా నెలరోజుల పాటు జరిగే బోనాల పండుగకు అంకురార్పణ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, ఎమ్మెల్యే దానం నాగేందర్, నాయకులు మధు యాష్కీ గౌడ్, మెట్టు సాయి కుమార్, నూతి శ్రీకాంత్ గౌడ్, కల్వ సుజాతతో పాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, - మిగతా3లో



## ఆగస్టు 15లోగా విద్యార్థులకు
# ఎడ్యుకేషన్ కిట్లు



**సీఎం రేవంత్**

**హైదరాబాద్:**తెలంగాణ రాష్ట్రంలోని 27.50 లక్షల మంది విద్యార్థులకు ఆగస్టు 15లోగా తొమ్మిది రకాల వస్తువులతో కూడిన ఎడ్యుకేషన్ కిట్లను అందజేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. వనపర్తి జిల్లా కొత్తకోటలో జడ్పీ గర్ల్స్ హైస్కూల్ కొత్త భవనాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. విదేశాల్లో విద్యా ప్రమాణాలను అధ్యయనం చేసేందుకు 50 మంది టీచర్లను విదేశాలకు పంపామని, ఈసారి మరో 150 మందిని సింగపూర్, సౌత్ కొరియా, ఫిన్లాండ్ దేశాలకు పంపుతున్నట్టు చెప్పారు.

# పాలాభిషేకాలు, భజనలు ఇక బంద్

**టీపీసీసీ సర్క్యులర్**

**హైదరాబాద్ం జూలై 16:**తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో భజన సంస్కృతికి, ఆడంబరాలకు అడ్డుకట్ట వేసేలా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఒక చారిత్రాత్మక , సంచలన నిర్ణయం తీసుకుంది. పార్టీ కార్యక్రమాల్లో నేతలకు పాలాభిషేకాలు చేయడం, జేసీబీలు, బుల్డోజర్ల వంటి భారీ యంత్రాలను ఉపయోగించి భారీ గజమాలలు వేయడాన్ని పూర్తిగా నిషేధిస్తూ ఒక అధికారిక సర్క్యులర్ జారీ చేసింది. ఈ కొత్త నిబంధనలు తక్షణమే అమలులోకి వస్తాయని, ప్రతి ఒక్కరూ దీనిని ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేసింది.టీపీసీసీ ఉపాధ్యక్షుడు సంతకంతో విడుదలైన ఈ సర్క్యులర్ లేఖ ప్రకారం.. తెలంగాణ ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు ఈ కీలక నిర్ణయం




తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, నైతిక విలువల ప్రకారం ఆహార పదార్థాలను వృథా చేయడం సరైన పద్ధతి కాదని, అందుకే పార్టీ నిర్వహించే ఏ చిన్న లేదా పెద్ద కార్యక్రమాల్లోనైనా, ఏ వేదికపైనైనా సరే పాలతో అభిషేకాలు , నీటితో అభిషేకాలు చేయడాన్ని ఖచ్చితంగా నిలిపివేయాలని ఆదేశించారు.సమాజంలో ఎంతో మంది పోషకాహార లోపం ఎదుర్కొంటున్న తరుణంలో, ఇలా పాలను వృథా చేయడం భావ్యం కాదని టీపీసీసీ ఈ లేఖలో తీవ్రంగా ఆక్షేపించింది. పాలాభిషేకాలు వంటి వృథా పనులకు బదులుగా, పేదలకు, అవసరమున్న వారికి ఆహార పదార్థాలను పంపిణీ చేసే సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టాలని పార్టీ కార్యకర్తలకు, - మిగతా3లో

## మళ్లీ కరోనా
# కలకలం..

**పది రోజుల్లోనే 32 మందికి కరోనా పాజిటివ్**



**న్యూఢిల్లీ, జూలై 16:**దేశంలో కరోనా వైరస్ మహమ్మారి మళ్లీ మెల్లమెల్లగా తన ఉనికిని చాటుకుంటూ ప్రజల్లో గుబులు రేపుతోంది. గత కొన్ని రోజులుగా తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగున ఉన్న కర్ణాటకలోనూ కోవిడ్ కేసులు క్రమంగా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా కన్నడనాట ఈ నెల మొదటి పది రోజుల్లోనే ఊహించని విధంగా 32 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ కావడం వైరస్ విస్తరణ తీవ్రతను సూచిస్తోంది. జూన్ 14న కూడా అక్కడ కేసులు నమోదైనట్లు రికార్డులు చెబుతున్నాయి. దీంతో అటు ప్రభుత్వాలు, ఇటు ఆరోగ్యశాఖ అధికారులు వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు తగిన చర్యలపై దృష్టి సారించారు.కర్ణాటక ఆరోగ్యశాఖ వెల్లడించిన అధికారిక గణాంకాల ప్రకారం.. ఈ నెల 10వ తేదీ వరకు 193 మంది అనుమానిత రోగులకు కోవిడ్ పరీక్షలు నిర్వహించగా, వారిలో 32 మందికి పాజిటివ్ అని తేలింది. అయితే ఈ వేరియంట్ అంత తీవ్రమైనది కాదని కర్ణాటక ఆరోగ్యశాఖ కమిషనర్ స్పష్టం చేయడం కొంత ఉపశమనం కలిగించే అంశం. సాధారణంగా ఆస్పత్రుల్లో ఇతర ఆపరేషన్లకు ముందు రోగులకు ముందస్తు జాగ్రత్తగా కోవిడ్ పరీక్షలు చేస్తుండగా ఈ 32 కేసులు వెలుగుచూశాయని, బాధితుల్లో పెద్దగా కోవిడ్ లక్షణాలేమీ లేవని ఆయన వివరించారు. ప్రస్తుతానికి పరిస్థితి అదుపులోనే ఉందని, ఆరోగ్యశాఖ ప్రతిరోజూ దీనిపై సమీక్ష నిర్వహిస్తోందని తెలిపారు.మరోవైపు - మిగతా3లో

## ఆగస్టు నుంచి అంగన్‌వాడీల్లో
# బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ అమలు

**మంత్రి సీతక్క**



**హైదరాబాద్:**వచ్చే నెల నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని అంగన్‌వాడీల్లో బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌ను అమలు చేయాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల్లో ఈ పథకాన్ని పైలట్ ప్రాజెక్టుగా చేపట్టగా మంచి ఫలితాలను ఇచ్చిందని తెలిపారు. చిన్నారులకు నాణ్యమైన ఆహారం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గుడ్లు, పాలు, ఇతర సరకుల సరఫరాలో నాణ్యత లోపిస్తే కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెడతామని హెచ్చరించారు.

## రాష్ట్రంలో రోడ్డు భద్రతకు
# కొత్త బ్యూరో ఏర్పాటు..

**డిజిపి ఆనంద్ సివి ఆనంద్**

**హైదరాబాద్:**తెలంగాణ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్ సేఫ్టీ బ్యూరో' ఏర్పాటుకు పోలీస్ శాఖ చర్యలు చేపట్టింది. బ్యూరో ఏర్పాటు, విధులు, సిబ్బంది, చేపట్టాల్సిన చర్యలపై అధికారులు దృష్టి సారించారు. దీనికి సంబంధించిన చట్టపరమైన అంశాలు, పరిపాలనా విధానాలపై ప్రణాళికలు రూపొందిస్తున్నారు. డీజీపీ సీవీ ఆనంద్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ప్రస్తుత ట్రాఫిక్ పరిస్థితులు, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన




చర్యలు, ఇతర రాష్ట్రాల విధానాలు, సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, కేంద్ర ప్రభుత్వ నిబంధనలపై చర్చించారు.

# కేంద్రంతో.. సయోధ్యకే రేవంత్

**హైదరాబాద్, జూలై 16:**రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరనేది పాత సామెత. కానీ, కేంద్రంలో ఒక పార్టీ, రాష్ట్రంలో మరో పార్టీ అధికారంలో ఉంటే.. నిత్యం కత్తులు దూసుకోవడం, సవాళ్లు విసురుకోవడం భారత రాజకీయంలో మనం తరచూ చూసే నిత్యకృత్యం. ముఖ్యంగా కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత, కాంగ్రెస్ లేదా ఇతర ప్రతిపక్షాలు పాలించే రాష్ట్రాల మధ్య నిరంతరం ఘర్షణ వాతావరణమే కనిపించేది. గతంలో తెలంగాణలోనూ ఇదే తరహా 'ఢీ అంటే ఢీ' అనే రాజకీయాలు నడిచాయి. అయితే, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పాత పంథాకు పూర్తిగా స్వస్తి పలికింది. కేంద్రంతో సఖ్యతగా



ఉంటూనే రాష్ట్ర ప్రయోజనాలను సాధించుకోవచ్చనే సరికొత్త రాజకీయ ఒరవడికి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు.ఎన్నికల రణక్షేత్రంలో - మిగతా3లో

## సీతారామ ప్రాజెక్టును
# గాలికొదిలేశారు..

**ఖమ్మం, జూలై 16:**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఎప్పుడూ సరిగా ఆదరించడం లేదనే కక్షతోనే... ఆ జిల్లాకు అత్యంత కీలకమైన సీతారామ ప్రాజెక్టుతో పాటు పలు నీటి పారుదల ప్రాజెక్టులను గత పాలకులు గాలికి వదిలేశారని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో కలిసి ఈరోజు ఆయన ఖమ్మం జిల్లాలోని సీతారామ ప్రాజెక్ట్‌ను సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడారు.గత ఎన్నికల్లో ఈ ప్రాంత ప్రజలు బీఆర్ఎస్‌కు ఓట్లు వేయలేదనే కోపంతో... గిరిజనులు అధికంగా ఉండే కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు లైఫ్ లైన్ లాంటి సీతారామ ప్రాజెక్ట్‌కు గత ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని పొంగులేటి ఆరోపించారు. ప్రాజెక్ట్ ప్రస్తుత పరిస్థితిని చూస్తుంటే కడుపు తరుక్కుపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతిపక్ష పాత్ర పోషించాల్సిన బీఆర్ఎస్ పెద్దలు కడుపులో విషం పెట్టుకుని, అబద్ధాలు ప్రచారం చేస్తూ కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. పదేళ్ల పాలనలో ప్రజల కష్టాలను గుర్తించని నాటి నాయకులు... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా పనిచేస్తుందో చూసి జ్ఞానం



తెచ్చుకోవాలని హితవు పలికారు."గత - మిగతా3లో

# సంపాదకీయం

## వన్ నేషన్-వన్ ఎలక్షన్...

భారత రాజకీయ యవనికపై అత్యంత భారీ మార్పులకు కేంద్ర ప్రభుత్వం వేదిక సిద్ధం చేస్తోంది. ఒకేసారి మూడు చారిత్రాత్మక సంస్కరణలను అమల్లోకి తెచ్చేందుకు చట్టసభల్లో ముమ్మర ప్రయత్నాలు సాగుతున్నాయి. వన్ నేషన్-వన్ ఎలక్షన్ , నియోజకవర్గాల పునర్విభజన , మహిళా రిజర్వేషన్ల తక్షణ అమలు కోసం పార్లమెంట్‌లో ప్రతిపాదించిన రాజ్యాంగ సవరణ బిల్లులు దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ రూపురేఖలను సంపూర్ణంగా మార్చేయబోతున్నాయి. ఈ మూడు బిల్లుల కలయిక కేవలం ఎన్నికల సంస్కరణ మాత్రమే కాదు, ఇది భారత ఫెడరల్ నిర్మాణాన్ని, ప్రాతినిధ్య రాజకీయాలను సరికొత్త దిశకు తీసుకెళ్లే ఒక సుదీర్ఘ ప్రయాణం.దేశవ్యాప్తంగా లోక్‌సభతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనే వన్ నేషన్-వన్ ఎలక్షన్ బిల్లు భారత ఎన్నికల నిర్వహణ వ్యయాన్ని, శ్రమను భారీగా తగ్గించడమే లక్ష్యంగా తెస్తున్నారు. పార్లమెంటరీ సంయుక్త కమిటీ అంచనాల ప్రకారం.. నిరంతరం ఎక్కడో ఒకచోట ఎన్నికలు జరగడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు దాదాపు 7 లక్షల కోట్ల నష్టం వాటిల్లుతోంది. ఒకేసారి ఎన్నికలు జరగడం వల్ల మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ వల్ల నిలిచిపోయే అభివృద్ధి పనులకు విముక్తి లభిస్తుంది. అయితే, మధ్యలో ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం పడిపోతే, అక్కడ కొత్తగా ఎన్నికయ్యే సభ కేవలం మిగిలిన కాలపరిమితికి మాత్రమే పరిమితం అవుతుందనే ప్రతిపాదన ప్రాంతీయ పార్టీలలో కొంత ఆందోళన కలిగిస్తోంది. ఈ విధానాన్ని 2029 కల్లా పూర్తి స్థాయిలో అమల్లోకి తేవాలని కేంద్రం గట్టి పట్టుదలతో ఉంది.1971 జనాభా లెక్కల ఆధారంగా స్తంభింపజేసిన లోక్‌సభ స్థానాల పరిమితిని సవరించి, నియోజకవర్గాల పునర్విభజనను చేపట్టేందుకు కేంద్రం సిద్ధమైంది. దీని కోసం ప్రతిపాదించిన చట్టాల ప్రకారం.. లోక్‌సభ గరిష్ట స్థానాల సంఖ్యను 550 నుండి ఏకంగా 850కి పెంచే అవకాశం ఉంది. ఎవరికీ అన్యాయం జరగకుండా యాభై శాతం సీట్ల ఫార్ములాను తీసుకు వచ్చింది. గతంలో ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ చట్టం అమలు కావాలంటే జనాభా లెక్కలు, పునర్విభజన పూర్తి కావాలనే నిబంధన ఉండేది. కానీ, తాజా 131వ రాజ్యాంగ సవరణ బిల్లు ద్వారా ఈ ప్రక్రియను వేగవంతం చేసి, అందుబాటులో ఉన్న డేటా ఆధారంగానే మహిళా కోటాను తక్షణమే అమల్లోకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనివల్ల రాబోయే 2029 సాధారణ ఎన్నికల నాటికి లోక్‌సభ , రాష్ట్రాల అసెంబ్లీలలో 33 శాతం స్థానాలు మహిళలకే దక్కుతాయి. ఇది భారత రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యాన్ని క్రింది స్థాయి నుండి అగ్రస్థాయి వరకు అనూహ్యంగా పెంచే విప్లవాత్మక మార్పు కానుంది.ఈ మూడు మహా బిల్లులు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. పునర్విభజన జరిగితేనే పెరిగిన సీట్లలో మహిళా రిజర్వేషన్లు పక్కాగా అమలవుతాయి, ఆ సీట్ల ఆధారంగానే వన్ నేషన్-వన్ ఎలక్షన్ నిర్వహించాల్సి ఉంటుంది. అయితే, ఈ స్థాయి భారీ రాజ్యాంగ సవరణలు కేవలం పార్లమెంట్‌లో సాధారణ మెజారిటీతో సాధ్యం కాదు. దీనికి రెండు పద్ధతుల ప్రత్యేక మెజారిటీ తో పాటు కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీల ఆమోదం తప్పనిసరి. ప్రాంతీయ పార్టీలను ఒప్పించడం, దక్షిణాది రాష్ట్రాల హక్కులను కాపాడటం, ఒకేసారి దేశవ్యాప్తంగా ఈవీఎంల సరఫరా వంటి భారీ లాజిస్టికల్ సవాళ్లు కేంద్రం ముందున్నాయి. లోక్‌సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే.. భారీగా ప్రభుత్వ ధనం వృథా తగ్గి.. ఖర్చులు కలిసి వస్తాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. దీంతో పాటు ప్రభుత్వ అధికార యంత్రాంగాన్ని కూడా సమర్థవంతంగా ఉపయోగించుకునే అవకాశం ఉంటుందనే వాదనలు వినిపిస్తున్నాయి. సాధారణంగా అధికారులు ఎన్నికల విధుల్లో పూర్తిగా నిమగ్నమై ఉంటే పరిపాలనపై ప్రభావం పడుతుంది.. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే.. సమయం ఆదాతో పాటు రెండుసార్లు ఎన్నికలు జరగకుండా వారు పరిపాలనపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుంది. దీంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుకు తరచూ ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారడం కూడా తగ్గుతుంది. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఓటర్లు ఒకేసారి వచ్చి ఓటింగ్ వేయడం వల్ల పోలింగ్ శాతం కూడా పెరుగుతుందని లా కమిషన్ వెల్లడించింది.అయితే ఈ జమిలీ ఎన్నికలు నిర్వహించాలంటే ముందుగా కొన్ని రాజ్యాంగ సవరణలు చేయాల్సి ఉంటుంది. ప్రజా ప్రాతినిధ్య చట్టం సహా ఇతర పార్లమెంటరీ ప్రొసీజర్లను కూడా సవరించాల్సి ఉంటుంది. దీని కోసం రాష్ట్రాల అంగీకారం కూడా కావాల్సి ఉంటుంది. ఒకే దేశం ఒకే ఎన్నిక అమల్లోకి వస్తే ప్రచారంలో జాతీయ అంశాలే అధిక ప్రాధాన్యత కలిగి ఉండి.. స్థానిక అంశాలు, సమస్యలు కనిపించకుండా పోతాయని ప్రాంతీయ పార్టీలు తీవ్రంగా భయపడుతున్నాయి. దీనికి తోడు ఎన్నికల ఖర్చులో కూడా జాతీయ పార్టీలతో ప్రాంతీయ పార్టీలు పోటీపడాల్సి రావడం మరింత ఇబ్బందిగా ఉంటుందని భావిస్తున్నాయి. అయితే 2015లో నిర్వహించిన ఓ సర్వే ప్రకారం.. దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహిస్తే 77 శాతం మంది ప్రజలు ఒకే పార్టీ లేదా కూటమికి ఓటు వేయనున్నారని తేలింది. అసెంబ్లీకి పార్లమెంట్‌కు వేర్వేరుగా నిర్వహిస్తే ఒకే పార్టీని ఎన్నుకొనే అవకాశాలు 61శాతానికి తగ్గినట్లు వెల్లడైంది.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1967 వరకు దేశంలోని అన్ని రాష్ట్రాలకు, లోక్‌సభకు ఒకేసారి ఎన్నికలు జరిగేవి. ఆ తర్వాత కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు రద్దుకావడం, 1970 లో ఏడాది ముందే లోక్‌సభ రద్దు చేయడంతో ఈ విధానం మారిపోయింది. అయితే 1983 లో ఎన్నికల కమిషన్ మరోసారి జమిలీ ఎన్నికల ప్రతిపాదనను తెరపైకి తెచ్చినా.. ప్రభుత్వం ఆసక్తి చూపలేదు. 1999 లో లా కమిషన్ నివేదిక ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని లేవనెత్తినా అది ఆచరణలోకి రాలేదు. 2016 లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ జమిలీ ఎన్నికల ఆలోచనను ప్రతిపాదించగా.. 2017 లో నీతి ఆయోగ్ కసరత్తు చేసింది. 2019 లో ఈ అంశంపై వివిధ పార్టీల నేతలతో ప్రధాని మోదీ సమావేశం ఏర్పాటు చేయగా.. కాంగ్రెస్ సహా చాలా ప్రతిపక్షాలు హాజరు కాలేదు. అయితే 2022 లో జమిలీ ఎన్నికల నిర్వహణకు తాము సిద్ధమేనని సీఈసీ సుశీల్ చంద్ర ప్రకటించారు. 2022 డిసెంబర్‌లో జమిలీ ఎన్నికలపై లాకమిషన్ వివిధ పార్టీలు, ఈసీ, అధికారులు, విద్యావేత్తలు, నిపుణుల అభిప్రాయాలను ఆహ్వానించింది.ఇవన్నీ దాటుకుని బిల్లులు చట్ట రూపం దాలిస్తే, భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఇది సరికొత్త అధ్యాయం అవుతుంది. అయితే దీనికి సంబంధించిన బ్యాక్ గ్రౌండ్ వర్క్ ను ఎన్డీఏ పెద్దలు ఇప్పటికే పూర్తి చేసినట్లుగా తెలుస్తోంది.

# అగ్రరాజ్యం ముప్పేట దాడి...

**న్యూఢిల్లీ, జూలై 16:**అమెరికా, ఇరాన్‌ల మధ్య యుద్ధం మరింత తీవ్ర స్థాయికి చేరబోతోంది. హోర్ముజ్ జలసంధి గుండా ఇరాన్ రాకపోకలను అమెరికా అడ్డుకుంది. హోర్ముజ్ జలసంధిలో ఇరాన్‌పై అమెరికా నావికా దళాలు దిగ్బంధనం చేశాయని యూఎస్ సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. దీని అర్థం, ఇరాన్ నౌకలు ఇకపై హోర్ముజ్ జలసంధిని దాటలేవు. దీనికి ప్రతిస్పందనగా ఇరాన్ ఈ ఘర్షణను మరింత తీవ్ర స్థాయికి తీసుకువెళ్లవచ్చు.యూఎస్ సెంట్రల్ కమాండ్ ఇలో ఒక పోస్ట్‌ను షేర్ చేసింది. అందులో ఇలా పేర్కొంది, "ఈరోజు సాయంత్రం 4 గంటల నుంచి ఇరాన్ ఓడరేవులు, తీరప్రాంతాల్లోకి ప్రవేశించే, బయలుదేరే నౌకలపై అమెరికా సైన్యం సముద్ర దిగ్బంధనాన్ని పునఃప్రారంభించింది. ప్రస్తుతం 20కి పైగా యూఎస్ నేవీ యుద్ధనౌకలు, వందలాది సైనిక విమానాలు మధ్యప్రాచ్యంలో మోహరించి ఉన్నాయి."అమెరికా మొదట ఏప్రిల్‌లో ఇరాన్‌పై దిగ్బంధనాన్ని విధించి, కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన మరుసటి రోజే జూన్‌లో దానిని ఎత్తివేసింది. ఈ ఒప్పందం ప్రకారం 60 రోజుల్లోగా ఇరాన్ అణు కార్యక్రమంపై శాశ్వత ఒప్పందానికి రావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు, కానీ హోర్ముజ్ జలసంధిలో నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా చర్చలు ముందుకు సాగలేదు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం దిగ్బంధనాన్ని తిరిగి విధిస్తున్నట్లు ప్రకటించారు.



ఆయన మొదట హోర్ముజ్ జలసంధి గుండా వెళ్లే నౌకలపై 20 శాతం సుంకం విధించాలని ప్రతిపాదించినప్పటికీ, ఆ తర్వాత ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారు.హోర్ముజ్ జలసంధి ప్రపంచంలోని అత్యంత ముఖ్యమైన వాణిజ్య మార్గాలలో ఒకటి. యుద్ధానికి ముందు, ప్రపంచంలోని ముడి చమురు, గ్యాస్‌లో సుమారు 20 శాతం దీని ద్వారా వర్తకం జరిగేది. అయితే, అమెరికా-ఇరాన్ యుద్ధం ఈ మార్గాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. ఫలితంగా, యుద్ధం తర్వాత అనేక దేశాలలో చమురు, గ్యాస్ ధరలు పెరిగాయి

**మళ్లీ ఇరాన్ నిర్బంధమే.. డొనాల్డ్ ట్రంప్**

పశ్చిమాసియాలో అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మళ్లీ తీవ్రరూపం దాలుస్తూ అంతర్జాతీయంగా ఆందోళన రేకెత్తిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాత్కాలిక శాంతి ఒప్పందాన్ని పక్కనబెట్టి, ఇరాన్‌ను తమ నౌకాదళంతో మళ్లీ దిగ్బంధించబోతున్నట్లు సంచలన ప్రకటన చేశారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ దిగ్బంధం కేవలం ఇరాన్ నౌకలు, వారి ఖాతాదారుల రాకపోకలను మాత్రమే అడ్డుకుంటుందని, ఇతర దేశాల వాణిజ్య నౌకలు హర్మూజ్ జలసంధిని యథావిధిగా వాడుకోవచ్చని స్పష్టం చేశారు.ఇకపై అమెరికానే ఈ జలసంధికి సంరక్షకుడిగా వ్యవహరిస్తుందని ట్రంప్ ప్రకటించారు. ఈ ప్రాంతంలో నిష్పక్షపాత భద్రత, రక్షణ కల్పించేందుకు అయ్యే ఖర్చుల కోసం అక్కడ ప్రయాణించే అన్ని రకాల వాణిజ్య నౌకల సరకు విలువపై 20 శాతం చొప్పున పన్ను లేదా టోల్ వసూలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సుంకాల వసూలు ప్రక్రియ తక్షణమే ప్రారంభమవుతుందని, అమెరికా రక్షణలోనే హర్మూజ్ ఎప్పటికీ సురక్షితంగా తెరిచి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇరు దేశాల మధ్య కత్తులు దూసుకుంటున్న ఈ పరిస్థితులు ప్రపంచవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతున్నాయి.

# చైనాకు 14 దేశాల వార్నింగ్...

**న్యూఢిల్లీ, జూలై 16:**డ్రాగన్ కంట్రీ చైనా ప్రపంచంలో రెండో పవర్‌ఫుల్ దేశం. మొదటి స్థానం కోసం అనేక ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో అడ్డదారులు కూడా తొక్కుతుంది. ఈ క్రమంలో 2016, జూన్ 12 పర్మనెంట్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ (పీసీఏ) తీర్పు వచ్చి పదేళ్లు పూర్తయింది. ఈ సందర్భంగా అమెరికా, జపాన్, ఫిలిప్పీన్స్, ఆస్ట్రేలియా, బ్రిటన్, కెనడా, జర్మనీ, ఇటలీ, ఎస్టోనియా, లాట్వియా, లిథువేనియా, న్యూజిలాండ్, రొమేనియా, స్లోవేనియా మొత్తం 14 దేశాలు ఒకటిగా ముందుకు వచ్చాయి. ఈ సంయుక్త ప్రకటనలో 2016 తీర్పును ముఖ్యమైన మైలురాయిగా అభివర్ణించి, అది చైనా, ఫిలిప్పీన్స్ మధ్య అంతిమమైనది, చట్టబద్ధంగా బంధించేలా ఉంది, నిర్ణయాత్మకమైనది అని స్పష్టం చేశాయి. చైనా విస్తృత సముద్ర హక్కుల వాదనలకు అంతర్జాతీయ చట్టం(యూఎన్సీఎల్ఓఎస్) ప్రకారం ఎలాంటి చట్టబద్ధమైన ఆధారం లేదని వారు ధ్రువీకరించారు. శాంతియుత పరిష్కారం, బలవంతపు చర్యలను వ్యతిరేకించడం, నావిగేషన్, ఓవర్‌ఫ్లైట్ స్వేచ్ఛను కాపాడడం వంటి అంశాలను ఈ ప్రకటనలో నొక్కి చెప్పాయి.ఈ సంయుక్త ప్రకటనతో చైనా బాగా అసంతృప్తి చెందింది. బీజింగ్‌లోని జపాన్ ఎంబసీలోని చీఫ్ మినిస్టర్ (డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్)ను విదేశాంగ శాఖ అధికారి సమన్లు జారీ చేసి, తీవ్ర అసంతృప్తి, నిరసన వ్యక్తం చేసింది. జపాన్ ఇతర దేశాలతో కలిసి తప్పుడు తీర్పును ముందుకు తెచ్చి, ప్రాంతీయ శాంతి-స్థిరత్వాన్ని దెబ్బతీస్తోందని, యుద్ధానంతర అంతర్జాతీయ వ్యవస్థను సవాలు చేస్తోందని చైనా ఆరోపించింది. జపాన్ ఈ వివాదంలో నేరుగా పాల్గొనే దేశం కాదు కాబట్టి దానికి చైనా సార్వభౌమాధికారం గురించి మాట్లాడే హక్కు లేదని చైనా పేర్కొంది. తన వాదనలను బలపరచుకోవడానికి చైనా సోషల్ మీడియాలో వీడియోను కూడా పంచుకుంది.ఈ తీర్పు 10వ వార్షికోత్సవం సందర్భంగా యూరోపియన్ యూనియన్ కూడా ప్రత్యేక ప్రకటన విడుదల చేసి, 2016 అవార్డును ముఖ్యమైనదిగా అభివర్ణించింది. యూఎన్సీఎల్ఓఎస్ ప్రకారం శాంతియుత పరిష్కారాలకు మద్దతు ఇచ్చింది.2016లో ఫిలిప్పీన్స్ చైనాపై దాఖలు చేసిన కేసులో పీసీఏ తీర్పు చైనా యొక్క "నైన్-డాష్ లైన్", చారిత్రక హక్కుల వాదనలను తిరస్కరించింది. ఈ తీర్పు ప్రకారం చైనా విస్తృత సముద్ర హక్కులకు అంతర్జాతీయ చట్టం కింద ఆధారం లేదు. చైనా ఈ తీర్పును ఎప్పటి నుంచో తిరస్కరిస్తోంది.దక్షిణ చైనా సముద్రం ప్రపంచ వాణిజ్యానికి అత్యంత ముఖ్యమైన రవాణా మార్గం. ఇక్కడి నుంచి పెద్ద ఎత్తున చమురు, సహజవాయువు రవాణా జరుగుతుంది. చైనా కృత్రిమ దీవుల నిర్మాణం, సైనిక కార్యకలాపాలు




చేస్తోంది. ఫిలిప్పీన్స్ తన ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్‌లో చైనా ప్రమాదకరమైన మాన్యువర్లు చేస్తోందని ఆరోపిస్తోంది. అమెరికా, దాని మిత్రదేశాల నౌకాదళ పర్యటనలు, చైనా గస్తీల మధ్య ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. భవిష్యత్తులో ఘర్షణలు తలెత్తే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఈ పరిణామాలు ప్రాంతీయ భద్రత, అంతర్జాతీయ సముద్ర చట్టాల అమలు, వాణిజ్య స్వేచ్ఛ వంటి అంశాలపై దృష్టి సారించాయి.

# టాటా గ్రూప్ బ్రాండ్ విలువ రూ. 3.24 లక్షల కోట్లు

**ముంబై జూలై 16:**భారతీయ కార్పొరేట్ రంగంలో 'టాటా' గ్రూప్ మరోసారి తన తిరుగులేని ఆధిపత్యాన్ని చాటుకుంది. ప్రముఖ బ్రాండ్ వాల్యుయేషన్ కన్సల్టెన్సీ సంస్థ 'బ్రాండ్ ఫైనాన్స్' తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం.. దేశంలోనే అత్యంత విలువైన టాప్ 100 బ్రాండ్ల జాబితాలో టాటా గ్రూప్ మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. విశేషం ఏమిటంటే ఈ జాబితాలో టాటా అగ్రస్థానంలో నిలవడం ఇది వరుసగా 10వ సారి. టాటా తరువాత ఇంకా ఏమేం సంస్థలు ఉన్నాయో చూద్దాం..ప్రస్తుతం టాటా గ్రూప్ బ్రాండ్ విలువ రూ. 3.24 లక్షల కోట్లకు (సుమారు 39 బిలియన్ డాలర్లు) చేరినట్లు 'బ్రాండ్ ఫైనాన్స్' నివేదిక వెల్లడించింది. వైవిధ్యభరితమైన వ్యాపారాలు, నమ్మకమైన సేవలు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న విస్తృతి టాటా బ్రాండ్ విలువను ఇంతలా పెంచడానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి.టాప్ 5 లో నిలిచిన ఇతర దిగ్గజాలు ఈ జాబితాలో టాటా తర్వాత




ఐటీ దిగ్గజం ఇన్ఫోస్ ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది. ఇన్ఫోసిస్ బ్రాండ్ విలువ రూ. 1.58 లక్షల కోట్లుగా నమోదైంది. ఆ తర్వాతి స్థానాల్లో దేశీయ బ్యాంకింగ్, భీమా రంగానికి చెందిన ప్రముఖ సంస్థలు నిలిచాయి.

రెండో స్థానం: ఇన్ఫోసిస్ (రూ. 1.58 లక్షల కోట్లు)
మూడో స్థానం: ఎల్ఐసీ - LIC (రూ. 1.47 లక్షల కోట్లు)
నాలుగో స్థానం: హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్
ఐదో స్థానం: రిలయన్స్ ఇండస్ట్రీస్

భారత ఆర్థిక వ్యవస్థ జోరుకు నిదర్శనం ఈ నివేదిక ప్రకారం, భారతదేశంలోని టాప్ 100 బ్రాండ్ల మొత్తం సంయుక్త విలువ రూ. 24.34 లక్షల కోట్లకు చేరింది. ఇది భారతీయ కంపెనీల బ్రాండ్ ఇమేజ్ అంతర్జాతీయ స్థాయిలో ఎంతలా బలపడుతుందో తెలియజేస్తోంది. బ్యాంకింగ్, ఐటీ, టెలికాం, ప్యాకేజ్డ్ గూడ్స్ వంటి రంగాలు ఈ వృద్ధిలో కీలక పాత్ర పోషించాయి. కొన్ని ఏళ్లుగా ఎదురవుతున్న ప్రపంచ ఆర్థిక సవాళ్లను తట్టుకుని మరీ భారతీయ బ్రాండ్లు ఇంతటి వృద్ధిని నమోదు చేయడం విశేషం. ముఖ్యంగా డిజిటలైజేషన్, కస్టమర్ నమ్మకాన్ని గెలుచుకోవడం వల్లే ఈ బ్రాండ్ల విలువ భారీగా పెరిగినట్లు విశ్లేషకులు చెబుతున్నారు.

# పంట పొలాలకు విద్యుత్ సమయాన్ని పెంచాలి:రైతుల వినతి

**సి.బెళగల్, జూలై 16:**రైతులకు వ్యవసాయ అవసరాల కోసం ప్రస్తుతం అందిస్తున్న 9 గంటల విద్యుత్ సరఫరా సమయాన్ని పెంచడంతో పాటు, కేటాయించిన సమయంలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ అందించాలని కోరుతూ సి.బెళగల్ మండలంలోని బ్రాహ్మణదొడ్డి, మారందొడ్డి, కమ్మదహాల్ గ్రామాల రైతులు బుధవారం మండల విద్యుత్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏడి జాన్సన్, ఏఈ సుకుమారును కలిసి తమ సమస్యలను వివరించారు.ఈ సందర్భంగారైతులు మాట్లాడుతూ, ఈ ఏడాది వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడం, కాలువల ద్వారా సాగునీరు అందకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. ప్రస్తుతం బోరు బావులపైనే పూర్తిగా ఆధారపడాల్సి వస్తోందని, అయితే విద్యుత్ సరఫరా మధ్య మధ్యలో నిలిచిపోవడం వల్ల మోటార్లు సక్రమంగా నడవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పంటలకు సకాలంలో నీరు అందక రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు.కనీసం ప్రస్తుతం కేటాయించిన 9 గంటల విద్యుత్‌ను కూడా అంతరాయం లేకుండా నిరంతరంగా అందించాలని, సాధ్యమైనంత వరకు విద్యుత్ సరఫరా సమయాన్ని మరింత పెంచాలని అధికారులను కోరారు. రైతుల సమస్యలను పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటామని విద్యుత్ అధికారులు హామీ ఇచ్చినట్లు సమాచారం.ఈ కార్యక్రమంలో ఆయా



గ్రామాల రైతులు మారందొడ్డి టీడీపీ నాయకుడు జిక్రియ భాష, కమ్మదహాల్‌కు చెందిన భాస్కర్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ గడువు

# పొడగింపును వినియోగించుకోవాలి:కేఎల్ఆర్

**ఆన్ లైన్ దరఖాస్తు పూర్తి చేస్తే ఎన్యూమరేషన్ ఫామ్ అవసరం లేదు.**

**ఆగస్టు 3 చివరి తేదీ... అక్టోబర్ 12న తుది ఓటర్ల జాబితా**

రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ గడువును మరో పదిరోజులు పొడగించటంపై మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జూలై 24 నుంచి ఆగస్టు 3 వరకు గడువును పొడగించటం వల్ల ప్రతీ ఓటర్ తమ ఓటును అప్ డేట్ చేసుకోవాలని కేఎల్ఆర్ సూచించారు. తుక్కుగూడ కార్యాలయంలో కాంగ్రెస్ నేతలతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. తప్పులు లేకుండా ఎన్యూమరేషన్ ఫామ్స్ నింపి దీూాలకు ఇవ్వాలని కోరారు. ఆన్ లైన్ దరఖాస్తు చేసుకున్న వారు మ్యానువల్ గా ఎన్యుమరేషన్ ఫామ్స్ నింపాల్సిన పని లేదని లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల ముసాయిదా జాబితాను ఆగస్టు 10న ప్రచురించనున్నారు. అనంతరం ప్రజలకు అవగాహన కల్పించి సెప్టెంబర్ 9 వరకు సవరణలు, కొత్త దరఖాస్తులు, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను పూర్తి చేసి తుది జాబితాను అక్టోబర్ 12న అధికారికంగా విడుదల చేస్తారని కిచ్చెన్నగారు తెలిపారు. డిజిటలైజేషన్ ఇప్పటి వరకు 50 శాతానికి పైగా పూర్తి అయిందన్నారు. మిగతా ఓటర్లు సైతం ఎన్యూమరేషన్ ఫామ్స్ పూర్తి చేసి ఇవ్వటం, ఆన్ లైన్ దరఖాస్తులను పూర్తి చేసి ఓటును కాపాడుకోవాలని కేఎల్ఆర్ విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ దీూా లు ఆగస్టు 3 వరకు అప్రమత్తంగా ఉండి ప్రజలకు, ఓటర్లకు అవగాహన కల్పించి... దీూాలకు సహకరించాలని లక్ష్మారెడ్డి కిచ్చెన్న సూచించారు.

# వెంకన్న సన్నిధి... వికలాంగుల పెన్నిధి

## తిరుమల వెళ్లలేని దివ్యాంగుల కోసం "ట్రస్ట్" సాయం ఖర్చులన్నీ వాళ్లవే

## ఏడుకొండలవాడి చెంతకు వెళ్లలేని వారికి అండగా నిలుస్తోన్న "శ్రీ అష్టోత్తర శత చుక్కల చారిటబుల్ ట్రస్ట్"

**హైదరాబాద్ :**ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన భారత పుణ్యక్షేత్రాలలో "తిరుమల" ఒకటి. ఏడుకొండలపై విష్ణుమూర్తి అవతారంలో కొలువై ఉన్న ఆ వేంకటేశ్వర స్వామి దర్శనానికి నిత్యం ఎంతో మంది భక్తులు తరలి వెళ్తుంటారు. ఆ కోనేటి రాయుడిని కనులారా చూసి, మనసారా వేడుకుంటారు. ముడుపులు, మొక్కులు చెల్లించుకుంటుంటారు. అయితే, చాలా మంది భక్తులు కనీసం సంవత్సరానికి ఒక్కసారైనా దర్శించుకుంటే మరి కొద్దిమంది మాత్రం జీవితంలో ఒక్కసారి దర్శించుకున్నా చాలని కోరుకుంటారు. ఈ క్రమంలోనే ఒక్కసారి కూడా ఏడుకొండలవాడిని చూసుకోలేని వారికి అండగా నిలుస్తోంది ఓ సంస్థ. అదే "శ్రీ అష్టోత్తర శత చుక్కల చారిటబుల్ ట్రస్ట్". నిరుపేదలు, దివ్యాంగులకు ఆ శ్రీనివాసుడి దర్శన భాగ్యం కల్పిస్తోంది. తిరుపతి వెంకన్నను దర్శించుకోవాలని చాలా మందికి ఉంటుంది. అయితే, చేతిలో డబ్బులు లేని కారణంగా కొద్దిమంది ఆ కోరికను తుంచుకుంటే దివ్యాంగులు వాళ్ల లోపం కారణంగా వెళ్లలేకుంటారు. అలాంటి వారందరికీ తిరుమలేశుడి దర్శన భాగ్యం కల్పిస్తోంది "శ్రీ అష్టోత్తర శత చుక్కల చారిటబుల్ ట్రస్ట్".

**సంస్థకు పునాది ఆ ఆలోచనే**

హైదరాబాద్కు చెందిన చుక్కల వేణుకుమార్ అనే వ్యాపారికి ఒకరోజు "ఒక్కసారైనా తిరుమల దర్శనం చేసుకోని వాళు ్లంటారా?" అనే సందేహం వచ్చిందట. ఆ క్రమంలోనే ఓసారి నాగోల్లో ఉన్న ఒక గుడికి వెళ్లినప్పుడు "తిరుపతికి వెళ్లని వాళ్లున్నారా" అంటూ మైక్లో అడిగించారట. దీంతో "మేం వెళ్లలేదు" అని చాలా మంది చెప్పడం చూసి ఆశ్చర్యపోయారట. దాంతో తన సొంత డబ్బులతోనే కొందరు మురికివాడ ప్రజల్ని ఏడుకొండలు ఎక్కించారు వేణుకుమార్.



తిరుమలకి వెళ్లాలని ఉన్నా పేదరికంతో వెళ్లలేనివారి కోసమే స్నేహితులతో కలిసి 2014లో "శ్రీ అష్టోత్తర శత చుక్కల చారిటబుల్ ట్రస్ట్"ను ఏర్పాటు చేశారు.

**ఖర్చులన్నీ ట్రస్ట్ తరఫునే**

సమాజంలోని పేదలు, దివ్యాంగులకు ఆధ్యాత్మిక సేవలు అందించే ఒక ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ ఇది. జీవితంలో ఒక్కసారైనా తిరుమల కొండను సందర్శించి, శ్రీవారిని దర్శించుకోవాలని ఆశపడే దివ్యాంగులు, అంధులు, అనాథలు, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలు, జీవితంలో ఇప్పటివరకు ఒక్కసారి కూడా తిరుమల కొండను సందర్శించని భక్తులకు ఈ ట్రస్ట్ పూర్తిగా ఉచితంగా తిరుపతి యాత్రను ఏర్పాటు చేస్తుంది. భక్తులకు తిరుమల వెళ్లడానికి రానూపోనూ ఛార్జీలూ, వసతి, భోజనం అన్నీ వాళ్లే చూసుకుంటారు.

**వాలంటీర్లు కూడా సిద్ధం**

ఈ ట్రస్ట్లో "గరుడ సేన" అనే వాలంటీర్ల బృందం పనిచేస్తుంది. తిరుమల యాత్రకు వచ్చే దివ్యాంగులకు, వృద్ధులకు కొండపై నడవడానికి, వీల్ చైర్ సదుపాయం కల్పించడానికి, సురక్షితమైన దర్శనం చేయించడానికి ఈ వాలంటీర్లు ఎల్లప్పుడూ తోడుగా ఉంటారు. టీటీడీ బోర్డు సాయం ఈ ట్రస్టు సేవలకి సాయంగా తిరుమల తిరుపతి దేవస్థానం ఉచిత వసతి, దర్శన ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటి వరకూ సుమారు 3000 మంది భక్తులకు వెంకన్న దర్శనభాగ్యం కల్పించిందీ ట్రస్టు.

**ఎలా దరఖాస్తు చేసుకోవాలి**

ఈ ఉచిత సేవలను పొందడానికి ట్రస్ట్ అధికారిక మార్గాల ద్వారా ముందే పేరు నమోదు చేసుకోవాలి. అందుకోసం ట్రస్ట్ అధికారిక వెబ్సైట్ ఋఎఋ.శీతీస్త్ర లో లేదా వారి వాట్సాప్ నెంబర్ 96661 59999 అందించే గూగుల్ ఫారమ్ను పూరించాలి.

అప్లై చేసుకునే సమయంలో భక్తుని ఆధార్ కార్డ్, దివ్యాంగులైతే సదరం సర్టిఫికేట్ లేదా నిరుపేదలయితే రేషన్ కార్డ్ జిరాక్సను అందించాలి.

ఈ యాత్రకు సంబంధించిన నమోదు ప్రక్రియ, తదుపరి యాత్ర ఎప్పుడు ఉంటుందో తెలుసుకోవడానికి మీరు నేరుగా ట్రస్ట్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు. ఈ ట్రస్ట్ మల్కాజ్గిరిలో ఉంది.

అనేది ప్రధానంగా శారీరక వికలాంగులు, అనాథలు, నిరుపేదలకు ఉచిత తిరుమల దర్శనం కల్పించేందుకు ఏర్పాటయిన ఒక స్వచ్ఛంద సంస్థ.

# స్కూల్లో కల్మా వివాదం...టీచర్ డిస్మిస్

**హైదరాబాద్, జూలై 16:**హైదరాబాద్లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో తీవ్ర వివాదం చెలరేగింది. రెండో తరగతి చదువుతున్న హిందూ విద్యార్థికి ఇస్లామిక్ మతానికి సంబంధించిన సూరాలను హోంవర్క్గా ఇవ్వడం ఈ వివాదానికి కారణమైంది. ఈ ఘటనపై విద్యార్థి తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాఠశాల యాజమాన్యం స్పందించి, అందుకు బాధ్యురాలైన టీచర్ను ఉద్యోగం నుంచి తొలగించింది. వివరాల్లోకి వెళితే.. సైదాబాద్ ప్రాంతంలోని 'సక్సెస్' అనే ప్రైవేట్ పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న విద్యార్థికి నిన్న 'దీనియాత్' సబ్జెక్టు కింద 'సూరా ఫాతిహా' చదవాలని స్కూల్ డైరీలో హోంవర్క్ రాశారు. అంతకుముందు ఈ నెల 11న 'కల్మా' చదవాలని రాసి, అది ముస్లింయేతర విద్యార్థి అని గ్రహించి టీచర్ దానిని కొట్టివేసినట్లు తెలిసింది. ఈ విషయాన్ని గమనించిన విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాన్ని సంప్రదించి తీవ్ర నిరసన తెలిపారు. విద్యాసంస్థలో ఇలాంటి మతపరమైన అంశాలను రుద్దడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తల్లిదండ్రుల నిరసనతో పాఠశాల యాజమాన్యం వెంటనే స్పందించింది. ఇది పొరపాటున జరిగినప్పటికీ, ఉపాధ్యాయురాలిని ఉద్యోగం నుంచి శాశ్వతంగా తొలగిస్తున్నట్లు ప్రకటించింది. భవిష్యత్తులో 'సక్సెస్' విద్యాసంస్థల గ్రూపులో ఆమె ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోకుండా అనర్హురాలిగా ప్రకటించారు. తమ పాఠశాలలో ఎక్కువ మంది ముస్లిం విద్యార్థులు ఉన్నారని, వారికి 'దీనియాత్' (ఇస్లామిక్ బోధన) సబ్జెక్టు ఉంటుందని, అయితే ఆ సబ్జెక్టును ఇతర మతాల విద్యార్థులకు బోధించమని యాజమాన్యం వివరణ ఇచ్చింది. ఈ ఘటనపై ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్రంగా స్పందించారు. రెండో తరగతి విద్యార్థిపై 'కల్మా' చదవాలని పాఠశాల యాజమాన్యం ఒత్తిడి చేయడం సిగ్గుచేటని ఆయన అన్నారు. "తెలంగాణలో ఇలాంటి ఘటనలు కొత్తేమీ కాదు. గతంలోనూ చాలా జరిగాయి. హిందూ పిల్లాడిని కల్మా చదవాలని ఎలా ఒత్తిడి చేస్తారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తే, స్కూల్ యాజమాన్యం వద్ద సమాధానం లేదు," అని ఆయన పేర్కొన్నారు. హిందూ విద్యార్థులను బలవంతం చేస్తున్న ఇలాంటి పాఠశాలలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఎందుకు మౌనంగా ఉన్నారని రాజాసింగ్ ప్రశ్నించారు.

**బొట్టు తప్పని సరి చేస్తాం**

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగానే హిందూ విద్యార్థులందరికీ బొట్టు తప్పనిసరి చేస్తామని కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటించారు. హిందూ సంస్కృతి, సంప్రదాయాలను పాటించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సైదాబాద్లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో హిందూ విద్యార్థులకు కల్మా, సూరా ఫతేహా చదవాలని హోంవర్క్ ఇచ్చారన్న వివాదం నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనపై బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందూ సంస్కృతిపై బలవంతంగా దాడి చేస్తున్నారని మండిపడ్డారు. హిందూ విద్యార్థులకు కల్మా, సూరా ఫతేహా చదవాలని ఆదేశించడం దుర్మార్గమని విమర్శించారు. సక్సెస్ ప్రైవేట్ స్కూల్పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ఘటనను సమాజమంతా ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. సెక్యులర్ సంఘాలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సైదాబాద్లోని సక్సెస్ ప్రైవేట్ స్కూల్లో రెండో తరగతి హిందూ విద్యార్థులకు కల్మా, సూరా ఫతేహా చదవాలని హోంవర్క్ ఇచ్చినట్లు తల్లిదండ్రులు ఆరోపించారు. స్కూల్ డైరీలో ఈ హోంవర్క్ రాసినట్లు చెబుతున్నారు. మరోవైపు, కల్మా చదవాలని హోంవర్క్ ఇచ్చిన ఉపాధ్యాయురాలిని ఉద్యోగం నుంచి తొలగించినట్లు స్కూల్ యాజమాన్యం తెలిపింది. ఇలాంటి ఘటన తమ పాఠశాలలో ఇదే తొలిసారి జరిగిందని వివరణ ఇచ్చింది. ఈ ఘటనపై బీజేపీ నేతలు స్కూల్ను ముట్టడిస్తామని హెచ్చరించడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. స్కూల్కు వెళ్లే మార్గాలను మూసివేశారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా ఈ ఘటనపై స్పందించారు. తెలంగాణలోని కొన్ని పాఠశాలలు హిందూ విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని చిన్నారులను ఇస్లాం వైపు మళ్లించే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. ఇలాంటి పాఠశాలలు, ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవసరమైతే వారిని జైలుకు పంపాలని అన్నారు.

**రామచంద్రరావు ఫైర్**

హైదరాబాద్ పాతబస్తీ పరిధిలోని సైదాబాద్లో ఉన్న ఒక ప్రైవేట్ పాఠశాలలో చోటుచేసుకున్న సంఘటన ఇప్పుడు తీవ్ర సంచలనంగా మారింది. అక్కడి 'సక్సెస్ స్కూల్'లో రెండో తరగతి చదువుతున్న ఒక హిందూ విద్యార్థికి... ఇస్లామిక్ పవిత్ర సూక్తులైన 'కల్మా', 'సూరహ్ అల్-ఫాతిహా' చదివి, నేర్చుకు రావాలంటూ ఉపాధ్యాయురాలు హోంవర్క్ ఇవ్వడం, స్కూల్ డైరీలో లిఖితపూర్వకంగా రాయడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. బాలుడు స్కూల్ నుండి ఇంటికి వచ్చిన తర్వాత డైరీని గమనించిన తల్లిదండ్రులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. చిన్న వయసులోనే విద్యార్థులపై ఇలాంటి మతపరమైన అంశాలను రుద్దడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తూ బంధువులు, స్థానికులతో కలిసి నేరుగా స్కూల్కు వెళ్లి యాజమాన్యాన్ని సూటిగా నిలదీశారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయ్యాయి. బాధితులు వెంటనే సైదాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. విషయం వెలుగులోకి రాగానే అలర్ట్ అయిన సక్సెస్ స్కూల్ యాజమాన్యం.. ఇది సదరు టీచర్ వ్యక్తిగతంగా చేసిన పొరపాటుగా భావిస్తున్నామని పేర్కొంది. ఈ వివాదానికి కారణమైన ఉపాధ్యాయురాలు షేక్ ఆయిషా పర్వీన్ను తక్షణమే విధుల్లో నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించింది. భవిష్యత్తులో తమ విద్యాసంస్థల్లో ఆమెకు ఎలాంటి అవకాశం ఇవ్వబోమని, పాఠశాలలో ఇలాంటి మతపరమైన బోధనలకు తావు లేదని స్పష్టం చేసింది. ఈ ఉదంతంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అత్యంత తీవ్రంగా స్పందించారు. 'కాంగ్రెస్ అంటే ముస్లింలు' అనే ప్రకటనల వల్లే ఇలాంటి శక్తులకు ప్రోత్సాహం లభిస్తోందని మండిపడ్డారు. స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ... చిన్నారిపై మతపరమైన ఒత్తిడి తీసుకురావడం ఘోరమని, జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# కేంద్రంతో..సయోధ్యకి రేవంత్

- మొదటి పేజీ తరువాయి

విమర్శలు,ప్రతివిమర్శలు సహజం. కానీ, ఎన్నికలు ముగిసి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా అదే రాజకీయ వైరాన్ని కొనసాగిస్తే నష్టపోయేది రాష్ట్ర అభివృద్ధి, ప్రజలేనని రేవంత్ సర్కార్ బలంగా నమ్ముతోంది. అందుకే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతో నిత్యం తలపడే ధోరణిని పక్కనబెట్టి, సామరస్య పూర్వక వైఖరిని అవలంబిస్తోంది. రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారు. ఢిల్లీ వెళ్లిన ప్రతిసారీ కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులను రేవంత్ రెడ్డి వరుసగా కలుస్తున్నారు. రాష్ట్రానికి రావలసిన నిధులు, పెండింగ్ ప్రాజెక్టులు, విభజన చట్టం హామీలను వారికి వివరంగా వివరిస్తున్నారు. కేంద్రం నుంచి ఆమోద ముద్ర పొందేలా చాకచక్యంగా వ్యవహరిస్తున్నారు. ఇందుకోసం అవసరమైతే రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలను సైతం కలుపుకుంటూ, వారి ద్వారా కూడా ఒత్తిడి తెచ్చే వ్యూహాత్మక పంథాను అనుసరిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీని రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో 'పెద్దన్న' అని సంబోధించడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ ముఖ్యమంత్రి అయ్యి ఉండి మోడీని అలా కొనియాడడం వెనుక రాజకీయ వ్యూహాలు ఉన్నాయనే ప్రచారం జరిగింది. అయితే దీనిపై రేవంత్ రెడ్డి అత్యంత స్పష్టతతో సమాధానమిచ్చారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకూ ప్రధానే పెద్ద దిక్కు కాబట్టి, ఆ కోణంలోనే తాను 'పెద్దన్న' అన్నానని, అంతేకానీ రాష్ట్ర ప్రయోజనాల విషయంలో తానేనాడూ రాజీ పడబోనని కుండబద్దలు కొట్టారు. అవసరమైనప్పుడు హక్కుల కోసం కొట్లాడతామని, మిగిలిన సమయంలో అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు. మరోవైపు రేవంత్ రెడ్డి పనితీరు, ఆయన అనుసరిస్తున్న విధానాల పట్ల ప్రధాని మోడీ కూడా సానుకూల వైఖరితోనే ఉన్నట్లు కనిపిస్తోంది. "తనతో కలిసి పనిచేసి చూడు.. రాష్ట్రాన్ని ఎక్కడికో తీసుకెళ్తాం" అంటూ మోడీ బహిరంగంగానే రేవంత్కు పిలుపునివ్వడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. మోడీ ఇలా రేవంత్కు గాలం వేస్తున్నారనే ప్రచారాలు సాగినా, వాటన్నింటినీ రేవంత్ రెడ్డి తనదైన శైలిలో తిప్పికొట్టారు. తన దృష్టంతా కేవలం తెలంగాణ అభివృద్ధి పైనేనని తేల్చిచెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఘర్షణ వాతావరణాన్ని పక్కన పెట్టడం, దానికి తగ్గట్టే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా తెలంగాణకు అవసరమైన సహాయసహకారాలు అందించడం ఒక సానుకూల పరిణామం. కేంద్ర-రాష్ట్రాల మధ్య ఉండాల్సిన ఫెడరల్ స్ఫూర్తికి ఇది ఒక కొత్త నిర్వచనంగా నిలుస్తోంది. ఎన్నికల సమయంలో ఎంతటి రాజకీయ శత్రుత్వమైనా ఉండొచ్చు, కానీ పాలనలోకి వచ్చేసరికి ప్రజల బాగు కోసం కలిసి నడవాలనే రేవంత్ రెడ్డి సూత్రం తెలంగాణ ప్రయోజనాలకు ఎంతవరకు లాభిస్తుందో చూడాలి. ఏదేమైనా, కేంద్రంతో నిత్యం యుద్ధం చేసే పాత పంథాకు భిన్నంగా రేవంత్ రెడ్డి తెచ్చిన ఈ సరికొత్త రాజకీయ ఒరవడి ప్రస్తుతానికి తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ఆసక్తికరమైన, లోతైన చర్చకు దారితీస్తోంది.

## గోల్కొండలో ఘనంగా ఆషాఢ బోనాలు..

- మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. తెలంగాణ జానపద సంప్రదాయాలకు అద్దం పట్టే ఈ పండుగలో భాగంగా, భక్తులు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో 'బోనం' సమర్పించారు. అన్నం, బెల్లం, పెరుగుతో నింపిన కుండలను నైవేద్యంగా నివేదించి, అంటువ్యాధుల నుంచి రక్షించి, పాడిపంటలతో రాష్ట్రాన్ని చల్లగా చూడాలని వేడుకున్నారు. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, భక్తిగీతాల ఆలాపనలతో గోల్కొండ పరిసర ప్రాంతాలు మార్మోగాయి. చారిత్రాత్మక గోల్కొండ కోటలో మొదలైన ఈ ఉత్సవాల కోసం హైదరాబాద్ పోలీసులు పటిష్ఠమైన భద్రతను ఏర్పాటు చేయడంతో పాటు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గోల్కొండ బోనాలతో అట్టహాసంగా ప్రారంభమైన ఈ జాతర, రాబోయే వారాల్లో సికింద్రాబాద్లోని ఉజ్జయిని మహంకాళి ఆలయం సహా నగరంలోని ఇతర ప్రధాన ప్రాంతాల్లోనూ వైభవంగా కొనసాగనుంది.

## పోలవరం బనకచర్ల ప్రాజెక్టు... సుప్రీం నోటీసులు జారీ

- మొదటి పేజీ తరువాయి

మిగులు వరద జలాలను మాత్రమే కరవు పీడిత ప్రాంతాలకు తరలించేందుకు ఈ ప్రాజెక్టులు చేపట్టామని, దీనివల్ల పొరుగు రాష్ట్రాల నీటి వాటాలకు ఎలాంటి నష్టం వాటిల్లదని ఏపీ స్పష్టం చేస్తోంది. ఈ పిటిషన్లో గతంలో కొన్ని సాంకేతిక లోపాలు ఉన్నాయని, వాటిని సరిచేయాలని సుప్రీంకోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించిన విషయం తెలిసిందే. ఆ ప్రక్రియ పూర్తయిన తర్వాత తాజాగా న్యాయస్థానం ప్రతివాదులకు నోటీసులు జారీ చేయడంతో ఈ కేసులో విచారణ ప్రక్రియ ముందుకు సాగనుంది.

## పాలాభిషేకాలు, భజనలు ఇక బంద్

- మొదటి పేజీ తరువాయి

నాయకులకు దిశానిర్దేశం చేసింది. దీనివల్ల సమాజానికి మేలు జరగడమే కాకుండా పార్టీ ఇమేజ్ కూడా పెరుగుతుందని అభిప్రాయపడింది. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో పాలాభిషేకాలు, జలాభిషేకాలు, జేసీబీలతో దండలు వేయడంపై టీపీసీసీ నిషేధం ఎఐసిసి తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు...ఇక ఇటీవల కాలంలో రాజకీయ సభల్లో పెచ్చుమీరిపోయిన జేసీబీ సంస్కృతిపై కూడా కాంగ్రెస్ పార్టీ ఉక్కుపాదం మోపింది. సీనియర్ నేతలు రాష్ట్రవ్యాప్తంగా పర్యటించే సమయంలో కొందరు నాయకులు తమ అతి ఉత్సాహాన్ని ప్రదర్శిస్తూ జేసీబీలు, బుల్డోజర్లు , ఇతర భారీ యంత్రాలను ఉపయోగించి భారీ దండలు వేస్తున్నట్లు పార్టీ గుర్తించింది. బుల్డోజర్లు, జేసీబీలు వంటి వాహనాలు అణచివేతకు చిహ్నాలని, అందుకే అలాంటి వాటిని కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించదని స్పష్టం చేస్తూ.. ఈ తరహా ప్రదర్శనలను పూర్తిగా నిషేధించింది. ఒకవేళ ఈ ఆదేశాలను ధిక్కరించి ఎవరైనా నేతలకు జేసీబీలు, క్రేన్ల ద్వారా గజమాలలు వేయడానికి ప్రయత్నిస్తే, సదరు నాయకులు , కార్యకర్తలపై కఠినమైన క్రమశిక్షణా చర్యలు ఉంటాయని టీపీసీసీ గట్టిగా హెచ్చరించింది. ఈ సర్క్యులర్ కాపీలను రాష్ట్రంలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పీసీసీ అనుబంధ విభాగాలు, సెల్స్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులందరికీ పంపిస్తూ, క్షేత్రస్థాయిలో ఈ నియమాలు ఖచ్చితంగా అమలు అయ్యేలా చూడాలని ఆదేశించింది.

## మళ్లీ కరోనా కలకలం..

- మొదటి పేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్లోనూ కరోనా వైరస్ వరుసగా బయటపడుతుండటం కలకలం రేపుతోంది. ముఖ్యంగా కడప జిల్లాలో సంభవించిన కోవిడ్ మరణాల వార్తలు పొరుగు రాష్ట్రాలను సైతం ఉలిక్కిపడేలా చేశాయి. ఈ మరణాల గురించిన పూర్తి సమాచారాన్ని, అక్కడి గ్రౌండ్ రిపోర్టులను కర్ణాటక ప్రభుత్వం సైతం ఏపీ అధికారుల నుంచి సేకరించి అప్రమత్తమైంది. ఏపీలోని పలు జిల్లాల్లోనూ కోవిడ్ అనుమానిత లక్షణాలతో ఆస్పత్రులకు వచ్చేవారి సంఖ్య స్వల్పంగా పెరుగుతుండటంతో, వైద్య ఆరోగ్యశాఖ పరీక్షల తీవ్రతను పెంచింది. కేవలం దక్షిణాది రాష్ట్రాలకే పరిమితం కాకుండా పలు ఇతర రాష్ట్రాల్లోనూ కోవిడ్ కేసులు నిశ్శబ్దంగా విస్తరిస్తున్నాయా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వాతావరణంలో వస్తున్న మార్పులు, వైరస్ రూపాంతరం చెందడం వంటి కారణాల వల్ల ఇన్ఫెక్షన్ల రేటు పెరుగుతోందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. అయితే, గతంలో లాగా తీవ్రమైన ఆక్సిజన్ కొరత లేదా భారీ స్థాయిలో ఆస్పత్రుల్లో చేరాల్సిన అవసరం రాకపోయినప్పటికీ, వృద్ధులు , ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు అత్యంత జాగ్రత్తగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతానికైతే వైరస్ సోకిన వారిలో తీవ్ర లక్షణాలు లేనందున ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని కర్ణాటక ఆరోగ్యశాఖ భరోసా ఇచ్చింది. అయినప్పటికీ, ప్రజలు స్వచ్ఛందంగా మాస్కులు ధరించడం, శానిటైజర్ వాడటం వంటి ప్రాథమిక కోవిడ్ నిబంధనలు పాటించడం మంచిదని అధికారులు సూచిస్తున్నారు. ఏ చిన్న అనుమానిత లక్షణాలు ఉన్నా నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరీక్షలు చేయించుకోవాలని, అప్పుడే వైరస్ వ్యాప్తిని ప్రాథమిక దశలోనే తెంచడం సాధ్యమవుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## సీతారామ ప్రాజెక్టును గాలికొదిలేశారు..

ప్రభుత్వం కట్టిందని మేము ఏ ప్రాజెక్ట్ను వదిలేయం. ఎటువంటి భేషజాలకు, పట్టుదలకు పోకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నాం. సీతారామతో పాటు కాళేశ్వరం ప్రాజెక్ట్ను కూడా పునరుద్ధరించే తపనతో పనిచేస్తున్నాం" అని మంత్రి స్పష్టం చేశారు. దివంగత రాజశేఖర రెడ్డి హయాంలో ప్రాజెక్ట్లకు మహర్దశ పట్టినట్లే, ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దశలవారీగా నీటి పారుదల రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. గత పాలకులు ఉన్న నిధులన్నీ కొల్లగొట్టినా... కాంగ్రెస్ ప్రభుత్వం ఆ లోటును భర్తీ చేస్తూ ఒకవైపు సంక్షేమ పథకాలను, మరోవైపు ప్రాజెక్టులను నడిపిస్తోందని పొంగులేటి వివరించారు. గతంలో ఈ సీతారామ ప్రాజెక్టుకు కేవలం రూ. 115 కోట్లు మాత్రమే ఖర్చు చేసి వదిలేశారని... కానీ ఇప్పుడు తమ ప్రభుత్వం నిధులిచ్చి, 1,480 క్యూసెక్కుల నీటిని విడుదల చేసి ఖమ్మం, వైరా, సత్తుపల్లి తదితర ప్రాంతాల తాగునీటి అవసరాలను తీరుస్తోందని చెప్పారు. దీని ద్వారా ప్రస్తుతం 1.25 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తూ కరవు నుంచి రైతులను కాపాడుతున్నామని, అవసరమైతే అదనంగా కూడా నీటిని విడుదల చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం గట్టిగా పనిచేస్తోందని మంత్రి స్పష్టం చేశారు.

## నిలుచున్న చోటే ప్రసవం

### కిందపడిన శిశువుకు గాయాలు

**భద్రాద్రి:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాతా శిశు కేంద్రంలో దారుణం చోటు చేసుకుంది. పురిటి నొప్పులతో వచ్చిన మహిళను అక్కడి వైద్యులు, సిబ్బంది పట్టించుకోలేదు. దాంతో గర్భిణి నిల్చున్న చోటే బిడ్డకు జన్మనిచ్చింది. శిశువు కిందపడడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. బిడ్డ పుట్టాక కూడా 10 నిమిషాల వరకు వైద్యులు రాలేదని కుటుంబ సభ్యుల ఆరోపణ. ఘటన చూసి ఇతర రోగులు భయాందోళనకు గురైయారు. పోలీసులు విచారణ చేపట్టారు.

వార్తాతరంగాలు

శుక్రవారం 17 జూలై 2026

# ఆ వార్తలు నిరాధారం

**మా అబ్బాయి డ్రగ్స్ తీసుకోలేదు - అరెస్ట్ కాలేదు**

**ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి**

**హైదరాబాద్:**మా అబ్బాయి భరత్ రాజ్ రెడ్డి డ్రగ్స్ తీసుకున్నట్టు.. మంగళ్ హాట్ పోలీసులు అరెస్ట్ చేసినట్టు జరుగుతున్న ప్రచారం లో వాస్తవం లేదు. మీడియాలో, సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు పూర్తిగా నిరాధారం.. అవాస్తవమని ఎమ్మెల్సీ వెంకట్రాం రెడ్డి వివరణ ఇచ్చారు. గురువారం ఉదయం మంగళ్ హాట్ పోలీసులు మా ఇంటికి వచ్చి ఒక డ్రగ్స్ కు సంబంధించి కేసు విచారణ జరుపుతున్నామని.. భరత్ రాజ్ రెడ్డి కామన్ ఫ్రెండ్స్ ఫోన్ జాబితాలో తన ఫోన్ నెంబర్ ఉండడంతో అనుమానంతో విచారించాల్సి ఉందని కోరారు. విచారణలో ఈ డ్రగ్స్ కేసు వ్యవహారానికి భరత్ రాజ్ కు ఏ సంబంధం లేదని పోలీసులు నిర్ధారించుకున్నారు. భరత్ రాజ్ కు చేసిన డ్రగ్స్ టెస్ట్ లో నెగెటీవ్ వచ్చింది. ఈ విషయంలో అనేక అవాస్తవాలు, కల్పిత సమాచారం ప్రచారంలో ఉన్నాయి. నాకుమారుడు ఎన్నడూ డ్రగ్స్ తీసుకోలేదు... ఈ కేసులో అరెస్ట్ కాలేదని అన్నారు.

# సింగరేణిలో మెడికల్ బోర్డు ఏర్పాటు

**హెచ్ఎంఎస్ - తెలంగాణ రక్షణ సేన గాంధేయమార్గంలో పోరాడి సాధించిన సంయుక్త విజయం**



**హైదరాబాద్:**మెడికల్ బోర్డు ఏర్పాటు చేయకుండా నెలల తరబడి కాలయాపన చేసిన అప్రజాస్వామిక కాంగ్రెస్ ప్రభుత్వం.. నిరంకుశ సింగరేణి యాజమాన్యం మా ఉద్యమానికి దిగివచ్చిందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యానించారు. ఎట్టకేలకు ఈనెల 17, 18 న మెడికల్ బోర్డు ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నది.. ఇది వేలాది మంది సింగరేణి కార్మికుల గెలుపు. వారసత్వ ఉద్యోగాలు సింగరేణి కార్మికుల హక్కు. వేలాది మంది కార్మికులు అనారోగ్య సమస్యలతో మెడికల్ ఆన్ ఫిట్ కోసం దరఖాస్తు చేసుకున్నా కాంగ్రెస్ ప్రభుత్వం నెలల తరబడి మెడికల్ బోర్డు ఏర్పాటు చేయకుండా వారి మనోవేదనకు కారణమవుతోంది. మేము ఉద్యమించామని ఇప్పుడు మాత్రమే మెడికల్ బోర్డు ఏర్పాటు చేయడం కాదు.. ప్రతి నెలా మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలి. సింగరేణి కార్మికులు ఎవరిని సూచిస్తే వారికి వారసత్వ ఉద్యోగం ఇవ్వాలి.. మెడికల్ బోర్డు కు దరఖాస్తు చేసుకున్న కార్మికులందరినీ అన్ ఫిట్ చేయాలని ఆమె అన్నారు.

# కాళేశ్వరం బ్యారేజీల పై హైకోర్టు విచారణ

**కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు**



**హైదరాబాద్:** కాళేశ్వరం బ్యారేజీల అంశంపై కేంద్రం, తెలంగాణ ప్రభుత్వం, ఎన్డీఎస్యే కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మేడిగడ్డ పిల్లర్ల మరమ్మతులు చేపట్టకుండా రాజకీయాలు చేస్తున్నారని హైకోర్టులో పిటిషన్ దాఖలయిన విషయం తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టును ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని పిటిషనర్ ఆరోపణ. రైతుల ప్రయోజనాల కోసం ఎన్డీ ఎస్ ఏ నివేదిక ప్రకారం మేడిగడ్డను పునరుద్ధరించాలని వాదన. మిగిలిన రిజర్వాయర్లపై కూడా ఎన్డీఎస్ ఏ దర్యాప్తు చేసి నివేదిక ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు, కన్నెపల్లి, సుందిళ్ల పంప్హౌస్ల భద్రతపై వివరణ ఇవ్వాలని హైకోర్టు ఆదేశించారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం, ఎన్డీఎస్ ఏ తో పాటు సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఈ నెల 21వ తేదీకి వాయిదా వేసింది.

# సైబర్ బాధితులకు భారీ ఊరట..

**నేరగాళ్లు కొట్టేసిన డబ్బు తిరిగి వెనక్కి..**



**హైదరాబాద్, జూలై 16:**సైబర్ మోసాలకు గురై డబ్బు కోల్పోయిన బాధితులకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో శుభవార్త చెప్పింది. పోగొట్టుకున్న డబ్బును తిరిగి పొందేందుకు మనీ రిస్టోరేషన్ మాడ్యూల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. అధికారిక మెసేజ్ అందుకున్న వారు నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. బ్యాంకులు, చట్ట అమలు సంస్థల ధ్రువీకరణ తర్వాత అర్హులైన వారి ఖాతాల్లోకి నేరుగా డబ్బు జమ కానుంది. సైబర్ మోసాలకు గురై డబ్బులు పోగొట్టుకున్న వారికి తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ) గుడ్‌న్యూస్ చెప్పింది. బాధితులు తమ డబ్బును సులభంగా తిరిగి పొందేందుకు మనీ రిస్టోరేషన్ మాడ్యూల్ (ఎంఆర్ఎం)ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ కొత్త విధానం ద్వారా అర్హులైన బాధితులు నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లోనే రీఫండ్ కోసం దరఖాస్తు చేసుకుని.. నేరుగా తమ బ్యాంకు అకౌంట్లలోకి డబ్బు పొందే అవకాశం కల్పించింది. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్, ఐపీఎస్ అధికారి శిఖా గోయెల్ ఈ వివరాలు వెల్లడించారు. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఏ) నుంచి రీఫండ్‌కు సంబంధించిన అధికారిక ఎస్ఎంఎస్ లేదా నోటిఫికేషన్ అందుకున్న బాధితులు మాత్రమే ఈ మనీ రిస్టోరేషన్ మాడ్యూల్ సేవను వినియోగించుకోవచ్చు. బాధితుల అభ్యర్థనను చట్ట అమలు సంస్థలు, సంబంధిత బ్యాంకులు ధృవీకరించిన తర్వాత అర్హత ఉన్న వారి ఖాతాల్లోకి నేరుగా నగదు జమ చేయనున్నారు. దరఖాస్తు విజయవంతంగా నమోదైనట్లు మెసేజ్ వచ్చిన తర్వాత.. ధృవీకరణ పూర్తయ్యాక డబ్బు నేరుగా బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది. ఈ సందర్భంగా ప్రజలకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో మరోసారి అలర్ట్ చేసింది. రీఫండ్ త్వరగా ఇప్పిస్తామని చెప్పే మోసగాళ్లను నమ్మవద్దని హెచ్చరించింది. ఓటీపీలు, బ్యాంక్ పాస్‌వర్డ్‌లు, ఏటీఎం వివరాలు లేదా ఇతర గోప్యమైన సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ ఇవ్వొద్దని సూచించింది. రీఫండ్ కోసం ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. అదే సమయంలో సహాయం అవసరమైన బాధితులు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెల్ప్‌డెస్క్‌ను లేదా తమ కేసును దర్యాప్తు చేస్తున్న అధికారిని నేరుగా సంప్రదించాలని సూచించింది.

# వసతులు లేవని గురుకుల బాలికల అందోళన

**మహబూబాబాద్:**కొత్తగూడ మండలంలోని గాంధీనగర్ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల బాలికలు రోడెక్కదారు. మాకు దోమలు, పురుగులు కుట్టి శరీరం మొత్తం అలర్జీ లాగా అవుతుంది. రూల్ నంబర్లు వేసి మాతో బాత్రూంలు క్లీన్ చేయిస్తున్నారు. ఇదేంటని అడిగితే వేధిస్తున్నారని ఆరోపించారు. మేం పిల్లలం. తలా 20 రూపాయలు ఇస్తే బాత్రూంలు క్లీన్ చేయిస్తాం, లేదంటే మీరే చేసుకోండి అని ప్రిన్సిపాల్ మేడం అంటుంది. సంవత్సరం నుండి సరిగ్గా నీళ్లు రావట్లేదు. అడిగితే మార్కులు కట్ చేసి ఫెయిల్ చేస్తామని భయపెడుతున్నారని అన్నారు.


# పంచాయితీలకే పరిమితమవుతున్న మీనాక్షి



**వరంగల్, జూలై 16:**తెలంగాణలో అధికారంలోకి వచ్చినప్పటికీ కాంగ్రెస్ పార్టీని అంతర్గత విభేదాలు, వరుస వివాదాలు వెంటాడుతూనే ఉన్నాయి. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం, ప్రజా సమస్యలపై దృష్టి సారించడం పక్కన పెట్టి, నేతల మధ్య కుమ్ములాటలను సర్దుబాటు చేయడానికే హైకమాండ్ ప్రతినిధుల సమయం అంతా సరిపోతోంది. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్ పరిస్థితి కూడా సరిగ్గా ఇలాగే తయారైంది. ఆమె గాంధీ భవన్‌కు వచ్చినప్పటి నుండి నియోజకవర్గాల వారీగా ఉన్న 'పంచాయితీ'లను పరిష్కరించడానికే తన శక్తినంతా ధారపోయాల్సి వస్తోంది. ఇప్పటికే కామారెడ్డి, తుంగతుర్తి, గజ్వేల్ నియోజకవర్గాల్లోని వర్గపోరు పార్టీకి పెద్ద తలనొప్పిగా మారగా, తాజాగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి ఎపిసోడ్, అలాగే కొండా సురేఖ వర్సెస్ కడియం శ్రీహరి వివాదాలు పార్టీలో మరింత అగ్గి రాజేసాయి. ఈ సమస్యలన్నింటినీ సెట్ చేయడానికి మీనాక్షీ నటరాజన్ వరుస సమావేశాలు నిర్వహిస్తూ బిజీబిజీగా గడుపుతున్నారు. దీనివల్ల ప్రజల్లోకి వెళ్లి క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించే అవకాశం, పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే వ్యూహాలు అమలు చేసే సమయం ఆమెకు దొరకడం లేదనే చర్చ పార్టీ వర్గాల్లో నడుస్తోంది. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్‌లో అత్యంత హాట్ టాపిక్‌గా మారింది మంత్రి కొండా సురేఖ, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మధ్య నడుస్తున్న నలిగిపోతున్న వివాదమే. ఈ ఇద్దరు సీనియర్ నేతల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా ఉన్న పరిస్థితులపై మీనాక్షీ నటరాజన్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. గాంధీ భవన్‌లో మంత్రి కొండా సురేఖ, మీనాక్షీ నటరాజన్‌తో సుమారు 15 నిమిషాల పాటు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కడియం శ్రీహరి వైఖరిపై, ఆయన వ్యవహరిస్తున్న తీరుపై గతంలో తామిచ్చిన ఫిర్యాదు లేఖను ఈ సందర్భంగా సురేఖ మరోసారి ఇంచార్జ్ ముందుంచారు. మరోవైపు, కడియం శ్రీహరి మాత్రం ఈ వివాదంపై వివరణ ఇచ్చేందుకు అస్సలు సుముఖంగా లేనట్లు తెలుస్తోంది. తాను ఎలాంటి పొరపాటూ చేయలేదని, కేవలం తన నియోజకవర్గ పనులపై సమీక్ష నిర్వహిస్తే, దాన్నేదో పెద్ద నేరంగా చిత్రీకరిస్తూ కొండా సురేఖ రాద్ధాంతం చేస్తున్నారని ఆయన భావిస్తున్నట్లు సమాచారం. తనలాంటి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న సీనియర్ నాయకుడిని అనవసరంగా వివాదాల్లోకి లాగడం వల్ల వ్యక్తిగతంగా తనకే కాకుండా, పార్టీకి కూడా పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని ఆయన వాదిస్తున్నారు. ఈ వివాదంపై ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ ఇప్పటికే పూర్తి నివేదికను సిద్ధం చేసి పార్టీ హైకమాండ్‌కు సమర్పించినప్పటికీ, క్షేత్రస్థాయిలో మంటలు చల్లారడం లేదు. ఒకవైపు వరంగల్ రాజకీయం ఇలా ఉంటే, మరోవైపు తుంగతుర్తి నియోజకవర్గంలో నెలకొన్న వర్గ విభేదాలు కూడా పార్టీని ఇరకాటంలో పడేస్తున్నాయి. ఈ తుంగతుర్తి ఎపిసోడ్‌కు సంబంధించి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని పిలిపించి మీనాక్షీ నటరాజన్ సుదీర్ఘంగా మాట్లాడారు. నియోజకవర్గంలో అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలే తప్ప, వ్యక్తిగత విభేదాల జోలికి వెళ్లొద్దని ఆమె ఎంపీకి గట్టిగానే సూచించారు. ఇదే సమయంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి ఎపిసోడ్ పార్టీకి మరో పెద్ద తలనొప్పిగా మారింది. శివచరణ్ వ్యవహార శైలిపై సీనియర్ నేతలు మధుయాష్కీ, ఈశ్వరమ్మ వంటి వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఫిర్యాదులు చేశారు. ఈ వ్యవహారాన్ని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కూడా చాలా సీరియస్‌గా తీసుకున్నారు. అయితే, ఈశ్వరమ్మపై తాను చేసిన వ్యాఖ్యలకు గానూ శివచరణ్ రెడ్డి ఇప్పటికే బహిరంగంగా క్షమాపణలు చెప్పినప్పటికీ, పార్టీ అంతర్గత క్రమశిక్షణపై ఈ ఘటన ప్రభావం చూపించింది. అధికారంలో ఉన్న పార్టీగా ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను తీసుకెళ్లడం, పార్టీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయడం ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్ ప్రధాన బాధ్యత కావాలి. కానీ, దురదృష్టవశాత్తూ నేతల మధ్య ఉన్న ఆధిపత్య పోరు, ఈగో క్లాషెస్ కారణంగా ఆమె సమయమంతా గాంధీ భవన్‌లో రాజీ పంచాయితీలు చేయడానికే సరిపోతోంది. కామారెడ్డి, గజ్వేల్, తుంగతుర్తి, వరంగల్.. ఇలా ఏ నియోజకవర్గం చూసినా గ్రూపు రాజకీయాలే కనిపిస్తున్నాయి. మీనాక్షీ నటరాజన్ ఎంతగా ప్రయత్నిస్తున్నప్పటికీ ఈ అంతర్గత కుమ్ములాటలు ఎంతవరకు సర్దుమణుగుతాయనేది ప్రశ్నార్థకంగా మారింది. నేతలు తమ వ్యక్తిగత పంతాలను పక్కన పెట్టి, పార్టీ బలోపేతం వైపు దృష్టి సారించకపోతే.. ఇంచార్జ్ ఎన్ని కమిటీలు వేసినా, ఎన్ని గంటలు చర్చలు జరిపినా ఫలితం శూన్యమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.


# హైడ్రా వేటలో రియల్ ఎస్టేట్ రాముడు టార్గెట్

**తెలంగాణ రాజకీయాల్లో తెర వెనుక ఏం జరుగుతోంది?**




**హైదరాబాద్, జూలై 16:**హైదరాబాద్ మహానగరంలో చెరువుల సంరక్షణ, అక్రమ కట్టడాల కూల్చివేతలే ధ్యేయంగా దూసుకుపోతున్న హైడ్రా చర్యలు రోజురోజుకూ సరికొత్త పొలిటికల్ టర్న్ తీసుకుంటున్నాయి. కేవలం సాధారణ నిబంధనల ఉల్లంఘనల ఆధారంగానే కాకుండా, ఒక పక్కా వ్యూహం ప్రకారం బడా ప్రాజెక్టులపై హైడ్రా విరుచుకుపడుతుండటం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా ప్రదీప్ బిల్డర్స్, సంధ్యా కన్స్ట్రక్షన్స్ అధినేత శ్రీధర్ రావుకు సంబంధించిన ప్రాజెక్టులతో పాటు మరికొన్ని ప్రతిష్టాత్మక నిర్మాణాలను హైడ్రా టార్గెట్ చేయడం వెనుక బలమైన రాజకీయ, ఆర్థిక కారణాలు ఉన్నాయనే చర్చ రియల్ ఎస్టేట్ వర్గాల్లో జోరందుకుంది. ఈ మొత్తం వ్యవహారంలో తెరపైకి వస్తున్న అత్యంత ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. హైడ్రా విరుచుకుపడుతున్న ఈ బడా ప్రాజెక్టులన్నింటికీ ఒక అంతర్గత లింక్ ఉందనే ప్రచారం సాగడం. ఈ లింక్ నేరుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వైపు కనెక్ట్ అవుతోందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఇటీవల సోషల్ మీడియా వేదికగా విసిరిన కొన్ని పరోక్ష విమర్శలు, రియల్ ఎస్టేట్ రాముడు అంటూ పెట్టిన నిక్ నేమ్ ఈ చర్చలకు మరింత ఆజ్యం పోశాయి. గత ప్రభుత్వ హయాంలో ఐటీ, మున్సిపల్ శాఖల నీడన సాగిన కొన్ని బడా రియల్ ఎస్టేట్ లావాదేవీల చిట్టా ఇప్పుడు బయటకు వస్తోందనే సంకేతాలు దీని ద్వారా వ్యక్తమవుతున్నాయి. నిజానికి బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం ఊహించని స్థాయికి దూసుకెళ్లింది. ఈ క్రమంలోనే తెరవెనుక అనేక భారీ ఆర్థిక లావాదేవీలు, చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధుల మార్పులు జరిగాయనే ఆరోపణలు ఉన్నాయి. నగరంలోని బడా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఈ ఇన్ అండ్ అవుట్ లావాదేవీలపై, ఎవరెవరికి వాటాలు వెళ్లాయనే దానిపై పక్కా సమాచారం ఉంటుంది. అయితే, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన తర్వాత, వ్యవస్థలో వచ్చిన మార్పుల వల్ల ఆయా సంస్థల అంతర్గత సమాచారం, పాత లీకులు కొత్త ప్రభుత్వ పెద్దల చేతికి చిక్కినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ లీకుల ఆధారంగానే, గత ప్రభుత్వానికి అత్యంత సన్నిహితంగా ఉంటూ నిబంధనలను బేఖాతరు చేసిన సదరు బడా బిల్డర్ల ప్రాజెక్టులనే హైడ్రా ఇప్పుడు ప్రత్యేకంగా టార్గెట్ చేస్తోందనే అభిప్రాయం రాజకీయ విశ్లేషకులలో బలంగా వినిపిస్తోంది. ఇది కేవలం పర్యావరణ పరిరక్షణ మాత్రమే కాదు.. గత పాలకుల ఆర్థిక మూలాలను దెబ్బతీసే ఒక వ్యూహాత్మక పొలిటికల్ అటాక్ అని భావిస్తున్నారు. ఎక్కడైతే గత ప్రభుత్వ పెద్దల ప్రయోజనాలు లేదా బినామీ హస్తాలు ఉన్నాయని అనుమానాలు ఉన్నాయో, సరిగ్గా ఆయా కట్టడాల వద్దకే హైడ్రా బుల్డోజర్లు వెళ్తుండటం ఈ వాదనకు బలాన్ని చేకూరుస్తోంది. ఇప్పుడు అందరినీ వేధిస్తున్న అతిపెద్ద ప్రశ్న.. ఈ హైడ్రా వేట ఇంతటితో ఆగిపోతుందా? లేక తెరవెనుక ఏవైనా బ్యాక్ గ్రౌండ్ సెటిల్మెంట్లు జరుగుతాయా? అనేది. సాధారణంగా రియల్ ఎస్టేట్ రంగంలో ఇలాంటి భారీ దాడులు జరిగినప్పుడు, సదరు వ్యాపారులు నష్ట నివారణ చర్యల్లో భాగంగా ప్రభుత్వ పెద్దలతో సయోధ్య కుదుర్చుకునే ప్రయత్నాలు చేస్తుంటారనేది ఓ బహిరంగ రహస్యం. కానీ, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంలో అత్యంత కఠినమైన వైఖరిని ప్రదర్శిస్తున్నారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారు ఎంతటి వారైనా వదిలేది లేదని ఆయన పదే పదే స్పష్టం చేస్తున్నారు. రాబోయే రోజుల్లో హైడ్రా నిజంగానే చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుని, ఈ బడా ప్రాజెక్టుల వెనుక ఉన్న అసలైన సూత్రధారులను చట్టం ముందు నిలబెడుతుందా.. లేదా కేవలం రాజకీయ మైలేజ్ కోసమే ఈ రచ్చ సాగుతుందా అన్నది కాలమే నిర్ణయించాలి. హైడ్రా తీసుకుంటున్న ఈ దూకుడు నిర్ణయాలు అటు బీఆర్ఎస్ అగ్ర నాయకత్వానికి, ఇటు భాగ్యనగర రియల్ ఎస్టేట్ మాఫియాకు ఒక బలమైన హెచ్చరిక లాంటివని రాజకీయవర్గాలు గట్టిగా నమ్ముతున్నాయి.

# హరీష్ వ్యూహాత్మక మౌనమేనా



**హైదరాబాద్, జూలై 16:**తెలంగాణ రాజకీయాల్లో ఏ క్షణంలోనైనా తనే ముందుండి ప్రత్యర్థులపై వ్యతిరేక దాడి చేయడమే తప్ప, ఎప్పుడూ రక్షణాత్మక ధోరణిలో రాజకీయాలు చేసే అలవాటు లేని బలమైన నాయకుడు తన్నీరు హరీష్ రావు దీనికి ప్రధాన కారణం సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఆయనపై పెద్దగా అవినీతి మరకలు లేకపోవడమే. గతంలో ఆయనపై వచ్చిన విమర్శలన్నీ కేవలం రాజకీయ కోణంలో చేసినవే తప్ప, పక్కా ఆధారాలతో ఆయన్ను ఇరకాటంలో పెట్టే స్థాయి ఆరోపణలు ఇప్పటి వరకు రాలేదు. కానీ, ప్రస్తుతం హరీష్ రావు తన రాజకీయ జీవితంలోనే మొదటిసారిగా సమాధానం చెప్పుకోవాల్సిన సంకట స్థితిలో పడ్డారు. ఈ వివాదానికి కేంద్ర బిందువు హరీష్ రావు సతీమణి యాజమాన్యంలోని మిల్చీ మిల్క్ డైరీ బ్రాండ్. ఈ కంపెనీ మార్కెట్‌లో సాధారణ ప్రజలకు పంపిణీ చేసే వాటా చాలా పరిమితంగా ఉన్నప్పటికీ.. హైదరాబాద్‌లోని బడా కార్పొరేట్ ఆసుపత్రులు, ప్రముఖ విద్యాసంస్థలు , కాలేజీలకే అత్యధికంగా పాలను సరఫరా చేస్తుందనే ప్రచారం సాగుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అధికార బలాన్నిఉపయోగించి, సదరు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కార్పొరేట్ విద్యాసంస్థలను, ఆసుపత్రులను బెదిరించి బలవంతంగా ఈ బ్రాండ్ పాలను కొనుగోలు చేయించారనే తీవ్రమైన ఆరోపణలు ఇప్పుడు తెరపైకి వచ్చాయి. ఈ వ్యవహారంపై కల్వకుంట్ల కవితతో పాటు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కూడా నేరుగా ఇవే ఆరోపణలు గుప్పించడంతో ఈ అంశానికి రాజకీయంగా మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. హరీష్ రావు కుటుంబ ప్రయోజనాల కోసం అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ కాంగ్రెస్ శ్రేణులు సోషల్ మీడియా వేదికగా పెద్ద ఎత్తున ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ఈ ఆరోపణలు ఇలా సాగుతుండగానే, ఊహించని విధంగా మిల్చీ మిల్క్ అధికారిక వెబ్‌సైట్ హఠాత్తుగా ఇంటర్నెట్ నుండి డౌన్ కావడం ఈ వివాదాన్ని మరింత పెంచింది. వెబ్‌సైట్ డౌన్ చేయడానికి అఫీషియల్ క్లైంట్స్ పేజీలో ఉన్న బడా విద్యాసంస్థల లోగోలు, పేర్లను కొందరు స్క్రీన్ షాట్లు తీసి సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ చేయడమేనని తెలుస్తోంది. ఈ స్క్రీన్ షాట్లు నెట్టింట వైరల్ కావడంతో, హరీష్ రావు క్యాంప్‌లో కొంత కంగారు మొదలైందనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతోంది. నిజంగానే అక్రమాలు జరగకపోతే వెబ్‌సైట్‌ను ఎందుకు బ్లాక్ చేయాల్సి వచ్చిందనే ప్రశ్నలను ప్రత్యర్థులు బలంగా సంధిస్తున్నారు. అయితే, తన రాజకీయ జీవితంలో ఎంతటి పెద్ద సంక్షోభాలనైనా సమర్థవంతంగా ఎదుర్కొన్న హరీష్ రావు.. ఇంతవరకు ఈ మిల్చీ మిల్క్ వివాదంపై నేరుగా ఎక్కడా స్పందించలేదు. సాధారణంగా తనపై చిన్న విమర్శ వచ్చినా గణాంకాలతో సహా తిప్పికొట్టే హరీష్, ఈ ఫ్యామిలీ బిజినెస్ వివాదంలో వ్యూహాత్మక మౌనం వహించడం వెనుక ఉన్న కారణాలపై రకరకాల ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. కానీ ప్రస్తుత తరుణంలో ఆయన ఈ అంశంపై గట్టిగా, పక్కా ఆధారాలతో స్పందించాల్సిన అవసరం కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో హరీష్ రావు కనుక ఈ ఆరోపణలను బలంగా తిప్పికొట్టి తన వాదనను ప్రజల ముందు ఉంచగలిగితే ఈ వివాదానికి బ్రేక్ పడే అవకాశం ఉంటుంది. అలా కాకుండా ఈ మౌనాన్ని ఇలాగే కొనసాగిస్తే, అధికార కాంగ్రెస్ పార్టీ ఈ అంశాన్ని ఒక బలమైన పొలిటికల్ అస్త్రంగా మలచుకుని, ఎల్లప్పుడూ క్లీన్ ఇమేజ్‌తో ఉండే హరీష్ రావును రాజకీయంగా కార్నర్ చేస్తూనే ఉండే ప్రమాదం ఉంది. ఏదేమైనా, ఎప్పుడూ డిఫెన్స్‌లో పడనని చెప్పుకునే హరీష్ రావుకు ఈ డైరీ వివాదం ఒక పెద్ద పరీక్షగా మారిందనడంలో ఎలాంటి సందేహం లేదని భావిస్తున్నారు.

# 14 ఏళ్ల బాలికపై గ్యాంగ్ రేప్..

**నిందితుల్లో కానిస్టేబుల్**



**భద్రాద్రి కొత్తగూడెం:**కొత్తగూడెంలో 14 ఏళ్ల మైనర్ బాలికపై గ్యాంగ్ రేప్ జరిగింది. నిందితులలో ఒక పోలీసు కానిస్టేబుల్ వున్నాడు. ప్రేమ పేరుతో ఒకరు భయపెట్టి మరో ఇద్దరు కామాంధులు బాలికపై లైంగిక దాడికి తెగబడ్డారు. ఈ విషయం బయటకు చెబుతామని బెదిరించి మరో ఇద్దరు అత్యాచారం చేసారు. బాధిత బాలిక ఫిర్యాదుతో దారుణం వెలుగులోకి వచ్చింది. పోలీసులు ఆరుగురిపై పోక్సో కేసు నమోదు చేసారు. ఘటనకు సంబంధించి నలుగురు నిందితుల అరెస్ట్ అయ్యారు. నిందితుల నుంచి మూడు ఆటోలు, మూడు సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న కానిస్టేబుల్ వెంకటేష్, ఆటో డ్రైవర్ గణేష్ కోసం గాలింపు చేపట్టారు.

వార్తాతరంగాలు



# ఎల్-నినో పరిస్థితుల్లో రైతులు తప్పనిసరిగా పాటించాల్సిన వ్యవసాయ యాజమాన్య సూచనలు

**వ్యవసాయ అధికారి రాజేష్ ఖన్నా**

**చిన్న చిన్న గుట్ట జులై 16 (స్కై న్యూస్);** చిన్నచింతకుంట మండలంలోని లాల్కోట రైతువేదికలో గురువారం రైతులకు ఎల్-నినో పరిస్థితుల్లో అనుసరించాల్సిన వ్యవసాయ యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఎం,రాజేష్ ఖన్నా మాట్లాడుతూ ఎల్-నినో ప్రభావంతో వర్షాలు ఆలస్యంగా కురిసే అవకాశం ఉండడంతో రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించి సాగు చేపట్టాలని సూచించారు. భూమిలో తగినంత తేమ ఏర్పడిన తరువాత మాత్రమే విత్తనాలు వేయాలని, బి బి ఎఫ్ రీడింగ పూర్వ విధానాలతో భూసిద్ధం చేసుకోవాలని తెలిపారు. తేమ లేనప్పుడు ఎరువులు వేయకుండా, వర్షాలు కురిసిన తరువాత మాత్రమే సిఫార్సు చేసిన మోతాదులో నత్రజని, పొటాష్ ఎరువులను వినియోగించాలని సూచించారు. నేల తేమను సంరక్షించేందుకు తరచూ అంతర దూకి నిర్వహించడం, ప్రతి 3.6 మీటర్లకు ఒక డెడ్ ఫరో ఏర్పాటు చేసి వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం అవసరమన్నారు. పంట కీలక దశల్లో మాత్రమే ప్రాణాధార నీటిపారుదల చేయాలని, వరుస



పంటల్లో స్కిప్ రో ఇరిగేషన్ పాటించాలని, వ్యవసాయ కుంటల్లో నిల్వ నీటిని సమర్థవంతంగా వినియోగించాలని రైతులకు వివరించారు. డ్రై స్పెల్ సమయంలో 2% యూరియా లేదా 1% పొటాషియం నైట్రేట్ ( కె ఎన్ ఓ3) ద్రావణాన్ని ఆకులపై పిచికారీ చేయడం వల్ల పంటలకు ఉపశమనం కలుగుతుందని తెలిపారు. అలాగే అంతర పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని, వ్యవసాయ శాఖ విడుదల చేసే అగ్రో వెదర్ అడ్వైజరీలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వరి రైతులకు ప్రత్యేకంగా సూచనలు చేస్తూ, నారు పీకడానికి వారం ముందు కార్బోఫ్యూరాన్ 3 సి జి వినియోగించడం, నారు ఆకుల చివరలు కత్తిరించి నాటడం, 15 ఐ 10 సెం.మీ. దూరంలో నాటడం, ప్రతి గుంతలో 6--8 మొక్కలు ఉంచడం, అదనపు నత్రజని వినియోగించడం ఏ డబ్ల్యు డి ఆల్టర్నేంట్ ట్రైనింగ్ విధానాన్ని అనుసరించడం వల్ల మెరుగైన ఫలితాలు సాధించవచ్చన్నారు. ఇంకా నారు వేయని రైతులు తక్కువ కాలంలో పండే వరి రకాలతో డి డి ఎస్ ఆర్ విధానాన్ని అనుసరించాలని, నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో మొక్కజొన్న, సజ్జలు, రాగులు, కందులు, మినుములు, పొద్దుతిరుగుడు, నువ్వులు, అలసందలు, కూరగాయలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. పత్తి రైతులు వచ్చే రెండు వారాలు డ్రై స్పెల్ కొనసాగితే కలుపు నివారణ చర్యలు చేపట్టి నేల తేమను కాపాడుకోవాలని, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లాల్కోట గ్రామ సర్పంచ్ గోపాల్, వ్యవసాయ విస్తరణ అధికారి మోహన్ రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మంత్రులు పర్యటన హడావిడి మాత్రమే కానీ, అభివృద్ధికి మాత్రం నిధులు శూన్యం...

**మంత్రుల పర్యటనపై మీడియా సమావేశంలో మండిపడిన నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు :మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్**

**జోగులాంబ గద్వాల, జూలై 16(స్కై న్యూస్):**గద్వాల నియోజకవర్గానికి మంత్రులు వచ్చిపోతున్నారే తప్పా అభివృద్ధికి మాత్రం నిధులు విడుదల చేయడం లేదని బాసు హనుమంతు నాయుడు ఆరోపించారు.... ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంత్రుల పర్యటనపై పార్టీ నాయకులతో కలిసి,బాసు హనుమంతు నాయుడు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గానికి మంత్రులు వచ్చినప్పుడు కాంగ్రెసులో వర్గాల హడావుడి,ఆధిపత్యల పోరు తప్పా గద్వాలకు ఒరిగిందేమీ లేదని బాసు హనుమంతు నాయుడు ఆరోపించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కనీసం నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా మంత్రులు నియోజకవర్గంలో పర్యటించడం సిగ్గుచేటు అని అన్నారు..గద్వాల నియోజకవర్గ ప్రజలను రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనూ తీవ్రంగా నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు...ట్రాన్స్ఫర్ల ఓపెనింగ్ కి వచ్చిన ఉపముఖ్యమంత్రి కనీసం మా నియోజకవర్గంలో పెండింగ్ ప్రాజెక్టులపై ఎందుకు మాట్లాడలేదని అని ప్రశ్నించారు... ట్రాన్స్ఫార్మర్లు సబ్ స్టేషన్ ఓపెనింగ్ వచ్చిన



ఉపముఖ్యమంత్రి గాలి మోటర్లు లో పోవడానికి టైం అయితుందని,చెప్పి,కనీసం నియోజకవర్గ అభివృద్ధి నిధులపై మరియు ప్రజల సమస్యల గురించి మాట్లాడకుండా వెళ్లిపోవడం పై నియోజకవర్గ ప్రజలపై ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందని అన్నారు..గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన పనులే కానీ, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కనీసం పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయకుండా, కాలయాపన చేస్తున్నారని అన్నారు. ర్యాలంపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు ఒక్క కిలోమీటర్ దూరంలో ఉన్న ర్యాలంపాడు రిజర్వాయర్ ను సందర్శించకపోవడం పై మండిపడ్డారు...ప్రస్తుతం మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క ట్రాన్స్ఫార్మర్ మంజూరు కావడానికి నెలలు పడుతున్నాయని రైతులు పంటలు ఎండిపోతున్న ప్రభుత్వం కనీసం పట్టించుకోవడంలేదని విమర్శించారు. మొన్న ధరూర్ మండల కేంద్రంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సభలో మీ మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పై సభకు వచ్చిన మహిళలు తిరుగుబాటే మీ ప్రభుత్వ పాలన యొక్క నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జి.రాఘవేంద్ర రెడ్డి, కౌన్సిలర్లు పులిపాటి వెంకటేష్, చంటన్న, గువ్వల గోపాల్,మోహన్ యాదవ్,చిత్తరి కిరణ్,కమ్మరి రాము,చక్రీధర్ రెడ్డి,బీచుపల్లి,వెంకటేష్ యాదవ్,తిమ్మప్ప గౌడ్,శ్రీరాములు, పూడూరు రఘు నాయుడు,గంజిపేట అరవింద్,మాలిక్,రాము,లోకేష్,భాస్కర్,జగదీష్,నరసింహులు , గోవిందు, వీరేష్, రాజు, మహేష్, కృష్ణ, మహేందర్, నరేష్,మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి

**మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు**



**పాపన్నపేట, జూలై 16 (వార్తతరంగాలు):**పేద ప్రజలకు అండగా ఉంటామని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. గురువారం పాపన్నపేట మండల పరిషత్ సమావేశ మందిరంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు. ఉచిత విద్యుత్,బస్సు ప్రయాణం,రైతులకు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యపడిందన్నారు. పది ఏండ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు ఇండ్లు,నేడు మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరాక ఇందిరమ్మ ఇండ్లు పేద ప్రజలకు అందిస్తున్నామన్నారు. అన్ని రంగాల్లో రాష్టం అభివృద్ధి సాధించేందుకు తమ ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ సతీష్ కుమార్,సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు వెంకటేశం,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నరేందర్ గౌడ్,సర్పంచులు పావని గౌడ్,పద్మా రమేష్,శ్రీధర్,శేఖర్,ఏసు,శ్రీశైలం,నాయకులు ప్రభాకర్ రెడ్డి,మల్లప్ప,ఖలీమ్,గౌస్, కిష్టయ్య,శివయ్య,భూమన్న, బాబర్,సూఫీ తదితరులు ఉన్నారు.

### ఎలాంటి ఇప్పత్ పరిస్థితిలో ఉంటే ఎమ్మెల్యే సోదరుడు భాస్కర్ రెడ్డి ఆర్థిక సాయం

**చిన్న చింతకుంట జులై 16 (స్కై న్యూస్);** చిన్న చింతకుంట మండలం ధమగ్నాపూర్ గ్రామంలో యాక్సిడెంట్ లో గాయపడిన కృష్ణయ్యని పరామర్శించి ఆర్థిక సహాయం అందచేసిన ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి సోదరుడు జి.భాస్కర్ రెడ్డి. ధమగ్నాపూర్ గ్రామంలో మంగళవారం జరుగనున పోచమ్మ పండుగకు యాదవ సంగ నాయకులకు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి. సోదరుడు జి.భాస్కర్ రెడ్డి ఆయనతోపాటు గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## గోదావరిఖని,మేడిపల్లి మల్కాపురం గౌడ సొసైటీలో తాటి చెట్లు ఎక్కే భద్రతా కిట్లపై అవగాహన కార్యక్రమం





**పెద్దపల్లి జిల్లా గోదావరిఖని జూలై 16(స్కై న్యూస్)**ఈరోజు మల్కాపురం గౌడ సొసైటీలో కల్లుగీత కార్మికులు తాటి చెట్లపై ఎక్కే సమయంలో జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం స్పందించింది. గోదావరిఖని ఎక్సైజ్ శాఖ ఆదేశాల మేరకు కార్మికులకు భద్రతా ప్రమాణాలతో కూడిన చెట్లు ఎక్కే సేఫ్టీ కిట్లను అందజేసి, వాటి వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాస్ గోదావరి సొసైటి న్నాయకులు మోడెమ్ సురేందర్ బెందె నాగభూషణంగౌడ్ మోకు దెబ్బజిల్లా అధ్యక్షులు,పొన్నం అంజయ్య గౌడ్ ,తాళ్లపల్లి క్రిష్ణ గౌడ్,శ్రీనివాస్ ,మూల అశోక్ గౌడ్ ,మేడిపల్లి ఎఖీ నాయకులు బాబు గౌడ్,బొలగం రవీందర్ గౌడ్,సింగం.శ్రీను,సేఫ్టీ కిట్ల మెయిన్ ట్రైనర్ మెడగొని అంజయ్య, సబ్ ట్రైనర్ టి జితేందర్ గౌడ్ సలహాలు సూచనలు తెలియజేశారు గౌడ సంఘ సభ్యులకు తెలిపారు. అధికారులు మాట్లాడుతూ, సేఫ్టీ కిట్లను తప్పనిసరిగా ఉపయోగించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. కల్లుగీత కార్మికులు తమ ప్రాణ భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం అందించిన భద్రతా పరికరాలను ప్రతి రోజు వినియోగించాలని సూచించారు. మల్కాపురం గౌడ సొసైటీ సభ్యులు ఈ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ, ప్రభుత్వం మరియు గోదావరిఖని ఎక్సైజ్ శాఖకుకృతజ్ఞతలు తెలిపారు. మల్కాపురం గౌడ సంఘ సభ్యులు రంగు దుర్గాప్రసాద్ పొన్న విజయ గౌడ్ నరసయ్య గౌడ్ మడ్డి రాంగోపాల్ గౌడ్ నారాయణ గౌడ్ వేముల చంద్ర గౌడ్ మట్టి భూమేష్ గౌడ్, రంగు ప్రశాంత్ గౌడ్ మడ్డి నవీన్ గౌడ్ పొన్నం స్వామి గౌడ్

## విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడొద్దు

**ఫీజు రియంబర్స్ మెంట్ కై బిజెపి లడాయి.**
**మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పద్మా యాదవ్.**

**నాగర్ కర్నూల్ జిల్లా 16 (స్కై న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్లు మరియు ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారి జీవితాలతో చెలగాటమాడితే బిజెపి లడాయికి సిద్ధమవుతుందని బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పద్మా యాదవ్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడే విధంగా విద్యారంగంపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద విద్యాశాఖ ఉన్నప్పటికీ ఆ శాఖకు నిధులను కేటాయించకపోవడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. రాష్ట్రంలో సుమారు 60 లక్షల మంది పేద విద్యార్థులు ఫీజు రియంబర్స్ మెంట్ మరియు స్కాలర్షిప్ కోసం ఎదురుచూస్తున్నారు అని వివరించారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెలలు గడుస్తున్న గతంలో బకాయిలో ఉన్న సుమారు 15 వేల కోట్ల రూపాయలను విడుదల చేయకపోవడంతో సమస్య రోజురోజుకు జఠిలం అవుతుందని అన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు ఏర్పాటు చేసిన పథకానికి నిధులను విడుదల చేయకపోవడం ప్రభుత్వ అసమర్థతను తెలియజేస్తుందని అన్నారు విద్యార్థుల



భవిష్యత్తును కాపాడేందుకు విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. బిజెపి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించేందుకు విద్యార్థులకు మౌలిక వసతులను కల్పించాలని ప్రధాన డిమాండ్తో పోరాటం చేస్తామని హెచ్చరించారు

## యువ సంగ్రామ సదస్సు సమీక్ష సమావేశంలో కేటీఆర్‌ను కలిసిన షాద్‌నగర్ బిఆర్ఎస్ యువ నేత వై. మురళీకృష్ణ యాదవ్

**రంగారెడ్డి జిల్లా, జూలై 16 (స్కై న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన యువ సంగ్రామ సదస్సు సమీక్ష సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గానికి చెందిన యువ నాయకుడు మురళీకృష్ణ యాదవ్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. సమావేశంలో



యువతను పార్టీ కార్యక్రమాల్లో మరింత చురుకుగా భాగస్వామ్యం చేయడం, నియోజకవర్గ స్థాయిలో యువజన బలోపేతానికి చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చ జరిగింది. యువ సంగ్రామ సదస్సును విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలకు కేటీఆర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ యాదవ్ షాద్‌నగర్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి యువత కృషి చేస్తుందని, రానున్న కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొంటామని తెలిపారు.

## రిజిస్ట్రేషన్ పత్రాలతో పాటే సర్వే మ్యాప్..

**సమీకృత భూభారతితో భూమి కొనుగోలుదారులకు భరోసా**

**ఆమనగల్లు మండలంలో 291 రిజిస్ట్రేషన్లు పూర్తి..**

**రంగారెడ్డి జిల్లా జులై 16 (స్కై న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ భూముల అమ్మకాలు, కొనుగోళ్లలో అక్రమాలను అరికట్టేందుకు ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న సమీకృత భూభారతి విధానం సత్ఫలితాలను ఇస్తోంది. ఈ విధానంలో పట్టా భూమిని కొనుగోలు చేసిన వారికి రిజిస్ట్రేషన్ పత్రాలతో పాటు భూమి సరిహద్దులను



స్పష్టంగా చూపించే సర్వే మ్యాప్ను కూడా రెవెన్యూ అధికారులు అందజేస్తున్నారు. ఒకే సర్వే నంబరులోని భూమిని పలువురికి విక్రయించడం, తప్పుడు పత్రాలు సృష్టించి భూములను విక్రయించడం, ఆక్రమణలకు పాల్పడడం వంటి అక్రమాలను అరికట్టేందుకు ప్రభుత్వం మూడు నెలల క్రితం రాష్ట్రంలోని ఐదు మండలాల్లో ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలంలో సమీకృత భూభారతి మార్గదర్శకాల ప్రకారం భూముల రిజిస్ట్రేషన్లు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు మండలంలో 291 రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయని ఆమనగల్లు తహసీల్దార్ ఫహీంఖాద్రీ తెలిపారు. ఈ విధానం ద్వారా భూముల లావాదేవీలు మరింత పారదర్శకంగా మారడంతో పాటు కొనుగోలుదారులకు పూర్తి భద్రత కలుగుతోందని అధికారులు పేర్కొన్నారు.

## ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించాం

**అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి**

**గౌడ సంఘం తాలూకా అధ్యక్షుడు వంగ లక్ష్మణ్ గౌడ్**

**నాగర్ కర్నూల్ జులై 16 (స్కై న్యూస్)** అధికార పార్టీ కి చెందిన యువజన విభాగం అధ్యక్షుడు జక్కాడి శివ చరణ్ రెడ్డి గౌడ సామాజిక వర్గం పైచేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని గౌడ సంఘం తాలూకా అధ్యక్షుడు వంగ లక్ష్మణ్ గౌడ్ డిమాండ్ చేశారు జిల్లా కేంద్రంలో



నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అధికార మదంతో తమ సామాజిక కులాన్ని కించపరుస్తూ ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీసే విధంగా వ్యక్తులు చేయడం సరికాదని తమ జాతికి ఎంతో పోరాట స్ఫూర్తి చరిత్ర ఉందని గుర్తు చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వారసులుగా పార్టీ నేతలు తమను కించపరుస్తూ మౌనంగా ఉండమని హెచ్చరించారు. కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యక్తిగత దూషణలకు పాల్పడేలా మాట్లాడడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు సమాజంలో అధికారం విపక్షం సహజమేనని అధికార పార్టీ నేతలు ఇష్ట రాజ్యంగా వ్యాఖ్యలు చేస్తే ప్రజాస్వామ్యపద్యంగా బుద్ధి చెప్తామని హెచ్చరించారు. గౌడ జాతి స్వాభిమానంపై దాడి చేస్తే రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు వెంటనే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం అతనిపై చర్యలు తీసుకోవాలని అన్నారు పార్టీ నుండి సస్పెండ్ చేయాలని బహిరంగ క్షమాపణ చెప్పేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు బాలా గౌడ్, కేశవులు గౌడ్ రమేష్ గౌడ్ సురేష్ గౌడ్ కిషోర్ గౌడ్ మురళీధర్ గౌడ్ మహేష్ గౌడ్ రవీందర్ గౌడ్ మనోహర్ గౌడ్ గడ్డం సత్యం గౌడ్ వెంకటేష్ గౌడ్ శరత్ గౌడ్ సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## నేడు దళిత క్రైస్తవ గర్జన సభను విజయవంతం చేద్దాం

**జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.శేఖర్**

**చిన్న చింతకుంట జులై 16 (స్కై న్యూస్);** దళిత క్రైస్తవుల సమస్యల పరిష్కారం రాజ్యాంగ హక్కుల సాధన లక్ష్యంగా శుక్రవారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో లోని జేజేఆర్ ఫంక్షన్ హాల్ లో జరుగు దళిత క్రైస్తవుల గర్జన భారీ బహిరంగ సభకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సోదర సోదరీమణులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రాజ్యాంగ హక్కుల సాధన కమిటీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ శేఖర్ పిలుపునిచ్చారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా సాధన తో పాటు చర్చిలు పాస్టర్లపై జరుగుతున్న



దాడులను అరికట్టాలని అన్నారు. ప్రభుత్వపరంగా యావత్ క్రైస్తవ ప్రపంచానికి రక్షణ కల్పించాలనే ప్రధాన ఉద్దేశంతో దళిత క్రైస్తవ గర్జన సభ జరుగుతుందని ఇందులో దళిత క్రైస్తవులకు సంబంధించిన ముఖ్య నాయకులు, ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ డాక్టర్ మందకృష్ణ మాదిగ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ సంపత్ కుమార్ బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ అబ్రహాం తదితరులు పాల్గొనిప్రసంగించనున్నారుకావున దళిత క్రైస్తవ గర్జన ఆత్మగౌరవ సభకు ఉమ్మడి జిల్లాలోని అన్ని దళిత సంస్థల,సంఘాల నాయకులు పాస్టర్లు విశ్వాసులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వార్తాతరంగాలు

శుక్రవారం 17 జూలై 2026

# తుర్కపల్లిలో నకిలీ కరెన్సీ ముగ్గురు మోసగాళ్లు అరెస్ట్

**యాదాద్రి భువనగిరి జూలై 16:** పదివేల నగదు రెండు మోటార్ సైకిళ్ళు మూడు సెల్ ఫోన్లు స్వాధీనం పిల్లల ఆట కరెన్సీ నోట్లతో రూ. 1 లక్షకు రూ. 2 లక్షలు ఇస్తామని మోసం యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసుల చాకచక్యంతో కేసు ఛేదన సులభంగా డబ్బు వస్తుందంటే మోసపోవద్దు యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూలై 15 సూర్య న్యూస్ పిల్లలు ఆడుకునే కరెన్సీ నోట్లతో లక్షకు రెండు లక్షలు ఇస్తామని మోసం చేసిన ముగ్గురు నిందితులను యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. నిందితుల నుండి పదివేల రూపాయల నగదు, రెండు మోటార్ సైకిళ్లు, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం, యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అక్షాన్స్ యాదవ్ ఆదేశాలు, పర్యవేక్షణలో తుర్కపల్లి పోలీసులు వేగంగా స్పందించి, పిల్లల ఆట కరెన్సీ నోట్లను ఉపయోగించి అమాయక ప్రజలను మోసం చేస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి నేరానికి సంబంధించిన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. తుర్కపల్లికి మండలానికి చెందిన ఒక వ్యక్తిని నిందితులు సంప్రదించి, రూ. 1,00,000 ఇస్తే రూ. 2,00,000 నగదు ఇస్తామని ఆశ చూపి నమ్మించారు. వారి మాటలు నమ్మిన బాధితుడు పల్లెపహాడ్ స్టేజ్ సమీపంలో రూ. 1,00,000



నగదును వారికి అప్పగించారు. అనంతరం నిందితులు ఇచ్చిన కరెన్సీ కట్టలను పరిశీలించగా, పైన, కింద మాత్రమే అసలైన రూ. 500 నోట్లు ఉంచి, మధ్యలో చిల్డ్రన్స్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పెషమెన్ అని ముద్రించిన పిల్లల ఆట కరెన్సీ నోట్లను ఉంచి మోసం చేసినట్లు గుర్తించాడని తెలిపాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు తుర్కపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, సాంకేతిక ఆధారాలు, సమాచారాన్ని, సేకరించి బుధవారం ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు చేసిన వారిలో భువనగిరికి చెందిన ముదురుకోల యాకంబరం (29), ముదురుకోల దేవేందర్ (38) హయత్ నగర్ కుంట్లూరు కు చెందిన మద్దిబోయిన నాగరాజు (34)ను అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి పిల్లల ఆట కరెన్సీ నోట్ల 16 కట్టలు. రూ. 10,000 నగదు. ఒక హీరో హోండా ప్యాషన్ మోటార్ సైకిల్, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ప్రధాన నిందితుడు ముదురుకోల యాకంబరం గతంలో సుబేదారి, నర్సంపేటు పోలీస్ స్టేషన్లలో నమోదైన నకిలీ కరెన్సీ కేసుల్లో నిందితుడిగా ఉండి, ఆ కేసుల్లో అరెసై జ్యుడీషియల్ రిమాండ్కు వెళ్లినట్లు, ఇటీవల జైలు నుంచి విడుదలై మళ్లీ ఇదే తరహా నేరాలకు పాల్పడుతున్నట్లు వెల్లడైంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అక్షాన్స్ యాదవ్ ప్రజలకు సూచిస్తూ, సులభంగా అధిక డబ్బు వస్తుందనే ఆశతో ఎవరైనా వేసే అఫర్లను, కరెన్సీ మార్పిడి పేరుతో జరిగే మోసాలను నమ్మవద్దని తెలిపారు. ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటే ఇటువంటి మోసాలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ కేసును జిల్లా ఎస్పీ లక్షాన్డ్ యాదవ్ పర్యవేక్షణలో, డీఎస్పీ పి. శ్రీనివాస్ నాయుడు. యాదగిరిగుట్ట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. శంకర్ మార్గదర్శకత్వంలో, తుర్కపల్లి ఎసీ మహమ్మద్ తఖియుద్దీన్, పోలీసు సిబ్బంది విజయవంతంగా ఛేదించారు.

## లక్ష్మీదేవునిపల్లి రైతుల ఆర్ఎస్ఆర్ సమస్య పరిష్కార దిశగా చర్యలు..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**రంగారెడ్డి జిల్లా, జూలై 16 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం లక్ష్మీదేవునిపల్లి గ్రామానికి చెందిన రైతులు గత ఎనిమిది సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న ఆర్ఎస్ఆర్ (ఆర్ఎస్ఆర్) పెండింగ్ సమస్య పరిష్కార దిశగా చర్యలు ప్రారంభమైనట్లు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. సుమారు 100 ఎకరాల వ్యవసాయ భూములకు సంబంధించిన రికార్డు సమస్య కారణంగా రైతులు భూముల క్రయవిక్రయాలు, బ్యాంకు రుణాలు, ఇతర హక్కుల వినియోగంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సమస్యపై సమాచారం అందడంతో ఎమ్మెల్యే గ్రామాన్ని సందర్శించి రైతులు, రెవెన్యూ అధికారులతో సమావేశమై సమస్యను పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, పసుపుల ప్రశాంత్ కుమార్‌కు ఫోన్ చేసి రైతుల సమస్య పరిష్కారమైందని, త్వరలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సమక్షంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందజేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పసుపుల ప్రశాంత్ కుమార్ తెలిపారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు లక్ష్మీదేవునిపల్లి గ్రామ రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## సంతోషం అనేది ఎవరో ఇచ్చేది కాదు, దాన్ని మీరే సృష్టించుకోవాలి



**వికారాబాద్ జులై16 :** ఇల్లు కట్టేటప్పుడు దేవుడి కోసం ప్రత్యేకంగా పూజా గదిని కేటాయిస్తాం...కాని మనకు జన్మనిచ్చి, పెంచి, నిలబెట్టిన తల్లిదండ్రులకు మాత్రం ఇంట్లో చోటు లేక వృద్ధాశ్రమం వైపు దారి చూపిస్తున్నారని దేవున్ని పూజించడం గొప్పే... కాని దేవుళ్లలాంటి తల్లిదండ్రులను గౌరవించడం అంతకంటే గొప్ప ధర్మం అని వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి అన్నారు. నేడు డే కేర్ సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో సాయి చౌదరి మాట్లాడుతూ, వృద్ధాప్యంలో ఒంటరిగా మిగిలిపోకుండా, ఎవరికీ భారం కాకుండా ఉండాలంటే ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం తొందరపడకండి అని పిల్లలు ఇప్పుడు "దేవుళ్ళలా" కనిపించినప్పటికీ, ఆస్తులను చివరి పైసా వరకు రిజిస్టర్ చేసిన తర్వాత, మీరు ఆ ఇంట్లో "అక్కర్లేని వస్తువు"గా మారవచ్చు, పిల్లలు చెడ్డవారు కాదు, కానీ ప్రపంచం క్రూరమైనది. ప్రతిదీ మీ చేతుల్లోనే ఉంచుకుని జీవించండి అని సాయి చౌదరి అన్నారు. మీ 30 ఏళ్ల పెన్షన్ను మీ పిల్లల చదువుల కోసం ఇచ్చేయకండి. చివరికి, మందులు కొనడానికి మీరు ఆ పిల్లలపైనే ఆధారపడవలసి రావచ్చు. కాబట్టి మీ చివరి పొదుపును కాపాడుకోండి అని, "వాళ్ళు మన పిల్లలు" అని చెబుతూ వారి వ్యక్తిగత జీవితాల్లో జోక్యం చేసుకోకండి. మీరు వారికి మరీ దగ్గరైతే, మీ ప్రేమ వారికి ఒక "ఇబ్బంది"గా మారుతుంది. నిద్రకు మించిన ఔషధం లేదు అని అనవసరమైన నిద్రలేమిని తగ్గించుకుని ప్రశాంతంగా నిద్రపోండి. మీరు అనారోగ్యంతో ఉన్నప్పుడు, మీ బాధను ఎవరూ పంచుకోరు, మీరు దానిని ఒంటరిగానే అనుభవించాలి. ఎవరో ఒకరు ఏదైనా చేస్తారనే అంచనాను తగ్గించుకోవడం అలవాటు చేసుకోండి. మీ నీడ కూడా మిమ్మల్ని విడిచిపెట్టే రోజు వస్తుంది. మరణించడం కూడా ఒంటరితనమే, కాబట్టి ఒంటరిగా సంతోషంగా ఉండటం నేర్చుకోండి. సంతోషం అనేది ఎవరో ఇచ్చేది కాదు, దాన్ని మీరే సృష్టించుకోవాలి! అని వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి అన్నారు.

## బాసర సరస్వతి సన్నిధి లో అలరించిన అష్టావధానం



**బాసర జులై 16;** బాసర సరస్వతి సన్నిధి లో అలరించిన అష్టావధానం మరియు ప్రత్యేక పూజా కార్యక్రమాలు శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి ఆధ్వర్యంలో బాసర క్షేత్రంలోని జ్ఞాన సరస్వతి దేవాలయ సమీపంలో గల శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమ ము కోటి పార్థివశివలింగ శ్రీ మేధా దక్షిణామూర్తి సహిత ద్వాదశ జ్యోతిర్లింగమందిర మాసోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక, ధార్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా దీపారాధన, కలశ స్థాపన ,విఘ్నేశ్వరశ్వర పూజ ,కోటి పార్థివ లింగ , శ్రీ మేధా దక్షిణామూర్తి సహిత ద్వాదశ జ్యోతిర్లింగములకు మహా రుద్రాభిషేకం పుష్పార్చన , బిల్వార్చన , గోపూజ ,గణపతి, నవగ్రహ, రుద్రహోమములు, భూదాన సంకల్ప పూజ, మహా అన్నదానము నిర్వహించారు. .కవితా విద్వన్మణి ,అవధాన విభూషణ విద్వాన్ బైరపనేని పోతురాజు చౌదరి అష్టావధానం చేశారు . పద్యకోకిల ,అభినవ చ్రూళ్ళపిళ్ళ డా..ఓంప్రకాశ్ బోచ్కర్ సంచాలకులు గా,పృచ్ఛకులు గా ..ఆచార్య గొట్లూరి సురేశ్ బాబు(నిషిద్ధాక్షరి).,మైరోళ్ళ అశోక్ గౌడు (సమస్య) ,వల్లంభట్ల వనజ ( దత్తపది).,డా.భోగయ చంద్రశేఖర్ శర్మ (వర్ణన) ,గణపురం రాజేదర్ (ఆశువు ) పేరంసంధ్యారాణి (న్యస్తాక్షరి) దుర్గి శ్రవణ్ కుమార్ శర్మ (ఛందోభాషణం) డాక్టర్ వెంకన్న జ్యోతి (అప్రస్తుత ప్రసంగం) పృ ఛ్ఛకులుగా పాల్గొన్నారు.

## సిద్దాపూర్ డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా అఖిలపక్ష సమావేశం..



**రంగారెడ్డి జిల్లా, జూలై 16 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్దాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డును వ్యతిరేకిస్తూ నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ హాజరయ్యారు. ఈ సందర్భంగా డంపింగ్ యార్డు ఏర్పాటుకు సంబంధించిన జీవో నెం. 641ను వెంటనే రద్దు చేయాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం గత ఏడు రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న బీజేపీ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డికి నిమ్మరసం అందించి దీక్ష విరమింపజేశారు. డంపింగ్ యార్డు వల్ల పరిసర గ్రామాల్లో కాలుష్యం పెరిగి రైతులు, ప్రజల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొంటూ, ప్రతిపాదనను పూర్తిగా ఉపసంహరించుకునే వరకు ఉద్యమం కొనసాగించాలని డీకే అరుణ పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలి

**నాగర్ కర్నూల్ జులై 16 (స్కై న్యూస్)** మునిసిపాలిటీ లోని సర్వేనెంబర్ 367లో నిషేధిత జాబితాలో ఉన్న ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను అడ్డుకొని ప్రజా ఆస్తులను కాపాడాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పృథ్వీరాజ్ డిమాండ్ చేశారు గురువారం ఆర్డీవో అర్చనకు మరియు మునిసిపల్ కార్యాలయం మేనేజర్ వెంకటయ్యకు మరియు తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నెంబర్ 367 లో కొంతమంది ప్రైవేటు వ్యక్తులు అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారని తక్షణమే వాటిని అడ్డుకోవాలని కోరారు. ప్రభుత్వ స్థలాలలో చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న అనేక మంది వ్యాపారులపై ట్రాఫిక్ సమస్య ఉందంటూ వాటిని తొలగించిన మునిసిపల్ అధికారులకు ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ప్రధాన రహదారిపై



పలు ప్రాంతాలలో చిరు వ్యాపారం చేసుకునేందుకు తోపుడుబండ్లను ఏర్పాటు చేసుకున్న వ్యాపారులపై నిర్లక్ష్యంగా దౌర్జన్యం చేస్తూ వాటిని తొలగించాలని బస్టాండ్ సమీపంలో బతుకు బండి లాగేందుకు గుడారాలు వేసుకున్న వాటిని కూడా తొలగించారని మరి అక్రమ నిర్మాణం ఎందుకు



కనిపించడం లేదని నిలదీశారు అన్ని ప్రజా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు జన్ను తదితరులు పాల్గొన్నారు

## సామాజిక-ఆర్థిక అభివృద్ధిలో నాబార్డ్ కీలక పాత్ర పోషిస్తూ దేశ అభివృద్ధికి అండగా నిలుస్తోంది





**జిల్లా కలెక్టర్ ప్రియాంక.**

**నారాయణపేట జూలై 16 (స్కైన్యూస్)** గ్రామీణాభివృద్ధి, వ్యవసాయాభివృద్ధి సమగ్ర సామాజిక-ఆర్థిక అభివృద్ధిలో నాబార్డ్ ఎల్లప్పుడూ కీలక పాత్ర పోషిస్తూ దేశ అభివృద్ధికి అండగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రీఫైనాన్సింగ్, రైతులకు ఆర్థిక సహాయం, మహిళా సంఘాలకు ఫైనాన్షియల్ సపోర్ట్, నేచురల్ ఫార్మింగ్ ప్రోత్సాహం వంటి అనేక రంగాల్లో నాబార్డ్ ఎంతో విశేషమైన సేవలు అందిస్తోందన్నారు. నా బార్డ్ డే సందర్భంగా గురువారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రంలో ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నారాయణపేట జిల్లాలో కూడా నాబార్డ్ ఇటీవల తన కార్యకలాపాలను మరింత విస్తరించడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. మనలాంటి గ్రామీణ జిల్లా అభివృద్ధికి నాబార్డ్ వంటి సంస్థలు చేరువ కావడం ఎంతో అవసరం అని తెలిపారు. స్వయం సహాయక సంఘాల (రాగం+ం) సభ్యులు నాబార్డ్ అందిస్తున్న అభివృద్ధి అవకాశాలు, పథకాలను పూర్తిగా సద్వినియోగం చేసుకుని తమ జీవనోపాధిని మరింత మెరుగుపరచుకోవాలని ఆమె సూచించారు. దేశంలో ఎన్నో ఆర్థిక సంస్థలు ఉన్నప్పటికీ, గత 45 సంవత్సరాలుగా గ్రామీణ ప్రజలకు నమ్మకమైన భాగస్వామిగా నాబార్డ్ సేవలందిస్తోందన్నారు. జిల్లా అభివృద్ధికి సంబంధించిన ఏ సమావేశం జరిగినా, జిల్లా కలెక్టర్ పిలుపు వచ్చిన వెంటనే స్పందిస్తూ, "మేము సిద్ధంగా ఉన్నాం... అవసరమైతే డీపీఆర్‌లు తయారు చేస్తాం... మా వద్ద నిధులు ఉన్నాయి... జిల్లాకు అవసరమైన సహకారం అందిస్తాం" అనే సానుకూల దృక్పథంతో నాబార్డ్ అధికారులు ఎప్పుడూ ముందుంటున్నారని ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఈ సహకారం మరింత బలపడాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నానని అన్నారు. ముఖ్యంగా మన జిల్లా మహిళలకు నా బార్డ్ సంస్థలు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నప్పుడు, మనం కూడా ముందుకు రావాలని, మనం ఏం చేయగలం? మన గ్రామాల్లో ఏ అవకాశాలు ఉన్నాయి? ఏ వ్యాపారాలు ప్రారంభించవచ్చు? అనే విషయాల్లో ధైర్యంగా ముందుకు రావాలని మహిళా సంఘాల సభ్యులకు ఆమె సూచించారు. సంఘాలతో నిరంతరం అనుసంధానంగా ఉండాలని, రుణం తీసుకోవడమే కాకుండా ఆ రుణాన్ని సరైన విధంగా ఉపయోగించి మరింత ఆదాయం వచ్చేలా వ్యాపారాన్ని విస్తరించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సబ్సిడీలు, ఇతర అవకాశాలను కూడా సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. నా బార్డ్ అందించబోయే ప్రెజెంటేషన్‌లో కూడా ఈ అంశాల గురించి వివరంగా తెలియజేస్తారనీ, అందరూ శ్రద్ధగా విని, ఎలాంటి సహాయం అవసరమైనా నాబార్డ్ సంస్థ ద్వారా, అలాగే సంబంధిత ప్రభుత్వ శాఖల ద్వారా తాము ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటామని కలెక్టర్ భరోసా ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం "కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలి" అనే లక్ష్యంతో పనిచేస్తోందనీ, అలాగే నారాయణపేటను ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని, ఆ మహత్తర లక్ష్య సాధనలో నాబార్డ్ తన సహకారం, మార్గదర్శకత్వాన్ని మరింతగా అందించాలని, ఆ లక్ష్య సాధనలో మనమందరం భాగస్వాములు కావాలని రాబోయే రోజుల్లో కూడా ఇదే ఉత్సాహంతో, చురుకుదనంతో ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం స్వయం సహాయక సంఘాల బలోపేతం మహిళా పారిశ్రామిక వేత్తల అభివృద్ధి విజయ గాథల గురించి ట్రైనీ శ్రీనివాస్ వివరించారు. ఈ కార్యక్రమంలో డీ ఆర్డీవో వెంకట్ రాములు, నాబార్డు డీ డీ మహేందర్ బాబు, ఎల్ డి ఎం విజయ్ కుమార్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్, ఉద్యాన శాఖ జిల్లా అధికారి సాయిబాబా, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి, కార్యదర్శి పద్మమ్మ, కోశాధికారి అంజమ్మ, మున్సిపల్ కమిషనర్ శంకర్, డీ పీ ఎం లు, ఏ పీ ఎం లు, తదితరులు పాల్గొన్నారు.

## కిషన్‌నగర్ పాఠశాలకు నూతన భవనం మంజూరు చేస్తాం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**రంగారెడ్డి జిల్లా, జూలై 16 (స్కై న్యూస్):** కిషన్‌నగర్ గ్రామ ప్రభుత్వ పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిసి నూతన భవనం మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. వినతిపై స్పందించిన ఎమ్మెల్యే, త్వరలోనే పాఠశాలకు కొత్త భవనం మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అవసరమైన ప్రతిపాదనలను పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో మనోహర్, ఉపసర్పంచ్ ముక్కుపోగుల ప్రకాష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కట్టా వెంకటేష్ గౌడ్, వార్డు సభ్యులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## పాపన్నపేట పాఠశాలలో కథక్ నృత్య ప్రదర్శన..




**పాపన్నపేట: జులై 16 (వార్తతరంగాలు):** భారతీయ శాస్త్రీయ సంగీతం, నృత్యం, సంస్కృతి, వారసత్వాన్ని యువతకు చేరవేసి వాటి పట్ల ఆసక్తిని పెంపొందించే లక్ష్యంతో స్పిక్ మెకే సంస్థ పనిచేస్తుందని కథక్ కళాకారిణి అనిష్క అగర్వాల్ వెల్లడించారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో పాపన్నపేట ఉన్నత కేజీబీవీ పాఠశాలల్లో కథక్ నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కథక్ కళాకారిణి అన్షికా అగర్వాల్ కథక్ నృత్య చరిత్ర, సంప్రదాయం, అభినయం, తాళం, లయ, హస్తముద్రలు, పాద విన్యాసాల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం ప్రత్యక్ష నృత్య ప్రదర్శనతో విద్యార్థులను ఆకట్టుకుని, భారతీయ శాస్త్రీయ కళల విశిష్టతను తెలియజేశారు. కళల ద్వారా క్రమశిక్షణ, ఏకాగ్రత, సృజనాత్మకత, భారతీయ సంస్కృతి పట్ల గౌరవం పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్పిక్ మెకే వాలంటీర్ కార్తిక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుమహేశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత కంప్యూటర్ శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ప్రియాంక**

**నారాయణపేట జూలై 16 (స్కై న్యూస్)** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అన్నారు. బేటీ బచావో – బేటీ పడావో పథకంలో భాగంగా జిల్లా కేంద్రంలోని సత్య సాయి కాలనీ లో ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా శిక్షణ కు వచ్చిన విద్యార్థినులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో కంప్యూటర్ విద్యకు ఎంతో ప్రాధాన్యం ఉందని తెలిపారు. అందరూ సెల్ ఫోన్ లో చాట్ జీపీటీ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలని, ఇప్పుడు అదే వర్డ్ డాక్యుమెంట్‌ను కూడా ఇది తయారు చేసి ఇస్తుందన్నారు. మనం ఏదైనా సమాచారం కోసం టైప్ చేసి రాయడానికి సమయం తీసుకునేలోపే, అడిగిన సమాచారాన్ని సిద్ధం చేసి అందిస్తుందన్నారు. ప్రస్తుతం టెక్నాలజీ అంత ముందుకు వెళ్లిందనీ, ఈ బేసిక్స్‌తో పాటు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ నేర్చుకోవడం కూడా అంత కష్టమేమీ కాదన్నారు.





శిక్షణలో ఇవన్నీ నేర్చుకోవాలని,తర్వాతి క్లాస్‌లో మీరు ఇవన్నీ చేయగలుగుతున్నారా ? లేదా చూస్తాననీ ఆమె చెప్పారు. ప్రాక్టీస్ చేయడం ద్వారా కొత్త విషయాలు నేర్చుకోవడమే కాకుండా, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీని కూడా ఉపయోగించిన వారవుతారనీ ఆమె తెలిపారు. అందరూ తప్పనిసరిగా డిగ్రీ పూర్తి చేయాలని, ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లు కూడా చాలా వస్తున్నాయనీ, ప్రభుత్వ ఉద్యోగాలకు మాత్రమే కాకుండా, ప్రైవేట్ ఉద్యోగాలకు కూడా తప్పకుండా అప్లై చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ రాజేందర్ గౌడ్, వార్డు కౌన్సిలర్ కందేన్ పల్లి సత్యమ్మ, డీ డబ్ల్యు ఓ కార్యాలయ ఉద్యోగులు, కంప్యూటర్ శిక్షకులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రియాంక**

**నారాయణపేట జూలై 16 (స్కైన్యూస్)** అర్హులైన లబ్ధిదారులకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ వీసీ హాల్ లో పీ ఎం ఎఫ్ ఎం ఈ, పీఎం విశ్వకర్మ పథకాల కింద తిరస్కరించబడిన దరఖాస్తులపై కలెక్టర్ బ్యాంకర్ల తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... ఎస్‌బీఐ శాఖలలో తిరస్కరణలు (=వయవఖ్షిఆశీఅం) అధికంగా ఉన్నాయని తెలిపారు. అన్ని దరఖాస్తులను స్పష్టంగా పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇతర బ్యాంకులు రుణాలు మంజూరు చేస్తున్నప్పటికీ, ఎస్‌బీఐలో మాత్రమే ఎక్కువ తిరస్కరణలు నమోదవుతున్నాయని పేర్కొన్నారు. ఈ విషయంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (రాణవీ) సమన్వయం చేసి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. వివిధ బ్యాంకులకు కేటాయించిన పీఎం విశ్వకర్మ దరఖాస్తులను బ్యాంకుల



వారీగా సమీక్షించి, అర్హులైన వారికి రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. బ్యాంకుల వారీగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ రుణాల వివరాలను ఆ కార్పొరేషన్ ఈ డీ అబ్దుల్ ఖలీల్ సమావేశంలో వివరించగా, పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. బ్యాంకర్లు, ఏపీఎంలు, డీపీఎంలు పరస్పర సమన్వయంతో పనిచేసి, ఎలాంటి గ్యాప్‌లు లేకుండా అన్ని పెండింగ్ అంశాలను పరిష్కరించాలని ఆమె సూచించారు. పీ ఎం డీ డి కే వై కార్యక్రమంపై ప్రస్తుతం ప్రత్యేక సమీక్ష జరుగుతోందని, ఢిల్లీ నుంచి ప్రత్యేక అధికారి కూడా సమీక్ష నిర్వహిస్తున్నందున, లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని తెలిపారు. బ్యాంకులు ఆమోదించిన రుణాలను వీలైనంత త్వరగా గ్రౌండింగ్ చేయాలని, ఆగస్టు 15 న చివరి గడువుగా నిర్దేశించినందున, అప్పటిలోగా 100 శాతం గ్రౌండింగ్ పూర్తి చేయాలని సూచించారు. అన్ని పథకాలలో లక్ష్యాలను 100 శాతం సాధించే దిశగా బ్యాంకర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. స్త్రీ నిధి రుణాలు, స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలను కూడా క్రమం తప్పకుండా సమీక్షించి, పురోగతిని వేగవంతం చేయాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో డీ ఆర్డీ ఓ వెంకట్ రాములు, ఎల్ డీ ఎం విజయ్ కుమార్, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్, మున్సిపాల్టీ కమిషనర్ శంకర్, వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మార్క్ 'ఎడ్యుకేషన్ జిహాద్' పై

# సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఫైర్.**

**హైద్రాబాద్ జులై 16:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో 'ఎడ్యుకేషన్ జిహాద్' తారాస్థాయికి చేరిందని, హైదరాబాద్ ఓల్డ్ సిటీ పరిధిలోని సైదాబాద్‌లోని సక్సెస్ స్కూల్‌లో జరిగిన ఘటన దీనికి ప్రత్యక్ష నిదర్శనమని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్న ఒక హిందూ విద్యార్థిని చేత కల్మా చదివించి, హోం వర్క్‌గా కల్మా మరియు 'సూరాఅల్-ఫాతిహా'లను నేర్చుకుని, పుస్తకాల్లో రాసుకుని ఇంటికి తీసుకువెళ్లాలని పాఠశాల యాజమాన్యం ఆదేశించడం అత్యంత ఆందోళనకరమని ఆయన ఖండించారు. ఈ దుశ్చర్యకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డియే పూర్తి బాధ్యత వహించాలని, "కాంగ్రెస్ అంటే ముస్లింలు.. ముస్లింలు అంటే కాంగ్రెస్" అంటూ ఆయన చేసిన ఓటు బ్యాంకు, ముస్లిం సంతుష్టీకరణ రాజకీయాల వల్లే ఇలాంటి తీవ్రవాద ఆలోచనలు ఉన్న శక్తులకు తెగింపు పెరిగిందని రాంచందర్ రావు మండిపడ్డారు. తన రెండవ తరగతి బిడ్డ చేత బలవంతంగా కల్మా రాయించడాన్ని గమనించి, ధైర్యంగా పాఠశాల యాజమాన్యాన్ని నిలదీసిన ఆ



చిన్నారి తల్లి సాహసాన్ని తాను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని రాంచందర్ రావు పేర్కొన్నారు. ఇంతటి తీవ్రమైన ఉదంతం వెలుగులోకి వచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యాశాఖ సదరు పాఠశాల యాజమాన్యంపై ఇప్పటివరకు ఎలాంటి కఠినమైన చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు. కేవలం ఒక ముస్లిం టీచర్‌ను బాధ్యత నుంచి తప్పిస్తే సరిపోదని, ఈ ఘటనకు పూర్తి బాధ్యత స్కూల్ మేనేజ్‌మెంట్‌దేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనలో హిందువుల పరిస్థితి ఎంత దయనీయంగా మారిందో చెప్పడానికి ఈ ఘటనే ఉదాహరణని, హిందూ విద్యార్థులు మరియు వారి కుటుంబాల భద్రత, ఆత్మగౌరవంపై కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా కళ్ళు మూసుకుని వ్యవహరిస్తోందని ఆయన మండిపడ్డారు. హిందూ విద్యార్థులపై వారి మతానికి సంబంధం లేని ప్రార్థనలు, కల్మాలు బలవంతంగా రుద్దడం ఏమాత్రం సహించబోమని, కొన్ని కాన్వెంట్ స్కూళ్లలో హిందూ విద్యార్థులు బొట్టు పెట్టుకుని రాకూడదని ఒత్తిడి చేస్తూ మతాచారాలకు దూరం చేసే కుట్రలు జరుగుతున్నాయని రాంచందర్ రావు ఆరోపించారు. విద్యా సంస్థలు విద్యను అందించాలి తప్ప, విద్యార్థులపై ఏ మతాన్నీ రుద్దే హక్కు ఎవరికీ లేదని, ప్రతి విద్యార్థి రాజ్యాంగ హక్కును గౌరవించాల్సిన బాధ్యత పాఠశాలలపై ఉందన్నారు. ఈ 'ఎడ్యుకేషన్ జిహాద్' ఉదంతాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నిష్పాక్షికమైన, సమగ్రమైన దర్యాప్తు జరిపి, పాఠశాల యాజమాన్యంతో పాటు ఈ ఘటనకు కారకులైన ప్రతి ఒక్కరిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఆ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని ఎన్. రాంచందర్ రావు డిమాండ్ చేశారు.

# చిన్న కోతతోనే గుండె శస్త్రచికిత్స..

**రోగులకు త్వరితగతిన కోలుకునే అవకాశం**

**మినిమల్లీ ఇన్వాసివ్, రోబోటిక్ కార్డియాక్ సర్జరీపై అవగాహన కల్పించిన డా. సత్య శ్రీధర్ కాలే**

**మహబూబ్‌నగర్, జూలై 15 (స్కైన్యూస్ ):** గుండె శస్త్రచికిత్స అంటే పెద్ద కోత, అధిక రక్తస్రావం, తీవ్రమైన నొప్పి, ఎక్కువ రోజులు ఆసుపత్రిలో ఉండాల్సి వస్తుందనే అభిప్రాయం ఇప్పటికీ చాలామందిలో ఉందని, అయితే ఆధునిక వైద్య సాంకేతికతతో ఆ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్ యూనిట్ సీనియర్ కన్సల్టెంట్ కార్డియోవాస్కులర్ అండ్ థొరాసిక్ సర్జన్ డా. సత్య శ్రీధర్ కాలే తెలిపారు. బుధవారం మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం మినిమల్లీ ఇన్వాసివ్ కార్డియాక్ సర్జరీ (ఎంఐసీఎస్), రోబోటిక్ కార్డియాక్ సర్జరీ ద్వారా అత్యంత సురక్షితంగా, కచ్చితత్వంతో గుండె శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామని చెప్పారు. సాంప్రదాయ ఓపెన్ హార్ట్ సర్జరీలో ఛాతీ ఎముకను పూర్తిగా తెరవాల్సి వస్తుందని, అయితే మినిమల్లీ ఇన్వాసివ్ విధానంలో చిన్న కోతల ద్వారానే శస్త్రచికిత్స పూర్తి చేయవచ్చని వివరించారు. దీంతో రక్తస్రావం, శస్త్రచికిత్స అనంతర నొప్పి, ఇన్ఫెక్షన్ ప్రమాదం తగ్గడంతో పాటు




ఐసీయూ, ఆసుపత్రిలో గడపాల్సిన రోజుల సంఖ్య కూడా గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. రోబోటిక్ కార్డియాక్ సర్జరీలో అత్యాధునిక రోబోటిక్ వ్యవస్థల సహాయంతో అత్యంత సూక్ష్మమైన కదలికలను కూడా ఖచ్చితంగా నియంత్రించవచ్చని, క్లిష్టమైన గుండె శస్త్రచికిత్సలను మరింత సురక్షితంగా నిర్వహించేందుకు ఈ సాంకేతికత దోహదపడుతోందని పేర్కొన్నారు. మిట్రల్ వాల్వ్, ట్రైకస్పిడ్ వాల్వ్ సమస్యలు, గుండెలో రంధ్రాలు (ఏఎస్‌డీ), ఎంపిక చేసిన బైపాస్ శస్త్రచికిత్సలు, గుండెలోని కొన్ని కణితులకు ఈ ఆధునిక విధానాలు విజయవంతంగా ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ఈ శస్త్రచికిత్సలు చేయించుకున్న రోగులు తక్కువ సమయంలోనే కోలుకుని తమ సాధారణ జీవన విధానానికి తిరిగి చేరుకుంటున్నారని తెలిపారు. ఛాతి నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, నడిచినప్పుడు ఆయాసం, గుండెదడ, కాళ్ల వాపు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే గుండె నిపుణులను సంప్రదించాలని డా. సత్య శ్రీధర్ కాలే సూచించారు. ప్రారంభ దశలోనే వ్యాధిని గుర్తించి చికిత్స తీసుకుంటే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని అన్నారు. యశోద హాస్పిటల్స్ సికింద్రాబాద్ యూనిట్‌లో ప్రపంచ స్థాయి వైద్య సాంకేతికత, రోబోటిక్ శస్త్రచికిత్స సదుపాయాలు, అనుభవజ్ఞులైన కార్డియాక్ సర్జన్లు, కార్డియాలజిస్టులు, అనస్థీషియా నిపుణులు, ప్రత్యేక శిక్షణ పొందిన నర్సింగ్ బృందంతో గుండె చికిత్సలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్స్ మార్కె

# సిద్దాపూర్ డంపింగ్ యార్డును రద్దు చేయాలి

**పౌర హక్కుల సంఘం..**

**రంగారెడ్డి జిల్లా, జూలై 16 (స్కై న్యూస్):** కొత్తూరు మండలం సిద్దాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డును వెంటనే రద్దు చేసి, జీవో నెం. 641ను ఉపసంహరించుకోవాలని తెలంగాణ పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణరావు డిమాండ్ చేశారు. సిద్దాపూర్ గ్రామంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర కమిటీ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నాయకులు గ్రామస్తులు, గిరిజనులతో కలిసి సమావేశమై పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ, డంపింగ్ యార్డు ఏర్పాటు వల్ల ఏడు మండలాల పరిధిలోని సుమారు 50 గ్రామాల ఆరు లక్షల మంది ప్రజలు కాలుష్య ప్రభావానికి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. డంపింగ్ యార్డు వల్ల భూగర్భ జలాలు, చెరువులు కలుషితమై వ్యవసాయం, పాడి పరిశ్రమ, ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల జీవించే హక్కును పరిరక్షించాలంటే ప్రభుత్వం జీవో 641ను వెంటనే రద్దు చేసి డంపింగ్ యార్డు ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం సహాయ కార్యదర్శి తిరుమలయ్య, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాలాల్ నాయక్‌తో పాటు పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# సిద్ధాపూర్ డంపింగ్ యార్డు బాధితులను ఆదుకోవాలి..

**డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ ఎమ్మే సత్యనారాయణ**

**రంగారెడ్డి జిల్లా, జూలై 16 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం లోని సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డు నిర్మాణాన్ని నిలిపివేసి, బాధిత గ్రామ ప్రజలను ఆదుకోవాలని డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట సమితి సభ్యులు మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణను కోరారు. సిద్ధాపూర్ పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పోరాట





సమితి చైర్మన్ ఎమ్మే సత్యనారాయణ మాట్లాడుతూ, డంపింగ్ యార్డుకు సంబంధించిన జీవోను రద్దు చేసి నిర్మాణాన్ని నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీకి వినతిపత్రం అందజేశారు. డంపింగ్ యార్డు వల్ల ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, వ్యవసాయ భూములు తీవ్రంగా ప్రభావితమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాంబాల్ నాయక్, అందే బాబయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, వడ్డే బాలయ్య, బొజ్జ శ్రీనివాస్ రెడ్డి, మిట్టు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అమరవీరుల స్థూపం ఆవిష్కరణ పోస్టర్ విడుదల..

**రంగారెడ్డి జిల్లా, జూలై 16 (స్కై న్యూస్):** షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ (టీ-జేఏసీ) ఆధ్వర్యంలో ఈ నెల 19న జరగనున్న తెలంగాణ అమరవీరుల స్థూపం ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్, మాజీ జడ్పీటీసీ వెంకట్రాం రెడ్డి, గిరిజన ఆదివాసి రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు నాయక్, జేఏసీ నేతలు జనార్ధన్, టీ. కరణాకర్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కీ.శే. తుంపాల వీరాచార్యులు శత జయంతి

**హైద్రాబాద్ జులై 16;** కీ. శే. తుంపాల వీరాచార్యులు (విశ్రాంత తహసిల్దార్) శత జయంతి మహోత్సవం సందర్భంగా మరియు తల్లిగారు కీ. శే. సత్యవతి జ్ఞాపకార్థం, వారి మీద తమకు ఉన్న ప్రేమ అభిమానాలు మరియు గౌరవంతో హైదరాబాద్ బేగంపేట్ లో ఉన్న దేవనార్ స్కూల్ ఆఫ్ బ్లైండ్ లో ఆశ్రయం పొందుతున్న 450 మంది విద్యార్థులకు అన్నదానం చేసినట్లు పారిశ్రామికవేత్త, విశ్వకర్మ ఫౌండేషన్ అండ్ సేవా ట్రస్ట్ మరియు విశ్వకర్మ ఆర్ట్ ఫౌండేషన్ సేవా సంస్థల అధ్యక్షులు డాక్టర్ తుంపాల వెంకటేశ్వరరావు తెలియజేశారుఈ సేవ కార్యక్రమాన్ని తమసోదరులుతుంపల గున్నేశ్వరరావు, అప్పారావు, ఈశ్వరరావు, శివప్రసాద్, సోదరీమణులు నాగులకొండ నాగలక్ష్మి, చేబోలు కుసుమకుమారి, కోడళ్లు రామలక్ష్మి, అన్నపూర్ణ సుశీల విజయ, పద్మావతి, అల్లుళ్ళు నాగులకొండ అశోక్ బాబు, చేబోలు హరినాథ శాస్త్రి సంయుక్తంగా నిర్వహించినట్లు వెంకటేశ్వరరావు తెలిపారు



# పగుడాకుల శ్రీనివాస్ ను పరామర్శించిన ఎంపీ అరుణ

**నారాయణపేట జూలై 16: (స్కైన్యూస్)** నారాయణపేట జిల్లా మాజీ అధ్యక్షులు, సంగారెడ్డి జిల్లా బీజేపీ ఇంచార్జ్ పగడాకుల శ్రీనివాస్ మాతృమూర్తి పగడాకుల వెంకటమ్మ మరణవార్త తెలుసుకొని, నారాయణపేట జిల్లా మండల కోటకొండ లోనీ వారి నివాసానికి బుధవారం రాత్రి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని,చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులు అర్పించారు. శ్రీనివాస్ ను పరామర్శించారు.



# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో డీఎస్పీ ని కలిసిన జర్నలిస్టులు



**మహబూబ్ నగర్, జులై 16(స్కైన్యూస్ )**జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పలువురు జర్నలిస్టులను ముందస్తుగా పోలీసులు అదుపులో తీసుకోవడ శీ పై నిరసన వ్యక్తం చేసిన జర్నలిస్టులు..గతంలో ఎన్నడూ లేని విధంగా పాలమూరుకు ముఖ్యమంత్రి ఇతర మంత్రులు పర్యటన చేసిన సందర్భంలో పోలీసులు జర్నలిస్టులకు ఫోన్ చేసి పోలీస్టేషన్లకు పిలిపిస్తున్నారు.. జర్నలిస్టులు ప్రభుత్వనికి సంబంధించిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ముందుంటారు.. పాలమూరులో గతంలో ఎన్నడు ముఖ్యమంత్రుల పర్యటనలను జర్నలిస్టులు అడ్డుకున్న దాఖలాలు లేవు.. అలాంటిది ఈ మధ్యకాలంలో ముందస్తుగా అదుపులోకి తీసుకోవడాన్ని జర్నలిస్టులంతా తీవ్రంగా ఖండిస్తూ డిఎస్పీకి ఈ విషయాలను వివరించడం జరిగింది.. అధికారులతో మాట్లాడి సదరు జర్నలిస్టుల పేర్లను జాబితాలో తొలగించేలా చర్యలు తీసుకుంటామని డిఎస్పి హామీ ఇవ్వడం జరిగింది.. ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నరేంద్ర చారి నరేందర్ గౌడ్.. ఉపాధ్యక్షులు చింతకాయల వెంకటేష్.. ఆంధ్రజ్యోతి బ్యూరో ఇన్చార్జి రవీందర్ రెడ్డి.. సాక్షి బ్యూరో ఇన్చార్జి కిషోర్ కుమార్.. ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇంచార్జ్ తిరుపతయ్య గౌడ్.. సినియర్ జర్నలిస్టులు బండి విజయకుమార్ ..మంగళగిరి యాదగిరి ..జెమినీ శేఖర్... సతీష్ కుమార్, రవికుమార్.. రఫీ.. విద్యాసాగర్, గోపాల్, పసూపుల శ్రీనివాస్, అరగిద్ద అనిల్ కుమార్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు..

## SIR విషయంలో నిర్లక్ష్యం వద్దు

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం



**మహబూబ్ నగర్ జులై 16(స్కైన్యూస్ )** నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ూ×= విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం లేదా అలసత్వం వహించరాదని స్పష్టం చేశారు. బూత్ స్థాయిలో ఒక్క ఓటరుకూడా నష్టపోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు అవసరమైన సహాయం అందించాలని ఆయన సూచించారు. "సమయం ఉంది కదా అని అలసత్వం వహిస్తే ఓట్లు కోల్పోయే ప్రమాదం ఉంది" అని హెచ్చరించారు. అత్యధిక శాతం ూ×= ప్రక్రియ పూర్తి చేసిన సయ్యద్ ముస్తాక్ అలి ని ఆయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శులు సాయి బాబా, రాములు యాదవ్, మైనారిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫయాజ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యానిర్వాహక అధ్యక్షులు అజ్మత్ అలి, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అవేజ్ , వివిధ డివిజన్ల కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

### హైదరాబాద్ యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ యూనిట్ ఆధ్వర్యంలో....

# బ్రేక్యల్ ప్లెక్సస్ ఇంజూరి పై అవగాహన

పాల్గొన్న ప్లాస్టిక్ సర్జన్ డా. పి. ప్రకాష్

**మహబూబ్ నగర్, జులై 26(స్కైన్యూస్ ):**బ్రేక్యల్ ప్లెక్సస్ ఇంజూరి పై గురువారం స్థానిక ప్రెస్ క్లాబ్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బ్రేక్యల్ ప్లేసెస్ ఇంజురీ అంటే చేతికి సరఫరా చేసే నరాలు దెబ్బ తినటం. యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ బ్రాంచ్లో పని చేస్తున్న డాక్టర్ పి ప్రకాష్ (ప్లాస్టిక్ అండ్ రికాన్స్ట్రక్టివ్ సర్జన్, బ్రేకెల్ ప్లేసెస్ సర్జన్) ఈ బ్రేకఅల్ ప్లేసెస్ ఇంజురీ లో చైతి నరాలు దెబ్బతినటానికి రకరకాల కారణాలు ఉంటాయి. అందులో ముఖ్యంగా రోడ్డు ట్రాఫిక్ యాక్సిడెంట్స్ వలన ఈ ఇంజురీ అవడం చాలా సాధారణం.ముఖ్యంగా ఈ నరాల ఇంజురీ టీనేజ్ ఇండివిజువల్స్ లో ఎక్కువగా చూస్తుంటాము. ముఖ్యంగా 2 వీలర్ బైక్ రైడింగ్ లో ఈ విధమైనటువంటి నర్వింజూరి ఎక్కువగా చూస్తుంటాము.ద్విచక్ర వాహనాలు నడిపే వాళ్లలో ఈ ఇంజురీ ఎక్కువగా చూస్తుంటాము. ఇలా నరాలు దెబ్బతిన్న వ్యక్తులు సరియైన చికిత్స అవగాహన లేకపోవడం వలన వైద్యుని కలిసే సమయము చాలా జాప్యం అవుతుంది. దానివలన సరియైన సమయంలో సరైన నరాలకి సంబంధించిన సర్జరీ చేయడంలో దానికి సంబంధించిన ఔట్కం రిజల్ట్స్ రావడంలో చాలా తేడా ఉంటుంది. అంటే ఇలాంటి నరాలు దెబ్బతిన్న వ్యక్తులు సరైన సమయంలో సరైన వైద్యున్ని సంప్రదించి తగిన వైద్య చికిత్స తీసుకోవలెను. ఇలాంటి బ్రేకెల్ ప్లేసెస్ ఇంజురీ అయిన వ్యక్తులలో లక్షణాలు




ఎలా ఉంటాయి అంటే చేతిలో కదలికలు ఉండకపోవడం మరియు చేతిలో స్పర్శ లేకపోవడం దాని వలన చేయి చచ్చుబడినట్టుగా ఉండడం లేదా భుజము భాగం పని చేయకపోవడం లేదా మోచేయి (ఎల్బో) మాత్రమే పని చేయకపోవడం లేదా పూర్తిగా భుజం నుంచి చేతి వరకు పని చేయకపోవడం లాంటి రకరకాల ఇబ్బందులతో నరాల తీవ్రతని బట్టి లక్షణాలు ఉంటాయి. ఇలాంటి లక్షణాలు ఉన్న వ్యక్తులు చేతి కదలికలు లేకపోవడం స్పర్శ లేకపోవడం చచ్చుబడి పోయినట్లుగా ఉండడం ఉన్నప్పుడు చాలామంది తగిన వైద్యుని సంప్రదించడం లో జాప్యం చేయడం వలన మరియు ఫిజియోథెరపీ చేస్తూ తగిన వైద్యం తీసుకోకపోవడం వలన సరియైన సమయంలో సరైన వైద్యం తీసుకోకపోవడం వలన తగినంత రిజల్ట్స్ చూడలేకపోతుంటాం. ఇలా చేతి నరాలు దెబ్బతిన్నప్పుడు బ్రేకఅల్ ప్లేసెస్ సర్జన్స్ ని కలిసి నరాలకు సంబంధించి తగిన వైద్యం పొందితే సరైన సమయంలో తిరిగి చేతికి కదలికలు మరియు స్పర్శ రావడంతో తన పనులు తను స్వతహాగా చేసుకునే స్థితికి తీసుకురావచ్చు. చికిత్సలో భాగంగా దెబ్బతిన్న నరాలకి ఆపరేషన్ ద్వారా నరాలని తెగిన నరాలని జోడించడం కానీ లేదా తగిన నరాలకి వేరే నరాలను జోడించడం కానీ లేదా కండరాలను జోడించడం వల్ల కానీ లేదా టెండన్ ట్రాన్స్ఫర్ అనే సర్జరీ ద్వారా నరాల తీవ్రతను బట్టి ఏ సమయంలో దెబ్బతిన్న నరాల కాలపరిమితి బట్టి పైన చెప్పబడిన సర్జరీలు చేస్తే తిరిగి నార్మల్ స్థితికి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి బ్రేక్యల్ ప్లేసెస్ ఇంజురీ అనే చేతికి సరఫరా చేసే నరాల వీక్నెస్ నుంచి పూర్తిగా నార్మల్ స్థితికి రావడానికి తగిన సమయంలో తగిన వైద్యున్ని సంప్రదించి రికవరీ రావడానికి ఆస్కారం ఉంటుంది. కాబట్టి ఇలాంటి బ్రేకెల్ ప్లేసెస్ ఇంజురీ అయినా వ్యక్తులు తగిన వైద్యుని సంప్రదించి అంటే బ్రేక్యల్ ప్లేసెస్ సర్జన్ ని సంప్రదించి తగిన వైద్యం తీసుకొని నార్మల్ స్థితికి రావాలని కోరుకోవడం. ఈ సదస్సులో ప్రముఖ వైద్యులు డాక్టర్ పి ప్రకాష్ (ప్లాస్టిక్ అండ్ రికాన్స్ట్రక్టివ్ సర్జన్, బ్రేకెల్ ప్లేసెస్ సర్జన్) యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ బ్రాంచ్ హైదరాబాద్ పాల్గొని పై పేర్కొన్న బ్రేకల్ ప్లేసెస్ ఇంజురీపై అవగాహన కల్పించనున్నారు.

# జిల్లా ఫార్మసీ అధికారులతో సమీక్ష సమావేశం

డాక్టర్ తుకారామ్ రాథోడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

**పాల్వంచ జూలై 16( స్కై న్యూస్):** డాక్టర్ తుకారామ్ రాథోడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో జిల్లా ఫార్మసీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఈ-ఔషధి పోర్టల్ నిర్వహణ, పి-ఫారమ్ నమోదు, ఔషధాల నిల్వలు, పంపిణీ, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఔషధాల నిల్వలు, జారీ వివరాలను ఎప్పటికప్పుడు ఈ-ఔషధి పోర్టల్లో నమోదు చేయాలని, పి-ఫారమ్లను నిర్దేశిత గడువులో పూర్తి చేసి సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశించారు.ఈ సందర్భంగా ప్రజలకు ప్రభుత్వ ఆరోగ్య సంస్థల్లో అందుబాటులో ఉన్న అల్లోపతి వైద్య సేవలపై అవగాహన కల్పించడంతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలి, యోగా, నేచురోపతి వంటి ప్రకృతి వైద్య విధానాల



ప్రయోజనాలపై కూడా విస్తృతంగా అవగాహన కల్పించాలని ఫార్మసీ అధికారులకు సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన ఔషధ సేవలు అందేలా కృషి చేయాలని, అత్యవసర మందుల కొరత లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ఔషధాల నిల్వలు రికార్డులను



ఎప్పటికప్పుడు నవీకరిస్తూ సక్రమంగా నిర్వహించాలని డాక్టర్ తుకారామ్ రాథోడ్ తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో డా. టి. ప్రతాప్, ప్రోగ్రామ్ ఆఫీసర్ (సీహెచ్ఐ) జిల్లా ఫార్మసీ అధికారులు పాల్గొన్నారు.

### నారాయణపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

# ప్రతిభా పురస్కారాల సన్మానం

**నారాయణపేట జూలై 16 (స్కై న్యూస్)** నారాయణపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల ప్రతిభా పురస్కారాల సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. గత విద్యాసంవత్సరంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో అత్యుత్తమ మార్కులు సాధించిన టాపర్లకు, అలాగే ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకొని టీటీసీ (ఋజ) ప్రవేశ పరీక్షలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఈ సందర్భంగా ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అడిషనల్ ఎస్పీ విచ్చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ మరియు జిల్లా అధికారి ఎ సుదర్శన్ రావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.విద్యార్థులకు ప్రోత్సాహం - బహుమతుల ప్రదానంకార్యక్రమంలో భాగంగా డాక్టర్ రవీందర్ లకావత్



విద్యార్థులకు మెమెంటోలు, ప్రత్యేక బహుమతులను అందజేసి అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, జీవితంలో స్థిరపడాలనే ఉద్దేశంతో ఈ ప్రోత్సాహక బహుమతులను అందించడం జరిగిందని వారు తెలిపారు.వక్తల సందేశం:స్ఫూర్తిగా నిలవాలి: సన్మానం పొందిన విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకుని, తోటి విద్యార్థులు కూడా రాబోయే ఇంటర్మీడియట్ పరీక్షల్లో మరియు పోటీ పరీక్షల్లో (జశీఎజూవ్ఈఅజవ జుఝఖఎం) అత్యుత్తమ ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు.ఉజ్వల భవిష్యత్తు: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకుంటే వారి భవిష్యత్తు ఎంతో ఉజ్వలంగా ఉంటుందని వక్తలు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జగన్నాథ రథయాత్ర సందర్భంగా ప్రత్యేక పూజలు



**రంగారెడ్డి జిల్లా, జూలై 16 (స్కై న్యూస్):** ప్రపంచ ప్రసిద్ధి చెందిన పూరీ శ్రీ జగన్నాథ రథయాత్ర సందర్భంగా షాద్నగర్ ఆర్టీసీ కాలనీలోని శ్రీ జగన్నాథ స్వామి ఆలయాన్ని బీజేపీ తెలంగాణ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, షాద్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి అందె బాబయ్య సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, జగన్నాథ రథయాత్ర భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయానికి ప్రతీక అని, భక్తుల వద్దకే స్వామివారు విచ్చేసి దర్శనం ఇవ్వడం ఈ మహోత్సవం విశిష్టత అని అన్నారు. దేశంలో ధర్మరక్షణ, సమాజంలో శాంతి, ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని శ్రీ జగన్నాథ స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్ గౌడ్, నరసింహ గౌడ్, మల్చం మురళి, రాట అశోక్, వంశీకృష్ణ, శ్రీనివాసాచారి, మల్చం రాము, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నాగర్‌కర్నూల్ జిల్లాకు నలుగురు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల బదిలీ

**మహబూబ్‌నగర్ జులై 16(స్కైన్యూస్ )** జిల్లాలో గత ఐదేళ్లుగా సేవలందిస్తున్న తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు నలుగురు గురువారం నాగర్‌కర్నూల్ జిల్లాకు బదిలీ అయ్యారు. తెలంగాణ సాంస్కృతిక సారథి రాష్ట్ర కార్యాలయం ఆదేశాల మేరకు ఈ బదిలీలు జరిగాయి. బదిలీపై వెళ్తున్న ఎం. జయప్రకాష్, బైండ్ల లక్ష్మణ్, కె. విజయకాంత్, కె. ఉదయ్‌కుమార్‌లు కలెక్టరేట్‌లోని పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో జిల్లా పౌర సంబంధాల అధికారి పి. శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం డీపీఆర్వో పి. శ్రీనివాస్ వారిని పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డి . పి.ఆర్.ఓ పి. శ్రీనివాస్ మాట్లాడుతూ, గత



ఐదేళ్లుగా ఈ నలుగురు కళాకారులు ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాల ప్రచారంతో పాటు పరిసరాల పరిశుభ్రత, రోడ్డు భద్రత, ఓటరు అవగాహన, బాలకార్మికుల నిర్మూలన, మూఢనమ్మకాల నిర్మూలన తదితర సామాజిక అంశాలపై కూడా వారి ఆటపాటల తో, జానపద కళారూపాల ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించారని కొనియాడారు. ఇదే సేవా స్ఫూర్తితో నాగర్‌కర్నూల్ జిల్లాలో కూడా ప్రజలకు ప్రభుత్వ పథకాలు, సామాజిక అంశాలపై సమర్థవంతంగా అవగాహన కల్పించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తోటి సాంస్కృతిక సారథి కళాకారులు సంతోష్, పద్మ, అశోక్ చారి, ఇతర సిబ్బంది బదిలీపై వెళ్తున్న కళాకారులను పూలదండలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, స్వీట్లు తినిపించి వీడ్కోలు పలికారు.

## కుటుంబ సభ్యుల తో కలిసి ఓటరు నమోదు పత్రం పూర్తి చేసిన ఎస్ ఆర్ రెడ్డి



**నారాయణపేట జూలై 16: (స్కైన్యూస్)** నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి గురువారం ఓటర్ ఎన్యూమరేట్ ఫారాలను భర్తీ చేసి బి ఎల్ ఓ కు అందజేశారు. నారాయ ణపేట నియోజక వర్గంలోనీ కోయిల్ కొండ మండలం తన స్వంత గ్రామం శేరివెంకటపూర్ లో కుటుంబ సమేతంగా కలిసి బి ఎల్ ఓ కు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ ఆర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరు గా నమోదు కావడం ప్రజాస్వామ్యానికి ఎంతో ముఖ్యమని అన్నారు. ఓటరు జాబితాలో పేరు నమోదు, ఎన్యూమరేషన్ దరఖాస్తు ప్రక్రియల్లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని బి ఎల్ ఓ లకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష -2027 దరఖాస్తుల ప్రారంభం

**కొత్తగూడెం జూలై 16 (స్కై న్యూస్ ):**జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష -- 2027 ద్వారా 6వ తరగతిలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.గ్రామీణ వెనుకబడిన ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయాల్లో ప్రవేశాల కోసం ఈ ఎంపిక పరీక్ష నిర్వహించబడుతుంది.అర్హులైన విద్యార్థులు క్రింది అధికారిక వెబ్‌సైట్ల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు:?? https://navodaya.gov.in https://cbseitms.rcil.gov.in/nvs/దరఖాస్తుల చివరి తేదీ: 31 జూలై 2026 ప్రవేశ పరీక్ష తేదీ: 28 నవంబర్ 2026 జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఈ సమాచారాన్ని విద్యార్థులు వారి తల్లిదండ్రులకు విస్తృతంగా తెలియజేయాలని కోరారు.అలాగే గ్రామీణ ప్రాంతాల్లోని అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని జవహర్ నవోదయ విద్యాలయాల్లో ప్రవేశం పొందేందుకు దరఖాస్తు



చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ విజ్ఞప్తి చేసింది.

## లింగారెడ్డిగూడలో విద్యుత్ సమస్యకు పరిష్కారం



**రంగారెడ్డి జిల్లా, జూలై 16 (స్కై న్యూస్):** ఫరూక్‌నగర్ మండలం లింగారెడ్డిగూడ గ్రామంలో గత 15 ఏళ్లుగా కొనసాగుతున్న విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించినట్లు గ్రామస్థులు తెలిపారు. విద్యుత్ లైన్లు లేకపోవడం, లో-వోల్టేజ్ సమస్యపై గ్రామ ప్రజలు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు వినతిపత్రం అందజేయగా, ఆయన విద్యుత్ శాఖ అధికారులను వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్యే సూచనల మేరకు అధికారులు రెండు రోజుల్లోనే కొత్త విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసి లో-వోల్టేజ్ సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. దీంతో గ్రామస్థులు, సర్పంచ్ ఎంసీ ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాము, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు

# సీతమ్మసాగర్-సీతారామ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలి..

**ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలను పుష్కలంగా అందిస్తాం**

**ప్రాజెక్టు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**







**అశ్వాపురం జూలై 16 (స్కై న్యూస్ ):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం సీతమ్మసాగర్ బ్యారేజ్, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రాజెక్టు వ్యూ పాయింట్ నుంచి నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం నీటిపారుదల శాఖ అధికారులు మ్యాప్‌లు, సాంకేతిక నమూనాల ద్వారా బ్యారేజ్, పంప్‌హౌస్‌లు, కాలువలు, విద్యుత్ అనుసంధానం, పంపింగ్ వ్యవస్థ, ఆయకట్టు, ఇప్పటివరకు పూర్తయిన పనులు, మిగిలిన పనులు, అవసరమైన నిధులు తదితర అంశాలను మంత్రులకు వివరించారు.గోదావరి జలాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గోదావరి నదిలో ప్రవహిస్తున్న నీటిని సాధ్యమైనంత మేర పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందన్నారు. అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో గ్రావిటీ ద్వారా, అవసరమైన చోట లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని తరలించేలా ప్రణాళిక అమలు చేస్తున్నట్లు తెలిపారు.జలయజ్ఞం కార్యక్రమంలో భాగంగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో రాజీవ్ సాగర్ ప్రాజెక్టు రూ.1,640 కోట్లతో రెండు లక్షల ఎకరాలకు, ఇందిరా సాగర్ ప్రాజెక్టు రూ.1,680 కోట్లతో మరో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రారంభించబడినట్లు తెలిపారు. మొత్తం సుమారు రూ.3,500 కోట్ల అంచనా వ్యయంతో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ప్రణాళిక రూపొందించబడిందన్నారు.రాష్ట్ర విభజనకు ముందు ఈ రెండు ప్రాజెక్టులపై సుమారు రూ.2,000 కోట్ల వరకు వ్యయం జరిగిందని, మిగిలిన పనులకు సుమారు రూ.1,505 కోట్లు అవసరమయ్యే పరిస్థితి ఉండేదన్నారు. అనంతర కాలంలో ప్రాజెక్టు పునఃరూపకల్పనతో అంచనా వ్యయం సుమారు రూ.24 వేల కోట్లకు పెరిగిందని, ఇప్పటికే రూ.7,500--8,000 కోట్ల వరకు వ్యయం జరిగినట్లు వివరించారు.ప్రస్తుతం భారీ ప్రజాధనం ఇప్పటికే వ్యయమైనందున మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి రైతులకు ప్రయోజనం చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సీతమ్మసాగర్, సీతారామ, దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ వ్యవస్థలను సమన్వయం చేసి గోదావరి జలాలను గరిష్టంగా వినియోగించుకునేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి నెలా పనుల పురోగతిని సమీక్షిస్తూ అవసరమైన నిధులు విడుదల చేసి ప్రాజెక్టును నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు .సీతారామ ప్రాజెక్టును నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేస్తాం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అత్యంత కీలకమైన సాగునీటి ప్రాజెక్టు అని అన్నారు . ఇప్పటికే ప్రాజెక్టుపై గణనీయమైన ప్రజాధనం వ్యయమైనందున మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోందన్నారు.రాష్ట్రంలో ఇరిగేషన్ రంగంపై గతంలో సుమారు రూ.1.81 లక్షల కోట్లకు పైగా వ్యయం జరిగినప్పటికీ అనేక ప్రాజెక్టులు ఇంకా వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుపై సుమారు రూ.27,500 కోట్లు వ్యయం జరిగినట్లు తెలిపారు . ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను దశలవారీగా పూర్తి చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణాలకు సంబంధించి జాతీయ డ్యామ్ భద్రతా సంస్థ (చీణూూ), కేంద్ర జల సంఘం సూచనల మేరకు సాంకేతిక పరీక్షలు, భూగర్భ పరిశీలనలు, నిర్మాణ భద్రతా అధ్యయనాలు కొనసాగుతున్నాయని తెలిపారు. నిపుణుల నివేదికల ఆధారంగా అవసరమైన పునరుద్ధరణ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు . ప్రజల భద్రత, నిర్మాణ నాణ్యత, నీటి నిల్వ సామర్థ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అన్ని నిర్ణయాలు శాస్త్రీయ ప్రమాణాల ఆధారంగానే తీసుకుంటున్నామని వివరించారు.సీతారామ ప్రాజెక్టులోని పంప్‌హౌస్‌లు, బ్యారేజ్, కాలువలు, విద్యుత్ అనుసంధానం, పంపింగ్ వ్యవస్థల నిర్మాణాన్ని వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. గత రెండున్నర సంవత్సరాలలో రికార్డు స్థాయిలో వరి ధాన్యం పండించి రైతుల ఖాతాల్లో రూ.80 వేల కోట్లకు పైగా రైతులకు నేరుగా జమ చేసినట్లు తెలిపారు .ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ రాష్ట్రం దేశంలో ముందంజలో నిలిచిందన్నారు. సీతమ్మసాగర్--సీతారామ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత సుమారు 1.25 లక్షల ఎకరాలకు సాగునీరు అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ పై ఉన్న న్యాయపరమైన చిక్కులను పరిష్కరించుకొని త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చూస్తామన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్ పనులు కూడా త్వరితగతిన పూర్తి చేసి జిల్లా లో గోదావరి జలాలను వినియోగించే విధంగా అదేవిధంగా ఇల్లందు నియోజకవర్గంలో కూడా నీరు అందించే విధంగా చర్యలు చేపడతామన్నారు.ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి రైతులకు సాగునీరు అందిస్తాం : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారం పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో ప్రారంభమైన సాగునీటి ప్రాజెక్టులను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.సీతమ్మసాగర్ బ్యారేజ్, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను ప్రత్యక్షంగా పరిశీలించి మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టుకు అవసరమైన ఎలక్ట్రికల్, మెకానికల్ తదితర పనుల కోసం సుమారు రూ.1,000 కోట్లకు పైగా నిధులు విడుదల చేసినట్లు తెలిపారు .గోదావరి జలాలు వృథాగా సముద్రంలో కలిసిపోకుండా పంపింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చి నీటి వినియోగాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 1.25 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు అవసరమైన అన్ని పనులను వేగవంతం చేస్తున్నామని, అవసరమైన చోట అదనపు నిధులు కూడా విడుదల చేస్తామని చెప్పారు. రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని అన్నారు .జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రాజెక్టు పనుల ప్రస్తుత పురోగతి, భూసేకరణ, పునరావాసం, విద్యుత్ అనుసంధానం, అనుబంధ మౌలిక సదుపాయాల కల్పన, శాఖల మధ్య సమన్వయంపై మంత్రులకు వివరించారు. ప్రాజెక్టు పనులకు అవసరమైన పరిపాలనా అనుమతులు, భూ సంబంధిత అంశాలను వేగవంతంగా పరిష్కరిస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులు పూర్తి చేసేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తోందని తెలిపారు. ప్రాజెక్టు పనుల పురోగతిపై జిల్లా స్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, శాఖల సమన్వయంతో పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరిస్తున్నట్లు వివరించారు.అనంతరం మంత్రులు మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకాన్ని పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి,జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, నీటిపారుదల శాఖ అధికారులు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సంబంధిత శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లోల పశ్చిమాసియా!



అమెరికా--ఇరాన్‌ల మధ్య గతవారం రోజులుగా అడపాదడపా సాగుతున్న దాడులు మంగళవారానికల్లా మరింత ఉగ్రరూపం దాల్చాయి. ఇప్పటికే అమెరికా స్థావరాలపై ఇరాన్ చేసిన దాడులు ఇద్దరు భారతీయ నావికుల ప్రాణాలు తీశాయి. దక్షిణ ఇరాన్‌పై అమెరికా సాగించిన దాడుల్లో 30 మంది పౌరులు, ఏడుగురు సైనికులు మరణించటం, దాదాపు 260 మంది గాయపడటం గమనిస్తే గతానికి మించి ఈసారి పౌర ప్రాంతాలను అమెరికా లక్ష్యంగా చేసుకుందని తెలుస్తుంది. అంతేకాదు... అరుదుగా చేసే పగటిపూట దాడులు కూడా మొదలెట్టింది. ఇరాన్ సైతం అమెరికా మిత్ర దేశాలపై ప్రతీకార దాడులు చేస్తోంది.

గత నెల 17న ఇరు దేశాలమధ్యా కుదిరిన శాంతి ఒప్పందంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు చిత్తశుద్ధి లేదని అమెరికన్ కాంగ్రెస్‌లోని పాలక, విపక్ష నేతలు గ్రహించారు. యుద్ధం ఎప్పుడో అయిపోయిందని బొంకటం మొదలుకొని కాల్పుల విరమణకు అంగీకారం కుదిరిందని చెప్పడం వరకూ ట్రంప్ ఒక పథకం ప్రకారం నడిపించారు. తన అధికారాలకు పరిమితులు విధిస్తూ యుద్ధ అధికారాల చట్టంకింద సెనేట్‌లోనూ, ప్రతినిధుల సభలోనూ చేసిన రెండు తీర్మానాలతో బెంబేలెత్తిన ట్రంప్ మొదట యుద్ధం ఎప్పుడో ఆగిందని అబద్ధమాడారు. మరికొన్ని రోజులు గడిచాక కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని, శాంతి ఒప్పందం దిశగా ఇది తొలి అడుగ న్నారు. తీరా ఇప్పుడు మళ్లీ యుద్ధ భేరి మోగించారు.

నిజానికి అమెరికా దాడులు ఆపింది ఎప్పుడూ లేదు. ఏదో వంకతో ఇరాన్‌పై కొనసాగిస్తూనే ఉంది. కేవలం కొంత వ్యవధి గడిచింది గనుకే యుద్ధం మొదలైనట్టు అధికారికంగా కాంగ్రెస్‌కు వర్తమానం పంపారు. పర్యవసానంగా 60 రోజులపాటు మళ్లీ యుద్ధం సాగించవచ్చన్నది ఆయన వ్యూహం. ఇది చెల్లుబాటు కాదనీ, ఈ విషయంలో ట్రంప్ ఇష్టారాజ్యం సాగనివ్వబోమనీ ఇరు పార్టీల ప్రతినిధులూ చెబుతున్నది ఆచరణలో ఎంతవరకూ నెరవేరుతుందో చూడాలి. గ్యాస్ ధరలు అపరిమితంగా పెరగటం, ఇతరేతర సరుకులు సైతం అందుబాటులో లేకపోవటంతో జనం బెంబేలెత్తుతుండగా మరిన్ని దాడులతో ఇరాన్ దారి కొస్తుందని ట్రంప్ కలగంటున్నారు. ఇరాన్‌తో లడాయి మొదలయ్యాక గ్యాస్ కోసం అమెరికా ఇంతవరకూ 5,640 కోట్ల డాలర్లు అదనంగా వెచ్చించిందని డెమాక్రాట్ల ఆధ్వర్యంలోని ఉమ్మడి ఆర్థిక కమిటీ అంచనా వేసింది. తాజా పరిణామాలతో వార్షిక రక్షణ విధాన బిల్లు ప్రవేశించకుండా సెనేట్‌లో 50--46 ఓట్ల తేడాతో నిరోధించటంతో ఆయన దిక్కుతోచని స్థితిలో పడ్డారనే చెప్పాలి. సొంత పార్టీకి చెందినవారే అడ్డం తిరగటంతో బిల్లు సభాప్రవేశానికి అవసర మైన 60 ఓట్లు లభించలేదు.

హార్మూజ్ జలసంధి విషయంలో ఏం చేయాలో ట్రంప్‌కు పాలుబోవడం లేదని ఆయన పరస్పర విరుద్ధ ప్రకటనలే చెబుతున్నాయి. ఇకపై హార్మూజ్‌లో నౌకల రాక పోకలు సక్రమంగా జరిగేలా చూడటం తమ బాధ్యతనీ, అందుకు 20 శాతం సుంకం వసూలు చేస్తామనీ ప్రకటించి 24 గంటలు గడవకుండా మాట మార్చారు. దేశదేశాల అధినేతలూ అమెరికాలో వందలకోట్ల డాలర్లు పెట్టుబడి పెడతామనటంతో నిర్ణయం మారిందట! అమెరికా, దాని మిత్రపక్షాలూ ఎప్పటిలాగే స్వేచ్ఛాయుత హార్మూజ్ కొన సాగాలని కోరుతూ రాగా, ఇప్పుడు అందుకు విరుద్ధమైన ప్రకటన రిపబ్లికన్లను సైతం దిగ్భ్రమపరిచింది. అంతర్జాతీయ జలరవాణా మార్గంపై ఏ దేశమైనా ఎలా పెత్తనం చేస్తుందన్న వారి ప్రశ్నకు ట్రంప్ దగ్గర జవాబు లేదు.

సాధారణ సమయాల్లో హార్మూజ్‌ను రోజుకు 130 రవాణా నౌకలు దాటేవి. అవికాస్తా సోమవారానికి 10కి పడిపోయాయి. తాజా దాడుల తర్వాత అది పూర్తిగా స్తంభించి పోయింది. యుద్ధాలు, అస్థిరత చమురు కార్పొరేషన్లకు అసాధారణ లాభాలు తెస్తాయి. కానీ చమురు, సహజవాయు దిగుమతులపై ఆధారపడ్డ దేశాలు ఆర్థికంగా కుంగి పోతాయి. పర్యావరణ పరిరక్షణ కోసమైనా పునరుత్పాదక ఇంధన వనరులపై దృష్టి కేంద్రీకరిద్దామని ఇన్ని దశాబ్దాలుగా ఏ దేశమూ చిత్తశుద్ధితో అనుకోలేదు. ఎక్కడో ఒకచోట తలెత్తే సంక్షోభానికి ప్రపంచమంతా మూల్యం చెల్లించే ప్రస్తుత విధానం మంచిదో, ప్రత్యామ్నాయ వనరుల ఆసరాతో ఉన్నంతలో మెరుగ్గా మనుగడ సాగించటం ఉత్తమమో ప్రపంచ దేశాలన్నీ తేల్చుకోవటం తప్ప వేరే మార్గం లేదు.

## ప్లాస్టిక్ గోదాం లో భారీ అగ్ని ప్రమాదం

**మీర్ పేట్** హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధి నందనవనంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మెట్రో బార్ సమీపంలోని ఓ ప్లాస్టిక్ గోదాంలో ఒక్కసారిగా మంటలు చలరేగి వేగంగా వ్యాపించి పక్కనే ఉన్న మరో గోదాంను, సమీప భవనంలోని ఇళ్లను కూడా ఆవరించాయి. స్థానికుల సమాచారం అందుకున్న వెంటనే మూడు అగ్నిమాపక వాహనాలు సంఘటనా స్థలానికి చేరుకుని సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు ప్రాథమిక సమాచారం. ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. ఘటనపై మీర్పేట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పరవాడ ఫార్మాలో మరో అగ్నిప్రమాదం

## అర్ధరాత్రి మంటలతో కలకలం

అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మా పరిశ్రమల్లో మరోసారి అగ్నిప్రమాదం కలకలం రేపింది. తెల్లవారుజామున ఒంటి గంట సమయంలో సాయి చందన ఏపీఐ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు.

## జమ్మూలో బీజేపీ వర్సెస్ నేషనలిస్ట్ కాంగ్రెస్

**శ్రీనగర్ :** జమ్మూ కాశ్మీర్ లో రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. బీజేపీ తన పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి, తన ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని చూస్తున్నాయని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సంచలన ప్రకటన చేశారు. “ఆపరేషన్ లోటస్” పేరుతో తమ ప్రభుత్వాన్ని అస్థిరపచాలని చూస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు.బీజేపీకి చెందిన ఓ కీలక నేత, సుప్రీంకోర్టు న్యాయవాది మా పార్టీ ఎమ్మెల్యేను రహస్యంగా కలిశారు. పార్టీ మారితే రూ.20 కోట్ల నుంచి రూ.30 కోట్ల నగదు, మంత్రి పదవి ఇస్తామని, జమ్మూ కశ్మీర్‌కు పూర్తి రాష్ట్ర హోదా కల్పిస్తామని ఆశ చూపారు. కానీ మా ఎమ్మెల్యేల విశ్వాసాన్ని, నిబద్ధతను వారు కొనలేకపోయారు. రూ.100 కోట్లు ఇచ్చినా నేషనల్ కాన్ఫరెన్స్ నేతలు అమ్ముడుపోరు. బలహీనులుగా భావించి వెనుక ద్వారం గుండా అధికారంలోకి రావాలని బీజేపీ చూస్తోంది” అని తీవ్రంగా విమర్శించారు.జమ్మూ కాశ్మీర్ సీఎం ఒమర్ తమపై లేనిపోని అభాండాలు మోపుతున్నారని బీజేపీ మండిపడింది. రూ.100 కోట్ల పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరిస్తూ సీఎం ఒమర్ కి బీజేపీ లీగల్ నోటీసులు కూడా పంపింది. ఒమర్ అబ్దుల్లా ఆరోపణలను బీజేపీ ఖండించింది. ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమైనవని పార్టీ జాతీయ అధికార ప్రతినిధి సుధాంశు త్రివేది పేర్కొన్నారు. తమపై చేసిన ఆరోపణలకు వెంటనే ఆధారాలు చూపాలని, లేకపోతే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాత బీజేపీ తరఫున ఒమర్ అబ్దుల్లాకు అధికారిక లీగల్ నోటీసు పంపారు. ఆరోపణలను నిరూపించలేకపోతే లేదా బహిరంగ క్షమాపణ చెప్పకపోతే రూ.100 కోట్ల పరువు నష్టం దావా దాఖలు చేస్తామని నోటీసులో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ను ముంచేస్తున్న అంతర్గత శత్రువులు



**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీకి శత్రువులు ఎక్కడో ఉండరని, ఆ పార్టీలోనే ఉంటారనేది రాజకీయాల్లో తరచూ వినిపించే మాట. ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్‌లో జరుగుతున్న పరిణామాలు ఈ వ్యాఖ్యలను అక్షరాలా నిజం చేస్తున్నాయి. పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ, అంతర్గత అసంతృప్తులు, బహిరంగ విమర్శలు కాంగ్రెస్ సర్కార్‌ను తీవ్ర ఇబ్బందుల్లోకి నెడుతున్నాయి. తాజాగా ఫైర్‌బ్రాండ్ నాయకురాలు, రాజ్యసభ ఎంపీ రేణుకా చౌదరి, సీనియర్ నేత, ఎమ్మెల్సీ విజయశాంతి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. విపక్షాలకు ఆయుధాలు అందిస్తూ, సొంత ప్రభుత్వంపైనే వీరు గురిపెట్టడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కాంగ్రెస్ హైకమాండ్ ప్రతినిధి మీనాక్షి నటరాజన్‌తో ఎంపీ రేణుకా చౌదరి భేటీ కావడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా తాజా రాజకీయాలపై వీరి మధ్య సుదీర్ఘ చర్చ జరిగింది. అయితే ఈ భేటీ అనంతరం రేణుకా చౌదరి చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ శ్రేణులను ఉలిక్కిపడేలా చేశాయి.రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు మళ్లీ పుంజుకుంటున్నాయని, కాంగ్రెస్ నాయకత్వం ఇప్పటికైనా మేలుకోవాలని ఆమె ఘాటుగా హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో ఎక్కడెక్కడ కాంగ్రెస్ నేతలు అసంతృప్తిగా ఉన్నారో ఆ విషయాన్ని బీజేపీ నేతలు పసిగడుతున్నారని, వారిని తమ వైపు తిప్పుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీలో చాలా సమస్యలు ఉన్నాయని, వాటన్నింటిపై అధిష్ఠానంతో మాట్లాడతానని రేణుక స్పష్టం చేయడం ద్వారా.. పార్టీలో అంతా సజావుగా లేదనే సంకేతాన్ని ఆమె బహిరంగంగానే పంపించారు.మరోవైపు, సీనియర్ నేత విజయశాంతి సోషల్ మీడియా వేదికగా షాబాద్ నరమేధం ఉదంతాన్ని ప్రస్తావిస్తూ సొంత ప్రభుత్వంపై, పోలీస్ శాఖపై తీవ్ర విమర్శలు గుప్పించారు. షాబాద్ ఘోర కలికలిలో హంతకుడు ఆత్మహత్య చేసుకోవడంతో పోలీసులు ఈ కేసు ముగిసిందని భావించడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ కేసులో అసలు లోపాన్ని వేలెత్తి చూపుతూ.. పోక్సో కేసులో అరెస్ట్ అయిన నిందితుడు రాజ్ కుమార్ బెయిల్‌పై విడుదల కావడానికి పోలీసుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. నిందితుడి నుంచి లంచం తీసుకుని పోలీసులు అతడి విడుదలకు సహకరించారన్న వార్తలు పత్రికల ద్వారా తెలిసి తెలంగాణ మహిళా లోకం షాక్‌కు గురవుతోందని విజయశాంతి పేర్కొన్నారు. పోలీసుల చేసిన ఈ ఘోర తప్పిదం వల్లే, బయటకు వచ్చిన నిందితుడు ఏకంగా ఆరుగురి ప్రాణాలను కడతేర్చడానికి ఆస్కారం ఏర్పడిందని ఆమె తీవ్రంగా మండిపడ్డారు. మహిళలకు ప్రాధాన్యత ఇస్తామని చెబుతున్న కాంగ్రెస్ పాలనలో ఈ ఘటనను అత్యంత సీరియస్‌గా పరిగణించాలని ఆమె డిమాండ్ చేశారు. పోలీస్ శాఖలోని ఇలాంటి అవినీతి, లోపాల వల్ల తెలంగాణలో మహిళా భద్రతపై అనుమానాలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తూ.. ఒక మహిళా ప్రజాప్రతినిధిగా శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలని కోరారు.ఈ ఇద్దరు మహిళా నేతల వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ అంతర్గత సమస్యలను వీధిలోకి తెచ్చాయి. ప్రతిపక్షాలు ప్రభుత్వ వైఫల్యాలను వెతకాల్సిన పనిలేకుండా, సొంత పార్టీ నేతలే లోపాలను ఎండగడుతుండటం కాంగ్రెస్ నాయకత్వానికి మింగుడుపడటం లేదు. శాంతిభద్రతల వైఫల్యం, నేతల్లో అసంతృప్తి, విపక్షాల బలం పెరుగుతుండటం వంటి అంశాలపై రేణుక, విజయశాంతి చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీకి గొడ్డలిపెట్టులా మారాయి. అధికారంలో ఉండి కూడా సమన్వయం లోపించడం, అంతర్గత అసంతృప్తిని కప్పిపుచ్చుకోలేకపోవడం పార్టీని రక్షణలో పడేస్తోంది. ఈ సొంతింటి మంటలను కాంగ్రెస్ అధిష్ఠానం ఎలా చల్లారుస్తుందో చూడాలి.

## బిజినెస్

### హెచ్‌సీఎల్ టెక్ రూ.12 డివిడెండ్




**న్యూఢిల్లీ :** హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. జూన్ త్రైమాసికానికిగాను సంస్థ రూ.4,624 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన లాభంతో పోలిస్తే 20 శాతం వృద్ధిని నమోదు చేసుకున్నది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 14 శాతం అధికమై రూ.34,576 కోట్లకు చేరుకున్నది. మరోవైపు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికిగాను రూ.2 ముఖ విలువ కలిగిన ప్రతిషేరుకూ రూ.12 మధ్యంతర డివిడెండ్‌ను కంపెనీ బోర్డు ప్రకటించింది. ఈ సందర్భంగా కంపెనీ చైర్‌పర్సన్ రోష్నీ నాడర్ మల్హోత్రా మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ పరివర్తనను ఏఐ వేగవంతం చేస్తున్నదని, దీంతో కంపెనీ కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవడానికి అన్ని విధాలుగా ప్రయత్నాలను ముమ్మరం చేసిందన్నారు. క్లయింట్లకు తమ వ్యాపార వ్యూహాలను ముందుకు నడిపించడానికి నూతన సాంకేతిక సేవలను అందిస్తున్నట్టు, అలాగే ఉద్యోగులను ఈ నూతన టెక్నాలజీ నైపుణ్యాన్ని పెంపొందించడానికి ప్రత్యేకంగా దృష్టిసారించినట్టు చెప్పారు. గత త్రైమాసికంలో కొత్తగా 2.4 బిలియన్ డాలర్ల విలువైన ఒప్పందాలు కుదుర్చుకున్నట్టు తెలిపారు. మరోవైపు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆదాయంలో వృద్ధి 1-4 శాతంగా ఉంటుందని గైడెన్స్‌లో పేర్కొంది.

### టెస్టింగ్‌ఎక్స్‌పర్ట్స్ నూతన డెలివరీ సెంటర్



**హైదరాబాద్ :** ప్రపంచంలో మూడో అతిపెద్ద క్వాలిటీ ఇంజినీరింగ్ అండ్ సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ కంపెనీ టెస్టింగ్ ఎక్స్‌పర్ట్.. అంతర్జాతీయ వ్యాపార విస్తరణలో భాగం గా హైదరాబాద్‌లో సరికొత్త డెలివరీ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. తొలి విడతగా 300 సీట్ల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన ఈ అత్యాధునిక కేంద్రం.. భవిష్యత్తులో 2,500 సీట్లకు పెంచుకునే అవకాశం ఉన్నదని కంపెనీ వ్యవస్థాపకుడు, సీఈవో మనీష్ గుప్తా తెలిపారు. భవిష్యత్తులో ఈ డెలివరీ సెంటర్‌ను ఇన్నోవేషన్ సెంటర్‌గా మార్చబోతున్నట్టు ప్రకటించారు. ప్రతిభ కలిగినవారికి మెరుగైన ఉద్యోగావకాశాలనిస్తామన్నారు.

# ద్రవ్యోల్బణం రయ్.. రయ్

## పరుగులు పెడుతున్న రిటైల్ ధరల సూచీ

**జూన్‌లో 4.38 శాతంగా నమోదు**

**తారెత్తిస్తున్న ఆహారోత్పత్తుల రేట్లు**

**రాష్ట్రాల్లో తెలంగాణే టాప్**

**న్యూఢిల్లీ :** రిటైల్ ద్రవ్యోల్బణం విజృంభిస్తున్నది. ధరల కట్టడికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) పెట్టుకున్న మధ్యస్త లక్ష్యం 4 శాతాన్ని మించి గత నెలలో నమోదైంది. జూన్‌లో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 4.38 శాతంగా ఉన్నట్టు సోమవారం జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్‌ఎస్‌వో) విడుదల చేసిన గణాంకాల్లో తేలింది. ఈ ఏడాది ఆరంభం నుంచేగాక, కొత్తగా వచ్చిన సిరీస్‌లోనూ గరిష్ఠ స్థాయి ఇదే కావడం గమనార్హం. అంతకుముందు నెల మేలో 3.93 శాతంగా ఉన్నది.

**ఆహార ద్రవ్యోల్బణం దెబ్బ**

ఆహారోత్పత్తుల రేట్లు ఆకాశమే హద్దుగా పరుగులు పెడుతున్నాయి. ఈ క్రమంలోనే ఆహార ద్రవ్యోల్బణం సూచీ జూన్‌లో 5.32 శాతంగా నమోదైంది. మే నెలలో 4.78 శాతంగా ఉన్నది. కాగా, అల్లం, టమాటా, కిస్మిస్ ధరలు విపరీతమైపోయాయని తేలింది. ఇక గ్రామీణ ప్రాంతాల్లో రిటైల్ ద్రవ్యోల్బణం 4.74 శాతంగా, పట్టణ ప్రాంతాల్లో 3.92 శాతంగా ఉన్నట్టు ఎన్‌ఎస్‌వో ఈ సందర్భంగా వివరించింది. అలాగే రాష్ట్రాలవారీగా తెలంగాణలో ద్రవ్యోల్బణం అత్యధికం (6.36 శాతం)గా, మిజోరాంలో అత్యల్పం (1.63 శాతం)గా ఉన్నట్టు పేర్కొన్నది. కాగా, ఎల్ నినో కారణంగా వర్షాలు దేశవ్యాప్తంగా విస్తారంగా కురువడం లేదు. దీంతో ఈసారి పంట దిగుబడులు అంతంత మాత్రంగానే ఉండొచ్చన్న అంచనాలున్నాయి. ప్రధానంగా దక్షిణాది రాష్ట్రాల్లో వర్షాలు సమృద్ధిగా కురువకపోతే ఆహార ద్రవ్యోల్బణం కట్టడి దాదాపు అసాధ్యమేనని వ్యవసాయ రంగ నిపుణులు చెప్తుండటం ఇప్పుడు కలవరపాటుకు గురిచేస్తున్నది. అసలే పశ్చిమాసియా సంక్షోభం వల్ల భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతలతో దేశ ఆర్థిక వ్యవస్థ ఒత్తిడికి లోనవుతున్నదని, ఇప్పుడు వర్షాభావ పరిస్థితులతో ఎకానమీ ఇంకా దెబ్బతినవచ్చని హెచ్చరిస్తున్నారు.




**ఈసారి వడ్డింపులే..!**

దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణాన్ని 4 శాతంలోపే ఉంచాలన్నది ఆర్బీఐ లక్ష్యం. అలాగే ఎట్టి పరిస్థితుల్లోనూ 6 శాతాన్ని మించకుండా చూడాలన్నదే సెంట్రల్ బ్యాంక్ ధ్యేయం. అయితే ఇప్పుడు ఆర్బీఐ టార్గెట్‌ను మించి జూన్ నెల ధరల సూచీ నమోదైంది. దీంతో రాబోయే ద్రవ్య సమీక్షల్లో కీలక వడ్డీరేట్ల పెంపు ఉండవచ్చన్న అంచనాలు ఇప్పుడు గట్టిగానే వినిపిస్తున్నాయి. ఆగస్టు మొదటి వారంలో ఆర్బీఐ ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష జరుగబోతున్నది. ఈ సందర్భంగా రెపో రేటును పావు శాతం (25 బేసిస్ పాయింట్లు) పెంచే వీలుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే జరిగితే గృహ, వాహన, వ్యక్తిగత రుణాలు ప్రియం కానున్నాయి. ఆయా రుణాలను తీసుకున్నవారిపై, తీసుకోవాలనుకునేవారిపై వడ్డీ భారం పెరుగుతుంది. అంతేగాక ఆటో, రియల్ ఎస్టేట్, బ్యాంకింగ్ రంగాల వ్యాపారం కూడా ప్రభావం కాగలదు. ఈ క్రమంలోనే పశ్చిమాసియా సంక్షోభం వేళ ఆర్బీఐ వడ్డీరేట్లను పెంచితే.. దేశ జీడీపీ వృద్ధిరేటు దెబ్బ తింటుందన్న ఆందోళనలూ కనిపిస్తున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో గల్ఫ్ దేశాల్లో ముడి చమురు, సహజ వాయువు ఉత్పత్తికి తీవ్ర ఆటంకం కలుగుతున్నది చూస్తూనే ఉన్నాం. సరుకు రవాణాకు కీలకమైన హొర్ముజ్ జలసంధిలో అలజడులు అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరల్ని పెంచేస్తున్నాయి. ఇరాన్‌పై అమెరికా దాడులు, ఇరాన్ తమ పొరుగు దేశాలపై ప్రతిదాడులతో ఇప్పట్లో మిడిల్ ఈస్ట్‌లో ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టేలా లేవు. ఈ నేపథ్యంలో దిగుమతుల ద్వారానే దాదాపు 90 శాతం ఇంధన అవసరాలను తీర్చుకుంటున్న భారత్‌కు ఇబ్బందులు తప్పడం లేదు. పెట్రో ధరలు ఇంకా పెరిగితే ద్రవ్యోల్బణం రాబోయే నెలల్లో మరింత పెరిగే సంకేతాలే కనిపిసున్నాయని అంటున్నారంతా.

**ధరల్లో తెలంగాణ తగ్గేదేలే..**

తెలంగాణలో అధిక ధరలు వినియోగదారులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. జాతీయ ద్రవ్యోల్బణం గణాంకాలను మించి రాష్ట్రంలో నమోదవుతున్నాయి. నిజానికి గత కొంతకాలంగా పరిస్థితి ఇలాగే ఉంటున్నది. జూన్‌లోనూ దేశంలో మరే రాష్ట్రంలో లేనంతగా తెలంగాణ రిటైల్ ద్రవ్యోల్బణం రికార్డైంది. గత నైతే ఏకంగా 6.36 శాతంగా ఉన్నట్టు కేంద్ర ప్రభుత్వ తాజా అధికారిక లెక్కలు చెప్తున్నాయి. పైగా గడిచిన 3 నెలలుగా నెలనెలా ద్రవ్యోల్బణం రేటు పెరుగుతూనే ఉన్నది. ఇక ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా తెలంగాణలో నమోదైన ద్రవ్యోల్బణం గణాంకాలే రాష్ట్రాలవారీగా చూసినైట్టైతే టాప్‌లో ఉండటం గమనార్హం. ముఖ్యంగా ఆహారోత్పత్తుల ధరలు తారెత్తిస్తున్నాయి. ఫలితంగా పేద, సగటు మధ్య తరగతి కుటుంబాల వంటింటి బడ్జెట్ తలకిందులైపోతున్నది. దాదాపు అన్ని కూరగాయల రేట్లు కిలో రూ.60-120 స్థాయిలో ఉన్నాయి మరి. పప్పు ధాన్యాలు, వంట నూనెలు, ఇతర ఆహారోత్పత్తుల పరిస్థితీ ఇలాగే ఉన్నది. దీంతో ధరల అదుపులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి

### వాణిజ్య లోటు పైపైకి..

### గత నెలలో 5 నెలల గరిష్ఠానికి చేరిక

**జూన్‌లో 30.43 బిలియన్ డాలర్లుగా నమోదు**

**న్యూఢిల్లీ :** దేశంలో ఎగుమతులను మించి దిగుమతులవుతున్నాయి. ఫలితంగా వాణిజ్య లోటు అంతకంతకు పెరుగుతూపోతున్నది. ఈ క్రమంలోనే జూన్‌లో 5 నెలల గరిష్ఠాన్ని తాకుతూ 30.43 బిలియన్ డాలర్లుగా నమోదైంది. నిరుడు జూన్‌లో 19.1 బిలియన్ డాలర్లే. అయితే ఈ ఏడాది జనవరిలో 34.68 బిలియన్ డాలర్లుగా ఉన్నది. ఆ తర్వాత ఆ స్థాయిలో నమోదవడం ఇదే తొలిసారి. కాగా, అధిక ముడి చమురు ధరలే ఇందుకు కారణమని సోమవారం విడుదలైన అధికారిక గణాంకాల్లో ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. గత నెల దేశీయ క్రూడాయిల్ దిగుమతులు 19.32 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. గతంతో పోల్చితే 40 శాతం పెరిగాయి. జూన్‌లో ఇతర దేశాలకు దేశం నుంచి 40.41 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులు జరిగాయి. మునుపటితో చూస్తే 15.5 శాతం వృద్ధి కనిపించింది. ఇక ఈ ఏడాది ఏప్రిల్-జూన్‌లో 15.92 శాతం పుంజుకొని 129.32 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. దిగుమతులు 19.89 శాతం పెరిగి 216.18 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఫలితంగా ఈ మూడు నెలల్లో వాణిజ్య లోటు 86.86 బిలియన్ డాలర్లకు చేరింది. గత ఏడాది ఏప్రిల్-జూన్‌లో 68.75 బిలియన్ డాలర్లే. కాగా, గత నెలలో ఎలక్ట్రానిక్స్, ఐరన్ ఓర్, హస్తకళలు, మాంసం, పాల ఉత్పత్తుల ఎగుమతులు ఆకర్షణీయంగా జరిగాయని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ ఈ సందర్భంగా తెలిపారు.

**అమెరికాతో..**

భారత్ నుంచి అమెరికాకు జూన్‌లో ఎగుమతులు 1.21 శాతం తగ్గిపోయాయి. 8.17 బిలియన్ డాలర్లకే పరిమితమయ్యాయి. అయితే దిగుమతులు మాత్రం 33.86 శాతం ఎగిసి 5.5 బిలియన్ డాలర్లకు చేరాయి. నిరుడు జూన్‌లో ఎగుమతులు 8.27 బిలియన్ డాలర్లు, దిగుమతులు 4.11 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇక ఈ ఏప్రిల్-జూన్‌లో ఎగుమతులు 25.46 బిలియన్ డాలర్లుగా ఉంటే, దిగుమతులు మాత్రం 23.82 శాతం ఎగబాకి 16.65 బిలియన్ డాలర్లను తాకాయి.

# భారత్ ఆట మారేనా..

## నేడు ఇంగ్లండ్‌తో తొలి వన్డే.. రోకోపై భారీ అంచనాలు



**బర్మింగ్‌హామ్ :** టీ20 వరల్డ్ కప్ నెగ్గిన తర్వాత వరుసగా రెండు సిరీస్‌ల్లో ఐర్లాండ్, ఇంగ్లండ్ చేతిలో వైట్‌వాష్‌కు గురై తీవ్ర ఒత్తిడిలో ఉన్న భారత్ ఇప్పుడు వన్డే ఫార్మాట్ పోటీకి రెడీ అయింది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో మంగళవారం జరిగే తొలి పోరులో గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. కొత్త కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలో షార్ట్ ఫార్మాట్‌లో పూర్తిగా తేలిపోయిన భారత్.. వన్డేల్లో అయినా తన ఆటను, రాతను మెరుగు పరుచుకోవాలని చూస్తోంది. ఉపఖండంతో పోలిస్తే పూర్తిగా భిన్నమైన, సవాల్ విసిరే వికెట్లపై జోఫ్రా ఆర్చర్, జోష్ టంగ్ పేస్ దెబ్బకు షార్ట్ ఫార్మాట్‌లో అయ్యర్ అండ్ కో ఆపసోపాలు పడింది. వన్డేల్లోనూ భారత్‌కు వీళ్ల నుంచి ముప్పు తప్పదు. కానీ, వెటరన్ స్టార్స్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో పాటు టీ20 సిరీస్‌కు రెస్ట్ తీసుకున్న పేస్ లీడర్ జస్‌ప్రీత్ బుమ్రా చేరిక జట్టులో కొత్త ఉత్సాహాన్ని నింపింది. 'రోకో'తో పాటు ఈ ఫార్మాట్‌లో చెలరేగిపోతున్న కెప్టెన్ శుభ్‌మన్ గిల్, మరో సీనియర్ ఆటగాడు కేఎల్ రాహుల్‌పై జట్టు భారీ అంచనాలు పెట్టుకుంది. టీ20 కెప్టెన్‌గా తేలిపోయినప్పటికీ బ్యాటర్‌గా మెప్పించిన అయ్యర్ కూడా బరిలో ఉండటంతో బ్యాటింగ్ విభాగంలో పెద్దగా సమస్యలు కనిపించడం లేవు. కానీ, బుమ్రా తిరిగి జట్టులోకి వచ్చినప్పటికీ బౌలింగ్ విభాగానికి సవాళ్లు తప్పేలా లేవు. సొంతగడ్డపై అఫ్గానిస్థాన్‌పై సత్తా చాటిన కొత్త పేసర్ గుర్నూర్ బ్రార్‌కు ఇంగ్లండ్ పరిస్థితుల్లో ఏమేరకు రాణిస్తాడన్నది ఆసక్తికరం. లెఫ్టార్మ్ పేసర్ అర్ష్‌దీప్ తన బౌలింగ్‌లో మరింత వైవిధ్యం చూపెట్టాల్సిన అవసరం ఉంది. హార్దిక్ పాండ్యా, నితీశ్ రెడ్డి గైర్హాజరీలో శివమ్ దూబే నాలుగో పేసర్‌గా బరిలోకి దిగనున్నాడు. ఇక, టీ20 సిరీస్‌లో సుందర్, అక్షర్ పటేల్ బ్యాట్, బాల్‌తో పూర్తిగా విఫలమవడం ఆందోళన కలిగిస్తోంది. చైనామన్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్‌పై ఎక్కువ భారం పడనుంది. మరోవైపు టీ20 సిరీస్ గెలుపు జోరును వన్డేల్లోనూ కొనసాగించాలని ఆతిథ్య జట్టు భావిస్తోంది. కెప్టెన్ బ్రూక్, బట్లర్, బెథెల్ సూపర్ ఫామ్‌లో ఉండగా.. వెటరన్ బ్యాటర్ జో రూట్ చేరికతో బ్యాటింగ్ విభాగం మరింత బలోపేతం అయింది. అయితే, జనవరిలో శ్రీలంక టూర్ తర్వాత ఇంగ్లిష్ టీమ్ వన్డే ఫార్మాట్ ఆడకపోవడం భారత్‌కు కాస్త కలిసొచ్చే అంశం.

### రువాండా ర్యాలీ విన్నర్ నవీన్



**హైదరాబాద్ :** భారత ర్యాలీ రేసర్, హైదరాబాద్‌కు చెందిన పులిగిల్ల నవీన్ అంతర్జాతీయ వేదికపై మరోసారి సత్తా చాటాడు. ఎఫ్ఐఏ ఆఫ్రికన్ ర్యాలీ చాంపియన్‌షిప్ (ఏఆర్‌సీ) మూడో రౌండ్ రువాండా మౌంటైన్ గొరిల్లా ర్యాలీలో విజేతగా నిలిచాడు. సోమవారం ముగిసిన ఈ రేస్‌లో భారత్‌కే చెందిన కో డ్రైవర్ మూసా షరీఫ్‌తో కలిసి టీమ్ డ్యూరాన్ రేసింగ్ తరఫున బరిలోకి దిగిన నవీన్ ఏఆర్‌సీ3 కేటగిరీలో ట్రోఫీ అందుకున్నాడు. ఫోర్డ్ ఫియస్టా ర్యాలీ3 కారుతో నవీన్-మూసా కఠినమైన గ్రావెల్ రోడ్లపై గంటకు 170 కిమీ వేగంతో దూసుకెళ్లారు. మొత్తం 18 స్పెషల్ స్టేజ్‌లలో 12 చోట్ల విజయం సాధించి తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ 2 గంటల 13 నిమిషాల 48.3 సెకండ్లలో ర్యాలీని పూర్తి చేశారు. ఈ విజయంతో నవీన్, మూసా ఏఆర్‌సీ3 చాంపియన్‌షిప్ పట్టికలో రెండో స్థానానికి ఎగబాకారు.

## స్పోర్ట్స్

### ఫ్రాన్స్‌ను ఆపతరమా..


### నేడు స్పెయిన్‌తో సెమీఫైనల్

**ఎంబాపె, యమాల్‌పై అందరి దృష్టి**

**అ. రా. 12.30 నుంచి యునైట్ 8 స్పోర్ట్స్ , జీ5లో లైవ్**



**ఆర్లింగ్టన్ (యూఎస్ఏ) :** సాకర్ ప్రపంచాన్ని ఉర్రూతలూగిస్తున్న ఫిఫా ప్రపంచకప్‌లో అత్యంత కీలక ఘట్టం ఆసన్నమైంది. 48 జట్లతో మొదలైన టోర్నీలో మిగిలిన నాలుగు జట్లు సెమీస్ సమరానికి రెడీ అయ్యాయి. మంగళవారం అర్ధరాత్రి జరిగే తొలి సెమీస్‌లో బలమైన ఫ్రాన్స్, స్పెయిన్ తలపడనున్నాయి. రెండుసార్లు ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన ఫ్రాన్స్.. యూరోపియన్ చాంప్ స్పెయిన్ ను ఢీకొట్టనుండటంతో ఈ మ్యాచ్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా ఫ్రాన్స్ స్టార్ స్ట్రైకర్ కిలియన్ ఎంబాపె, స్పెయిన్ యువ సంచలనం లామిన్ యమాల్ మధ్య పోరు అభిమానులకు అసలైన మజా అందించనుంది. గత ఎడిషన్‌లో కొద్దిలో ట్రోఫీ చేజార్చుకున్న ఫ్రాన్స్ ఈసారి ఎలాగైనా కప్పు నెగ్గాలన్న కసితో అసాధారణ ఆటతీరును కనబరుస్తోంది. ఆ జట్టు ఎటాకింగ్ విభాగం అద్భుత ఫామ్‌లో ఉంది. కెప్టెన్ ఎంబాపె ఐదు మ్యాచ్‌ల్లోనే 8 గోల్స్ సాధించి గోల్డెన్ బూట్ రేసులో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఉస్మాన్ డెంబెలే 5 గోల్స్ సాధించగా, మైఖేల్ ఒలిసే ఐదు అసిస్ట్‌లతో రాణించాడు. ఈ మ్యాచ్‌లో గెలిస్తే వరుసగా మూడుసార్లు ఫైనల్ చేరిన రెండో యూరోపియన్ జట్టుగా ఫ్రాన్స్ రికార్డు సృష్టిస్తుంది. మరోవైపు, స్పెయిన్ బలమైన డిఫెన్స్, కంట్రోల్‌తో కూడిన ఆటతీరుతో దూసుకుపోతోంది. ఈ టోర్నీలో ఒకే ఒక్క గోల్ క్వార్టర్స్‌లో బెల్జియంకు ఇచ్చుకుంది. రోడ్రి, పెడ్రి, డాని ఓల్మో వంటి ఆటగాళ్లతో మిడ్‌ఫీల్డ్ బలంగా కనిపిస్తోంది.




# ‘దండోరా’ దర్శకుడితో సినిమా?

గత కొంతకాలంగా సరైన విజయాలు లేక నిరుత్సాహంలో ఉన్నారు హీరో నితిన్. గత ఏడాది విడుదలైన ‘తమ్ముడు’ కూడా పరాజయంపాలైంది. వరుస ఫెయిల్యూర్స్‌తో సినిమాలకు ఏడాది పాటు గ్యాప్ తీసుకున్న నితిన్.. ఇటీవలే మూడు సినిమాలకు ఓకే చెప్పిన విషయం తెలిసిందే. అందులో ఓ చిత్రాన్ని వాల్‌పోస్టర్ సినిమా పతాకంపై హీరో నాని తెరకెక్కించబోతున్నారు. ‘దండోరా’ ఫేమ్ మురళీకాంత్ దర్శకత్వం వహిస్తాడు. ‘దండోరా’ తరహాలోనే తెలంగాణ నేపథ్యంలో సామాజిక అంశాలను స్పృశిస్తూ సాగే సినిమా ఇదని సమాచారం. ఇందులో నితిన్‌కు జోడీగా రుక్మిణి వసంత్ నటించబోతున్నది. గ్లామర్ హంగులకు దూరంగా పర్‌ఫార్మెన్స్ ఓరియెంటెడ్‌గా ఆమె పాత్ర సాగుతుందని చెబుతున్నారు. త్వరలో ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన రానుంది. ఆగస్ట్‌లో ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్తుందని సమాచారం.

# నాగచైతన్య కొత్త సినిమా?

ప్రస్తుతం అగ్ర కథానాయకుడు అక్కినేని నాగచైతన్య ‘వృషకర్మ’ షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. కార్తీక్ దండు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకున్నది. ఈ సినిమా తర్వాత చేయాల్సిన ప్రాజెక్ట్‌ని కూడా నాగచైతన్య ఇప్పటికే సిద్ధం చేసుకున్నారు. ‘బెదురులంక 2012’ చిత్రం ద్వారా గుర్తింపు తెచ్చుకున్న క్లాక్స్ దర్శకత్వంలో ఆయన తర్వాత సినిమా ఉంటుంది. ఈ సినిమాను ఈ ఏడాది చివర్లో సెట్స్ పైకి తీసుకెళ్లే యోచనలో చైతూ ఉన్నారు. ఇదిలావుంటే.. ఈ క్రమంలోనే ‘మసూద’ దర్శకుడు సాయికిరణ్ కూడా ఇటీవలే చైతూకి కథ వినిపించారట. తన తొలి సినిమా ‘మసూద’తో బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకున్న సాయికిరణ్, గత రెండేళ్లుగా ఓ హారర్ థ్రిల్లర్ స్క్రిప్ట్‌పై వర్క్ చేశారు. ఏషియన్ సునీల్ నిర్మించనున్న ఈ ప్రాజెక్ట్ కోసమే చైతూని సాయికిరణ్ కలిసినట్టు, కథ వినిపించినట్టు తెలిసింది. అన్నీ కుదిరితే వచ్చే ఏడాది ఈ సినిమా సెట్స్‌పైకెళ్లే అవకాశం ఉన్నది.






# మా అమ్మ భావోద్వేగానికి గురయ్యారు: భాగ్యశ్రీ బోర్సే

“లెనిన్’ సినిమా విజయం నాకు గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. నేను చేసిన భారతి పాత్ర పట్ల ప్రేక్షకులు చూపిస్తున్న ప్రేమ, ఆదరణ జీవితాంతం మర్చిపోలేను. ‘లెనిన్’లో నా నటన పట్ల మా అమ్మానాన్నలు చాలా సంతోషంగా ఉన్నారు. మా అమ్మగారు నాకు ఫోన్ చేసి, ‘సినిమా చాలా బాగుంది.. నీ నటన కూడా ఎంతో బాగా అనిపించింది’ అన్నారు. అయితే భారతి పాత్ర ముగింపు చూసి ఒక తల్లిగా చాలా భావోద్వేగానికి గురయ్యారు. ఎందుకంటే అలాంటి ముగింపును ఏ తల్లి కూడా కోరుకోదు కదా?” అని హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే పేర్కొన్నారు. అక్కినేని అఖిల్, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన చిత్రం ‘లెనిన్’. మురళీ కిశోర్ అబ్బూరు దర్శకత్వం వహించారు. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 10న రిలీజ్ అయింది. ఈ చిత్రంలో భారతి పాత్ర పోషించిన భాగ్యశ్రీ బోర్సే చెప్పిన విశేషాలు...

“లెనిన్’ కథని మురళీ కిషోర్‌గారు చెప్పినప్పుడే నా మనసుకు హత్తుకుంది. భారతి పాత్రలో నటనకు మంచి అవకాశం ఉందని అప్పుడే అనిపించింది. ఇప్పుడు ప్రేక్షకులు ఆ పాత్రను ఇంతగా అభిమానించడం చాలా సంతోషంగా ఉంది. భారతి పాత్ర గురించి అందరూ ఎంతో ప్రేమగా మాట్లాడుతున్నారు. నాగార్జునగారు నా నటన గురించి మాట్లాడటం నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. ఈ ప్రశంసలు నాకు సంతోషంతో పాటు మరింత బాధ్యతను కూడా పెంచాయి. ఋలెనిన్--భారతిల ప్రేమకథే ‘లెనిన్’. అఖిల్, నా పాత్రలు తెరపై చాలా సహజంగా కనిపించేలా ప్రతి సన్నివేశంపై ఎంతో శ్రద్ధ పెట్టి పనిచేశాం. భవిష్యత్తులో మహారాణి, యువరాణి వంటి పాత్రలు చేయాలని ఉంది. అలాంటి చిత్రాల విషయంలో రాజమౌళిగారు మాస్టర్. ఏదో ఒక రోజు ఆయన దర్శకత్వంలో నటించాలని ఉంది. ‘మా ఇంటి బంగారం’ సినిమాలో సమంతగారు అద్భుతంగా నటించారు. మాలాంటి కొత్త నటీమణులకు ఆమె ఒక దారి చూపించారు. అవకాశం వస్తే అలాంటి మహిళా ప్రధాన పాత్రలు కూడా చేయాలని ఉంది. ప్రస్తుతం శివ కార్తికేయన్‌తో తమిళంలో ‘సీయోన్’ సినిమా చేస్తున్నాను. అలాగే తెలుగు, తమిళ భాషల్లో మరికొన్ని కథలు వింటున్నాను. వాటి వివరాలు త్వరలోనే వెల్లడిస్తాను.

# ఆత్మతో కనకరాజు అవస్థలు



మెగా హీరో వరుణ్‌తేజ్ కథానాయకుడిగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న హారర్ కామెడీ ఎంటర్‌టైనర్ ‘కొరియన్ కనకరాజు’. యూవీ క్రియేషన్స్, ఫస్ట్‌ఫ్రేమ్ ఎంటర్‌టైన్మెంట్స్ పతాకాలపై రాజీవ్‌రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశలో ఉన్నది. ఆగస్ట్ 7న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానున్నది. ఇప్పటికే ప్రచార చిత్రాలకు మంచి స్పందన వచ్చిందని మేకర్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఈ సినిమా టీజర్‌ని విడుదల చేశారు. అగ్ర కథానాయకుడు ప్రభాస్ ఈ టీజర్‌ని ఆవిష్కరించి, చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. రాయలసీమలోని పెనుగొండ ప్రాంతాన్ని పరిచయం చేస్తూ కనకరాజు వాయిస్ ఓవర్‌తో టీజర్ మొదలైంది. సరదాగా సాగే కనకరాజు జీవితం, ఓ కొరియన్ అమ్మాయిని ప్రేమించిన తర్వాత ఎలా మారింది? అనేది ఈ టీజర్‌లో ఆసక్తికరంగా సాగింది. ఆత్మలు, అతీంద్రియ శక్తుల నేపథ్యంలో కామెడీ, యాక్షన్, ఫాంటసీ హారర్ అంశాలతో ఈ కథ సాగుతుందని టీజర్ చెబుతున్నది. రాయలసీమ గ్రామీణ నేపథ్యాన్ని, కొరియా వాతావరణాన్ని మేళవిస్తూ వినోదాత్మకంగా దర్శకుడు మేర్లపాక గాంధీ తెరకెక్కించిన ఈ చిత్రంలో రితికా నాయక్ కథానాయిక. సత్య కీలక పాత్ర పోషిస్తున్నారు. కెమెరా: మనోజ్ రెడ్డి, సంగీతం: తమన్.

# ప్రాథమిక నివేదికలో కీలక అంశాలు

అయోధ్య రామమందిరంలో భక్తులు సమర్పించిన విరాళాల దుర్వినియోగ ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) మరో 24 నుంచి 48 గంటల్లో ఉత్తర్?ప్రదేశ్ ప్రభుత్వానికి తన తుది నివేదికను సమర్పించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఆ నివేదిక గురువారం లేదా శుక్రవారం ప్రభుత్వానికి అందే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాలు తెలిపాయి. ఇదే సమయంలో సిట్ దర్యాప్తు గడువును ఇకపై పొడిగించే అవకాశం లేదని కూడా తెలుస్తోంది. ఈ కేసు దర్యాప్తును మరింత విస్తృతంగా చేపట్టేందుకు ఉత్తర్?ప్రదేశ్ ప్రభుత్వం జూలై 1న సిట్‌కు 15 రోజుల గడువు పొడిగించింది. విరాళాల లెక్కింపు ప్రక్రియ, భద్రతా ఏర్పాట్లు, నగదు నిర్వహణ, సంబంధిత సిబ్బంది పాత్ర వంటి అన్ని అంశాలపై సమగ్రంగా విచారణ జరిపిన అనంతరం తుది నివేదిక సిద్ధం చేసినట్లు సమాచారం.

సిట్ ఇప్పటికే సమర్పించిన ప్రాథమిక నివేదికలో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఏప్రిల్ 27 నుంచి జూన్ 5 2026 మధ్య కాలంలో సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించగా సుమారు 70 అనుమానాస్పద ఘటనలు గుర్తించినట్లు నివేదిక పేర్కొంది. నగదు లెక్కింపు బాధ్యతలు నిర్వహిస్తున్న కొందరు సిబ్బంది నగదు కట్టలను దాచిపెడుతున్న దృశ్యాలు సీసీటీవీలో నమోదైనట్లు అందులో ప్రస్తావించింది. అలాగే విరాళాల దుర్వినియోగానికి దారితీసిన పలు లోపాలను కూడా సిట్ గుర్తించింది. నగదు లెక్కింపు కేంద్రంలోకి ప్రవేశించే సమయంలో, బయటకు వెళ్లే సమయంలో సిబ్బందిని తనిఖీ చేయకపోవడం, వ్యక్తిగత వస్తువులపై సరైన నియంత్రణ లేకపోవడం, వేర్వేరు హుండీల నుంచి వచ్చిన నగదును ఒకేసారి కలిపి లెక్కించడం వంటి అంశాలు ఈ ఘటనకు అవకాశం కల్పించినట్లు ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు.

**నగదు స్వాధీనం**

దర్యాప్తు ప్రారంభానికి ముందే కొందరు ఉద్యోగుల వద్ద నుంచి రూ.78.94 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు నివేదిక వెల్లడించింది. అంతేకాకుండా జూన్ 4న నగదు లెక్కింపు గదికి ఆనుకుని ఉన్న బాత్‌రూమ్‌లో మరో రూ.2.25 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు సిట్ తెలిపింది. అయితే సోషల్ మీడియాలో ప్రచారంలోకి వచ్చిన వెండి ఇటుకలు, ఇతర విలువైన కానుకలు కనిపించకుండా పోయాయన్న ఆరోపణలకు ఇప్పటివరకు ఎలాంటి ప్రాథమిక ఆధారాలు



లభించలేదని కూడా సిట్ తన నివేదికలో స్పష్టం చేసింది.

**ఎనిమిది మంది నిందితులకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు**

ఈ కేసులో అరెస్టయిన ఎనిమిది మంది నిందితుల జ్యుడీషియల్ కస్టడీని అయోధ్య కోర్టు మరో 14 రోజుల పాటు పొడిగించింది. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిందితులను కోర్టు ముందు హాజరుపరిచారు. ఈ నెల 27న వారిని మరోసారి కోర్టు ఎదుట హాజరుపరచనున్నారు. రామజన్మభూమి ఆలయంలో విరాళాల దుర్వినియోగ ఆరోపణలపై స్వతంత్రంగా, న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు ఇటీవల విచారణకు స్వీకరించింది.

ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం, ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం, శ్రీరామ్ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌కు నోటీసులు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ తన దర్యాప్తు పురోగతిపై స్థితిగతుల నివేదిక సమర్పించాలని ఆదేశించింది. అలాగే సిట్‌లో ఉన్న సభ్యుల వివరాలను కూడా అందించాలని సూచించింది. ఈ కేసు తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.

**ట్రస్ట్‌లో రాజీనామాలు**

విరాళాల దుర్వినియోగ ఆరోపణలు వెలుగులోకి వచ్చిన తర్వాత శ్రీరామ్ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌లో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ట్రస్ట్ అప్పటి ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్‌తో పాటు ట్రస్ట్ సభ్యులు అనిల్ మిశ్రా, గోపాల్ రావు రాజీనామాలు చేశారు. ట్రస్ట్ వారి రాజీనామాలను ఆమోదించింది. ఇప్పుడు సిట్ తుది నివేదికపై అందరి దృష్టి నెలకొంది. ఈ నివేదిక ఆధారంగా ఉత్తర్? ప్రదేశ్ ప్రభుత్వం తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మరోవైపు సుప్రీంకోర్టు విచారణ, సిట్ నివేదిక, కోర్టులో కొనసాగుతున్న కేసు పరిణామాలు ఈ వ్యవహారంలో కీలకంగా మారనున్నాయి.

# మీ బ్యాంకు లావాదేవీలపై ఐటీ నిఘా..

వేతన జీవులు సైతం తమ సాధారణ బ్యాంకింగ్ లావాదేవీల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదాయపు పన్ను (ఐటీ) శాఖ హెచ్చరిస్తోంది. అధిక విలువ కలిగిన కొన్ని రకాల లావాదేవీలు ఆటోమేటిక్ వ్యవస్థల ద్వారా నేరుగా ఐటీ శాఖ దృష్టికి వెళతాయని, ఫలితంగా నోటీసులు వచ్చే ప్రమాదం ఉందని స్పష్టం చేసింది. డిజిటల్ ట్రాకింగ్ వ్యవస్థల ద్వారా ఈ పర్యవేక్షణ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది.

ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 285దీూ ప్రకారం, బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు నిర్దేశిత ఆర్థిక లావాదేవీల వివరాలను తప్పనిసరిగా ఐటీ శాఖకు నివేదించాల్సి ఉంటుంది. ఈ సమాచారం పన్ను చెల్లింపుదారుల వార్షిక సమాచార నివేదిక (ూాxూ) మరియు ఫామ్ 26ూాలో ప్రతిబింబిస్తుంది. దాఖలు చేసిన ఐటీ రిటర్న్స్‌తో ఈ వివరాలు సరిపోలకపోతే, పన్ను ఎగవేత ఉద్దేశం లేకపోయినప్పటికీ ఐటీ శాఖ నుంచి నోటీసులు వచ్చే అవకాశం ఉంది.

**ఐటీ శాఖ నిఘాలో ఉన్న ప్రధాన లావాదేవీలు**

నగదు డిపాజిట్లు: ఒక ఆర్థిక సంవత్సరంలో సేవింగ్స్ ఖాతాలో రూ.10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ నగదు జమ చేసినట్లయితే, ఆ వివరాలు ఐటీ శాఖకు చేరతాయి. వేర్వేరు సందర్భాల్లో డిపాజిట్ చేసినప్పటికీ, బ్యాంకింగ్ వ్యవస్థలు వాటన్నింటినీ కలిపి లెక్కిస్తాయి.

**క్రెడిట్ కార్డ్ చెల్లింపులు:** క్రెడిట్ కార్డు బిల్లుల చెల్లింపుల కోసం నగదు రూపంలో రూ.1 లక్ష లేదా డిజిటల్ బదిలీల ద్వారా ఏడాదికి రూ.10 లక్షలకు పైగా ఖర్చు చేసినా నిఘా ఉంటుంది. ప్రకటించిన ఆదాయానికి, చేసే ఖర్చులకు పొంతన లేకపోతే ఐటీ శాఖ నుంచి ప్రశ్నలు ఎదుర్కోవాల్సి రావొచ్చు.

**ఆస్తి లావాదేవీలు:** రూ.30 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ విలువైన స్థిరాస్తుల కొనుగోలు లేదా విక్రయ లావాదేవీలను ఆదాయపు పన్ను శాఖ నిశితంగా పరిశీలిస్తుంది.




**నిరుపయోగ ఖాతాలు:** సుదీర్ఘ కాలంగా వాడకంలో లేని ఖాతాలో అకస్మాత్తుగా పెద్ద మొత్తంలో నగదు జమ అయినా లేదా విత్‌డ్రా చేసినా అది ఐటీ శాఖ దృష్టికి వెళుతుంది.

**విదేశీ లావాదేవీలు:** ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.10 లక్షలు దాటిన విదేశీ కరెన్సీ కొనుగోళ్లు, ఇతర అంతర్జాతీయ లావాదేవీలను కూడా అధికారులు నిశితంగా గమనిస్తారు.

ఆర్థిక పారదర్శకతను పెంచడం, పన్ను ఎగవేతలను అరికట్టడమే లక్ష్యంగా ఈ నిబంధనలను కఠినతరం చేశారు. ఆస్తి దస్తావేజులు, రుణాలు, గిఫ్ట్ డీడ్‌లు వంటి సరైన పత్రాలు ఉన్న లావాదేవీలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని నిపుణులు చెబుతున్నారు. అయితే, ఐటీ నోటీసులకు స్పందించకపోయినా లేదా లెక్కలు సరిగా చూపలేకపోయినా చెల్లించాల్సిన పన్నుపై 50 శాతం నుంచి 200 శాతం వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. కాబట్టి, పన్ను చెల్లింపుదారులు జూలై 31 లోపు ఐటీఆర్ దాఖలు చేసే ముందు తమ ూాxూను సమీక్షించుకుని, అన్ని ఆదాయ వనరులను కచ్చితంగా వెల్లడించడం ఉత్తమం.

# కర్ణాటకలో కేబినెట్ విస్తరణకు కౌంట్‌డౌన్!

కర్ణాటక రాజకీయాల్లో కేబినెట్ విస్తరణ అంశం మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఢిల్లీ పర్యటనతో రాష్ట్ర కాంగ్రెస్‌లో మంత్రి పదవులపై చర్చలు మళ్లీ ఊపందుకున్నాయి. చాలా కాలంగా ఎదురుచూస్తున్న మంత్రివర్గ విస్తరణపై కాంగ్రెస్ అధిష్ఠానం త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో మంత్రి పదవుల కోసం ఆశగా ఎదురుచూస్తున్న ఎమ్మెల్యేల్లో ఉత్కంఠ మరింత పెరిగింది. బుధవారం సాయంత్రం ఢిల్లీకి వెళ్లిన డీకే శివకుమార్, కేంద్ర మంత్రులతో భేటీ అవుతారని అధికారిక షెడ్యూల్‌లో పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ వర్గాల సమాచారం ప్రకారం ఆయన పార్టీ అగ్రనేతలతో కూడా సమావేశమయ్యే అవకాశముంది. ఇటీవలే కేబినెట్ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ అపాయింట్‌మెంట్ కోసం ఎదురుచూస్తున్నట్లు శివకుమార్ వెల్లడించారు. అధిష్ఠానం సమయం ఇచ్చిన వెంటనే ఢిల్లీకి వెళ్తానని ఆయన పేర్కొన్నారు. ఢిల్లీ పర్యటనకు ముందు డీకే శివకుమార్, మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను ఆయన నివాసంలో కలిసి చర్చలు జరపడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భేటీకి సంబంధించిన ఫోటోలను శివకుమార్ సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. కేబినెట్ విస్తరణకు సంబంధించిన అంశాలపైనే ఇద్దరు నేతల మధ్య చర్చలు జరిగాయని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

**భారీ సంఖ్యలో ఖాళీలు**

ఇదే సమయంలో సిద్ధరామయ్య కూడా ఢిల్లీకి వెళ్లనున్నట్లు ఆయన కుమారుడు, రాష్ట్ర మంత్రి యతీంద్ర సిద్ధరామయ్య వెల్లడించారు. కేబినెట్ విస్తరణను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని పార్టీ భావిస్తోందన్నారు. రాజ్యసభ, శాసన మండలి ఎన్నికల కారణంగా ఈ ప్రక్రియ ఆలస్యమైందని చెప్పారు. ఇప్పుడు హైకమాండ్ రాష్ట్ర నాయకులను చర్చలకు పిలిచిందని, సమావేశాల అనంతరం మంత్రివర్గ విస్తరణపై నిర్ణయం వెలువడే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం కర్ణాటక మంత్రివర్గంలో భారీ సంఖ్యలో ఖాళీలు ఉన్నాయి. డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత 13 మంది మంత్రులతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రంలో మంత్రివర్గ గరిష్ఠ బలం ముఖ్యమంత్రితో కలిపి 34 మంది వరకు ఉండొచ్చు. అంటే ప్రస్తుతం ఇంకా 20 మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ఈ కారణంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో పదవుల కోసం తీవ్ర పోటీ నెలకొంది. మంత్రి పదవుల కోసం రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది ఎమ్మెల్యేలు, వారి అనుచరులు, సామాజిక వర్గాల ప్రతినిధులు లాబీయింగ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. కొన్ని ప్రాంతాల్లో మద్దతుదారులు బహిరంగంగా ఆందోళనలు కూడా నిర్వహించారు. బళ్లారిలో కమ్లి ఎమ్మెల్యే జేఎన్ గణేశ్‌కు మంత్రి పదవి ఇవ్వాలని మద్దతుదారులు ర్యాలీలు నిర్వహించిన ఘటన కూడా ఇటీవల చర్చనీయాంశమైంది. అయితే ఇలాంటి ఒత్తిళ్లను కాంగ్రెస్ హైకమాండ్ సీరియస్‌గా తీసుకుంది. జూన్ 24న ఎమ్మెల్యేలు, మఠాధిపతులు, సామాజిక వర్గాల నాయకులు మంత్రి పదవుల కోసం బహిరంగ లాబీయింగ్ చేయవద్దని స్పష్టమైన హెచ్చరిక జారీ చేసింది. నిర్ణయాలు ఒత్తిళ్ల ఆధారంగా కాకుండా పార్టీ అవసరాలు, ప్రాంతీయ సమతుల్యత, సామాజిక ప్రాతినిధ్యం, ప్రజా పనితీరు వంటి అంశాల ఆధారంగానే ఉంటాయని కాంగ్రెస్ నాయకత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో కేబినెట్ విస్తరణ కాంగ్రెస్‌కు సవాలుగా మారింది. ఖాళీలు ఎక్కువగా ఉన్నప్పటికీ ఆశావహుల సంఖ్య మరింత ఎక్కువగా ఉంది. అందరికీ అవకాశం కల్పించడం సాధ్యం కాకపోవడంతో అసంతృప్తిని ఎలా నియంత్రిస్తారన్నది పార్టీకి పెద్ద పరీక్షగా మారింది. ముఖ్యంగా లింగాయత, వొక్కలిగ, దళిత, ఓబీసీ, మైనారిటీ వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉంది. అలాగే ఉత్తర కర్ణాటక, దక్షిణ కర్ణాటక ప్రాంతాల మధ్య సమతుల్యత కూడా పాటించాల్సి ఉంటుంది. ఇక బీకే హరిప్రసాద్ వంటి సీనియర్ నేతలకు మంత్రి పదవులు దక్కే అవకాశాలపై కూడా చర్చ జరుగుతోంది.

## పార్లమెంట్‌లో స్మార్ట్‌వాచ్‌లు, స్మార్ట్‌గ్లాసులకు నో



జులై 20 నుంచి ఆగస్టు 13 వరకు జరగనున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల నేపథ్యంలో లోక్‌సభ సచివాలయం సభ్యులకు పలు కీలక సూచనలు చేసింది. సమావేశాల సమయంలో భద్రతతో పాటు సభ్యుల వ్యక్తిగత గోప్యతను దృష్టిలో ఉంచుకుని స్మార్ట్‌వాచ్‌లు, స్మార్ట్‌గ్లాసులు, పెన్ కెమెరాలు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించవద్దని కోరింది. దేశంలో ప్రస్తుతం సులభంగా అందుబాటులో ఉన్న ఈ స్మార్ట్ పరికరాలను రహస్యంగా చిత్రాలు, వీడియోలు తీయడానికి లేదా ఇతరుల గోప్యతకు భంగం కలిగించే విధంగా ఉపయోగించే అవకాశం ఉందని లోక్‌సభ సచివాలయం పేర్కొంది. ఈ నేపథ్యంలో ఎంపీలు అలాంటి పరికరాలకు దూరంగా ఉండాలని బులెటిన్‌లో విజ్ఞప్తి చేసింది. అలాగే పార్లమెంట్ ఆవరణలో ధర్నాలు, నిరసనలు, ప్లకార్డుల ప్రదర్శన, ఆయుధాల ప్రదర్శన, మతపరమైన కార్యక్రమాల నిర్వహణ వంటి చర్యలు చేపట్టవద్దని స్పష్టం చేసింది. ఏఐ సాయంతో రూపొందించిన చిత్రాలు, పోస్టర్లు, అవమానకర నినాదాలతో కూడిన ప్లకార్డులు, బ్యానర్లను కూడా ప్రదర్శించరాదని పేర్కొంది. సమావేశాల సమయంలో ఇతర సభ్యులు తమ ఛాంబర్లకు సులభంగా వెళ్లేలా పార్లమెంట్ ప్రవేశద్వారాల వద్ద ఎలాంటి ఆందోళనలు, ప్రదర్శనలు నిర్వహించవద్దని ఎంపీలకు సూచించింది. గత బడ్జెట్ సమావేశాల సమయంలో సస్పెన్షన్‌కు గురైన కొందరు ఎంపీలు పార్లమెంట్ గేటు వద్ద నిరసనలు చేపట్టిన నేపథ్యంలో ఆ మార్గదర్శకాలను మరోసారి గుర్తు చేసింది. పార్లమెంట్ కార్యకలాపాలు ప్రశాంతంగా, అంతరాయం లేకుండా సాగేందుకు సభ్యులంతా నిబంధనలు పాటించాలని లోక్‌సభ సచివాలయం కోరింది.

## అమెరికాలో ట్రంప్ చిత్రంతో కొత్త డాలర్ నాణెం




అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం 250వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చిత్రంతో కొత్త ఒక డాలర్ (వి1) నాణేన్ని ముద్రించనున్నట్లు యునైటెడ్ స్టేట్స్ మింట్ ప్రకటించింది. ఈ విషయాన్ని ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ బుధవారం వెల్లడించారు. ఈ నాణేనికి ఒకవైపు ట్రంప్ చిత్రం ఉండగా, దానిపై "లిబర్టీ", దిగువన "1776–2026" అనే సంవత్సరాలను ముద్రించారు. చిత్రానికి పక్కన "ఇన్ గాడ్ వుయ్ ట్రస్ట్" అని వాక్యం ఉంటుంది. నాణేనికి రెండో వైపు రెక్కలు విప్పిన గద్ద, దాని మధ్యలో 250వ సంఖ్యతో కూడిన రక్షణ కవచం (షీల్డ్) ఉంటుంది. దానిపై "యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా", "వన్ డాలర్" అనే అక్షరాలు ఉంటాయి. ఈ సందర్భంగా స్కాట్ బెస్సెంట్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ, "అమెరికా 250 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకల వేళ, స్వేచ్ఛకు, దేశభక్తికి చిహ్నంగా ఈ కొత్త బంగారు నాణేన్ని యూఎస్ మింట్ ముద్రించనుంది. ట్రంప్ చిత్రంతో కూడిన ఈ నాణెం అమెరికా విలువలను, స్వేచ్ఛను పరిరక్షిస్తామన్న దేశ నిబద్ధతను చాటుతుంది" అని పేర్కొన్నారు. సాధారణంగా అమెరికాలో జీవించి ఉన్న అధ్యక్షుల చిత్రాలను కరెన్సీపై ముద్రించకూడదనే నిబంధన ఉంది. అయితే, 250వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికల కోసం చట్టంలో మినహాయింపులు ఉన్నాయని అధికారులు స్పష్టం చేశారు. గతంలో 1926లో అప్పటి అధ్యక్షుడు కాల్విన్ కూలిడ్జ్ చిత్రంతో నాణేన్ని విడుదల చేసిన ఉదాహరణను ఈ సందర్భంగా గుర్తుచేశారు. ట్రంప్ చిత్రంతో డాలర్ నాణేన్ని ఎప్పుడు విడుదల చేస్తారు, ఎన్ని ముద్రిస్తారు అనే వివరాలను ప్రభుత్వం ఇంకా వెల్లడించలేదు. కాగా, ఈ నిర్ణయంపై ప్రస్తుతం మిశ్రమ స్పందనలు వ్యక్తమవుతున్నాయి.

## దేశవ్యాప్తంగా ఓటరు జాబితాల ప్రక్షాళన

దేశంలో ఎన్నికలను మరింత పారదర్శకంగా, కచ్చితత్వంతో కూడిన ప్రక్రియగా మార్చే దిశగా భారత ఎన్నికల సంఘం ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అదే 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' నకిలీ ఓట్లు, చనిపోయిన వారి పేర్లు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి వివరాలను ఓటర్ల జాబితా నుంచి తొలగించి, అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా 'ప్రత్యేక ఓటరు జాబితాల సమగ్ర సవరణ' పేరిట ఈ దేశవ్యాప్త ప్రక్షాళన జరుగుతోంది. ఇప్పటికే రెండు దశల్లో విజయవంతమైన ఈ ప్రక్రియ, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో మూడో దశకు చేరుకుంది. ఈ నేపథ్యంలో ూ×= అంటే ఏమిటి, అది ఎలా జరుగుతుంది, ఓటర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలేమిటో సమగ్రంగా పరిశీలిద్దాం. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అనేది ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల జాబితాను సమూలంగా సవరించే ప్రక్రియ. బూత్ లెవల్ అధికారులు (దీూాం) ప్రతి ఇంటికీ వెళ్లి, పాక్షికంగా నింపి ఉన్న ఎన్యుమరేషన్ ఫారాలను అందించి, ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో ధ్రువీకరిస్తారు. దీని ప్రధాన ఉద్దేశం ఓటర్ల జాబితాను పూర్తిస్థాయిలో శుద్ధి చేయడం. మరణించిన వారు, ఒకే వ్యక్తికి పలుచోట్ల ఓట్లు ఉండటం (నకిలీ ఓట్లు), శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు, పౌరసత్వం లేని వారి పేర్లను జాబితా నుంచి తొలగించడం ఈ ప్రక్రియలో కీలకం. అదే సమయంలో, అర్హత ఉండి కూడా జాబితాలో పేరు లేని వారిని చేర్చడం ద్వారా స్వేచ్ఛాయుతమైన, నిష్పక్షపాతమైన ఎన్నికల నిర్వహణకు వీలు కల్పించడం ఎన్నికల సంఘం లక్ష్యం.

2025 అక్టోబర్ 27న ఢిల్లీ విజ్ఞాన్ భవన్‌లో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రకటించారు. అయితే, ఈ ప్రక్రియపై కొన్ని రాజకీయ పక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో విషయం సుప్రీంకోర్టుకు చేరింది. 2026 మే నెలలో సర్వోన్నత న్యాయస్థానం దీనిపై స్పష్టతనిచ్చింది. ఈ ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రజాప్రాతినిధ్య చట్టానికి అనుగుణంగానే ఉందని, నిష్పక్షపాత ఎన్నికలు నిర్వహించడం ఎన్నికల సంఘం రాజ్యాంగపరమైన బాధ్యత అని పేర్కొంటూ దాని చట్టబద్ధతను సమర్థించింది. మొదటి దశ (బీహార్): ప్రయోగాత్మకంగా తొలి దశను బీహార్‌లో 2025 జూన్–సెప్టెంబర్ మధ్య చేపట్టారు. ఈ పరిశీలన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 47 లక్షల మంది పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించారు. ఇది అక్కడి మొత్తం ఓటర్లలో దాదాపు 5–6 శాతానికి సమానం. రెండో దశ (9 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాలు): బీహార్ ప్రయోగం విజయవంతం కావడంతో, రెండో దశను ఛత్తీస్‌గఢ్, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ సహా మొత్తం 9 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల్లో విస్తరించారు. ఈ దశలో సుమారు 51 కోట్ల ఓటర్ల వివరాలను పరిశీలించారు. ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే 2.04 కోట్ల పేర్లు, పశ్చిమ బెంగాల్‌లో 91 లక్షల పేర్లు జాబితా నుంచి తొలగింపునకు గురయ్యాయి.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137